www.ninadam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం జూన్ 26, 2025 | సంపుటి : 21 | సంచిక : 281 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-
Published from Vijayawada, Hyderabad Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## స్థానిక సంస్థల ఎన్నికలపై తొలగిన అనిశ్చితి..



మూడు నెలల్లో ఎన్నికల నిర్వహణ పూర్తి చేయండి

రాష్ట్ర ఎన్నికల సంఘానికి తెలంగాణ హైకోర్టు ఆదేశం 2

## కొనసాగుతున్న ఆపరేషన్ 'సింధు' 2



# అంతరిక్షంలోకి అడుగుపెట్టిన భారతీయుడు

నాలుగు దశాబ్దాల తర్వాత మరో అద్భుతం

ఈ ప్రయోగం భారత అంతరిక్ష చరిత్రలో కొత్త అధ్యాయానికి శ్రీకారం



## మరో చరిత్ర సృష్టించిన శుభాంశు శుక్లా

కెనడీ స్పేస్ సెంటర్ నుంచి అంతరిక్ష ప్రయోగం సక్సెస్ 2

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంకి ప్రయాణించిన మొదటి భారతీయుడు

స్పేస్ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌక ద్వారా మరో ముగ్గురితో కలిసి ప్రయాణం

భారత వైమానిక దళ గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా అంతరిక్షంలోకి విజయవంతంగా దూసుకెళ్లారు. దీంతో అతను మరో చరిత్ర సృష్టించారు. శుభాన్షు కక్ష్యకు చేరుకున్న రెండో భారతీయుడు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంకి ప్రయాణించిన మొదటి భారతీయుడు. ఈ ప్రయోగం బుధవారం ఫ్లోరిడాలోని నాసాకు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్ నుండి స్పేస్ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌక ద్వారా జరిగింది.

# ఎమర్జెన్సీ దేశ చరిత్రలో ఓ చీకటి రోజు 2



పాలకులు ఎలా ఉండకూడదో జగన్ నిరూపించారు

ఐదేళ్ల పాటు ఏపిలోనూ జగన్ ఎమెర్జెన్సీ తరహా పాలన

కూటమితో నిరంకుశ ప్రభుత్వాన్ని కూల్చేశాం

సంవిధాన్ హత్యా దివస్ కార్యక్రమంలో చంద్రబాబు

విజయవాడ, జూన్ 25 (నినాదం) : దేశంలో ఎమర్జెన్సీనీ విధించి నేటికి 50 ఏళ్లు పూర్తయ్యాయని, ఆ అరాచక, అప్రజాస్వామిక పాలన నేటికీ మానని గాయంగా మిగిలిందని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఆరేళ్ల కిందట ఇదే రోజు ప్రజా వేదిక కూల్చారని.. ప్రజావేదిక కూల్చివేతకు ఆరేళ్లు సందర్భంగా ఈ సంవిధాన్ హత్యా దివస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### నేడు గుంటూరులో సిఎం చంద్రబాబు పర్యటన

ఏర్పాట్లను పరిశీలించిన హోంమంత్రి..


గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నామని వెల్లడి 2



# రెడ్‌బుక్ పేరు వింటే వైసీపీ నేతలకు గుండెపోటు

తప్పులుంటే సరిదిద్దుకుని ముందుకు వెళతాం

మచిలీపట్నం టిడిపి కార్యకర్ల సమావేశంలో లోకేశ్



మచిలీపట్నం, జూన్ 25 (నినాదం) : రెడ్‌బుక్ పేరు వింటే వైకాపా నేతలకు గుండెపోటు వస్తోందని మంత్రి లోకేశ్ ఎద్దేవా చేశారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం విచ్చేసిన లోకేశ్‌కు మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, వర్ల కుమార్‌రాజా, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణప్రసాద్, తెదేపా శ్రేణులు ఘనస్వాగతం పలికారు. తెలుగు మహిళలు హారతి ఇచ్చారు. తల్లికి వందనం అమలు చేసినందుకు సంతోషంగా ఉందని మహిళలు ధన్యవాదాలు తెలిపారు. పిల్లలను చదివించేందుకు ఏ తల్లీ ఇబ్బంది పడకూడదనే తల్లికి వందనం అమలు చేశామని లోకేశ్ తెలిపారు. వైకాపా నేతలు మహిళలను కించపరిచేలా ఎలా మాట్లాడారో చూశామన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళలను గౌరవించే పరిస్థితి ఉంటుందన్నారు. త్వరలో పాఠశాలల్లో పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ మిగతా 2లో..

## అరాచకం సృష్టిస్తానంటే చూస్తూ ఊరుకోం..

రాష్ట్రంలో అశాంతి నెలకొల్పే కుట్రలను సహించం

వైకాపాకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరిక 2



## జగన్ ర్యాలీలపై నిషేధం విధించాలి

ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల


వైకాపా అధినేత వైఎస్ జగన్ చేసే ర్యాలీలు, బల ప్రదర్శనలను నిషేధించాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. 2



### నేడు అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన

రాజమండ్రికి వస్తున్న కేంద్రమంత్రి షెకావత్

కార్యక్రమంలో పాల్గొననున్న డిప్యూటీ సిఎం పవన్



2

### భారత్ ఆయుధ సంపత్తి పెరుగుతోంది

పాక్‌పై మరోమారు దాడి చేసిన ఆశ్చర్యం లేదు

పాక్ విపక్ష నేత ఒమర్ అయూబ్ ఖాన్ ఆందోళన



2

## జర్నలిస్ట్ కృష్ణంరాజు బెయిల్ పిటిషన్‌పై విచారణ

వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలు అందించాలని ఆదేశం

విచారణ శుక్రవారానికి వాయిదా 5



అమరావతి, జూన్ 25 (ఆర్ఎన్ఎ) : జర్నలిస్టు కృష్ణంరాజు బెయిల్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. కృష్ణంరాజు మాట్లాడిన వీడియోలు తమ ముందు ఉంచాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బెయిల్ పిటిషన్‌పై విచారణను శుక్రవారానికి న్యాయస్థానం వాయిదా వేసింది.

## గద్వాల తరహాలో మరో ఇల్లాలు ఘాతుకం

ప్రియుడితో భర్తను హత్య చేయించిన దుర్మార్గురాలు 2

### పల్నాడులో పట్టపగలే దారుణం.. 2



ప్రియుడితో కలిసి భర్తను చంపించిన భార్య



అనంతపురం క్రైం: తెలంగాణలోని గద్వాలలో ప్రైవేట్ సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసును మరిచిపోకముందే.. ఏపీలో మరో ఘోరం చోటుచేసుకుంది. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను చంపించిందో భార్య. 2

# తెలంగాణలో విద్యావ్యవస్థ మరింత పటిష్టం

అదనపు కలెక్టర్లు పాఠశాలలను సందర్శించాలి

కొత్తగా చేరుతున్న పిల్లలకు అనుగుణంగా సౌకర్యాల కల్పన

అధికారులకు సూచించిన సిఎం రేవంత్ రెడ్డి



File Pho

హైదరాబాద్, జూన్ 25 (నినాదం) : తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విద్యను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నదని అన్నారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. కమాండ్ కంట్రో ల్ కార్యాల్యంలో విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. 2

## మెట్రో విస్తరణపై కేంద్రం నిర్లక్ష్యం

కేబినేట్‌లో చర్చించకపోవడం విచారకరం

ఎన్నిమార్లు విన్నవించినా పట్టించుకోరా

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు 2



## నేడు గుంటూరులో సీఎం చంద్రబాబు పర్యటన

**గుంటూరు, జూన్ 25 (నినాదం) :** గంజాయిపై తమ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఈగల్ టీం ఏర్పాటు చేసి గంజాయి రవాణా, కొనుగోలుని అడ్డుకుంటున్నామని తెలిపారు. గుంటూరులో రెండు రోజుల పాటు సీఎం చంద్రబాబు పర్యటిస్తారని చెప్పారు. సీఎం పర్యటన ఏర్పాట్లను హోం మంత్రి అనిత, ఎమ్మెల్యేలు నసీర్, మాధవి బుధవారం పరిశీలించారు. ఇన్నర్ రింగ్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్‌లో హెలిప్యాడ్ వద్ద ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 26, 27వ తేదీల్లో గుంటూరులో సీఎం చంద్రబాబు పర్యటిస్తారని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. 26వ తేదీన యాంటీ నార్కోటిక్ డే కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని వెల్లడించారు. శ్రీ కన్వెన్షన్‌లో యువత, విద్యార్థులతో మాదక ద్రవ్యాల వినియోగంపై జరిగే నష్టాల గురించి సమావేశం జరుగుతుందని తెలిపారు. రేపు (గురువారం) ఫీవర్ ఆస్పత్రి నుంచి లిబర్టీ సెంటర్ వరకు యాంటీ నార్కోటిక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు గుంటూరు పర్యటన సందర్భంగా అధికారులు పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేపట్టారు. సీఎం పర్యటన నేపథ్యంలో నగరంలో పోలీసులు పలు ఆంక్షలు విధించారు.

## రెడ్‌బుక్ పేరు వింటే వైసీపీ నేతలకు గుండెపోటు

(మొదటిపేజీ తరువాయి)

పెడతామన్నారు. సమాజంలో మార్పు రావాలి, మహిళలతో మాట్లాడే విధానం మారాలన్నారు. చట్టాలు, డబ్బులతో ఆ మార్పు రాదన్నారు. బ్రాహ్మణి సహకారం లేకపోతే తాను ఏం చేయలేనని అన్నారు. తన తల్లి త్యాగం చేయకపోతే చంద్రబాబు రాష్ట్రానికి సేవ చేయలేరని అన్నారు. మహిళలకు గౌరవం పెరిగేలా ఈ ప్రభుత్వం చర్యలు చేపడుతుందని లోకేశ్ స్పష్టంచేశారు. అంతకుముందు కృష్ణా జిల్లా మచిలీపట్నంలో టీడీపీ కార్యకర్తల సమావేశంలో మంత్రి నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. ప్రభుత్వం 10 నిర్ణయాలు తీసుకుంటే అందులో మూడు తప్పు ఉంటాయన్న ఆయన.. అవి ఏంటో చెబితే చర్చించి ముందుకు వెళ్దాం అన్నారు.. తప్పును సరిదిద్దే వరకు పార్టీలో పనిచేయాలని సూచించారు.. ఇక, గతంలో మండలిలో నాపై దాడి చేశారు.. ఇక్కడ దాడి చేస్తే తగ్గుతానని అనుకున్నారు.. మంత్రులు నాపై దాడికి ప్రయత్నం చేస్తే ఎమ్మెల్సీ రాజు అడ్డుకున్నారు అని గుర్తుచేసుకున్నారు.. కార్యకర్తలపై దాడులు, అరెస్టులు గత ప్రభుత్వ హయాంలో జరిగాయి.. ఏ అధికారులు భయపెట్టారో వాళ్లే ఇప్పుడు సెల్యూట్ కొడుతున్నారు అంటే.. అది ప్రజాస్వామ్యం గొప్పతనం అన్నారు. చంద్రబాబును జైలుకు పంపినా ఆయన గుండె ధైర్యంతో ఉన్నారు.. జైల్లో ఉన్న చంద్రబాబును చూస్తే కంటతడి పెట్టాను అని గుర్తుచేసుకున్నారు లోకేష్.. అయితే, జైలు నుంచి చంద్రబాబు పులి మాదిరి బయటకు వచ్చారని తెలిపారు. ఇక, అధికారంలో ఉన్నప్పుడు కూడా ప్రతిపక్షం మాదిరిగానే ఆలోచన చేయాలి.. అప్పుడే.. ప్రజల సమస్యలు తెలుస్తాయి.. వాటి పరిష్కారానికి కృషి చేసే అవకాశం ఉంటుందన్నారు.. వైఎస్ జగన్ తో కంటే 3 రెట్లు ఎక్కువ పార్టీలో నేను కొట్లాడతాను.. కడపలో మహానాడు విషయంపై కూడా నేను పొలిట్ బ్యూరో లో మాట్లాడాను.. ప్రతి జిల్లాలో మహానాడు పెట్టాలని కోరాను.. నేను ఏ నిర్ణయం తీసుకున్నా చంద్రబాబు నిర్ణయం అమలు చేస్తాను అని నారా లోకేష్ స్పష్టం చేశారు.. తప్పు జరిగితే సరిదిద్దు కోవాల్సిన బాధ్యత పార్టీపై ఉంది అన్నారు.

## జగన్ ర్యాలీలపై నిషేధం విధించాలి: షర్మిల

**అమరావతి, జూన్ 25 (నినాదం) :** వైకాపా అధినేత వైఎస్ జగన్ చేసే ర్యాలీలు, బల ప్రదర్శనలను నిషేధించాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. పోలీసుల సూచనలను పాటించకుండా జగన్ తప్పు చేశారన్నారు. ఇటీవల పల్నాడులో జగన్‌తో కరచాలనం చేసేందుకు వచ్చి ఓ వృద్ధుడు కారు కింద పడ్డాడని.. అయినా డ్రైవర్ పట్టించుకోకుండా వెళ్లారని ఆమె మండిపడ్డారు. కనీస మానవత్వం లేకుండా పక్కకు లాగి ర్యాలీగా వెళ్లారన్నారు. సొంత పార్టీ కార్యకర్తపైనా మానవత్వం లేకుండా జగన్ వ్యవహరించారంటూ షర్మిల ఆక్షేపించారు. ఇలాంటి ర్యాలీలను నిషేధిస్తేనే సామాన్యులకు ఊరట ఉంటుందన్నారు. లేకుంటే ప్రమాదాలు జరిగినా పట్టించుకోరని అన్నారు.

## నేడు అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన

**రాజమండ్రి, జూన్ 25 (నినాదం) :** అఖండ గోదావరి ప్రాజెక్టుకు కేంద్రమంత్రి షెకావత్ గురువారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గురువారం రాజమండ్రిలో పర్యటించనున్నారు. కేంద్రమంత్రి గజేంద్ర షెకావత్‌తో కలిసి అఖండ గోదావరి ప్రాజెక్ట్‌కి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ షెడ్యూల్ ఖరారైంది. గురువారం ఉదయం 8.35 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి రాజమండ్రి ఎయిర్ పోర్టుకు ఆయన బయలుదేరనున్నారు. 9.30 గంటలకు రాజమండ్రి ఎయిర్‌పోర్టుకు ఉప ముఖ్యమంత్రి చేరుకోనున్నా రు. 9.35 గంటలకు రాజమండ్రి ఎయిర్‌పోర్టు నుంచి రోడ్డుమార్గాన బయలుదేరి 10 గంటలకు రాజమండ్రి పుష్కరఘాట్‌కు వెళ్తారు. 10 గంటల నుంచి 11 గంటల వరకు పుష్కరఘాట్ వద్ద కేంద్రమంత్రి షెకావత్‌తో కలిసి డిప్యూటీ సీఎం అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్ట్ శంకుస్థాపనలో పాలుపంచుకుంటారు. 11.30 గంటల నుంచి 12.20 వరకు రాజమండ్రి రూరల్ నియోజకవర్గం బొమ్మూరులో రీజనల్ సైన్స్ సెంటర్‌ని కేంద్ర మంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. 2.40 గంటల నుంచి 13.10 గంటల వరకు రాజానగరం నియోజకవర్గం, దివాన్ చెరువులో పారెస్ట్ అకాడమీ శంకుస్థాపనలో పవన్ కల్యాణ్ పాల్గొంటారు. 1.30 గంటల నుంచి 2.30 వరకు రాజమండ్రిలోని హోటల్ మంజీరాలో ఆయన బస చేయనున్నారు. 2.30 గంటలకు రాజమండ్రి హోటల్ మంజీరా నుంచి బయలుదేరి 2.50కి రాజమండ్రి ఎయిర్‌పోర్టుకు డిప్యూటీ సీఎం చేరుకోనున్నారు. 2.55 గంటలకు రాజమండ్రి ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి 3.50కి బేగంపేట ఎయిర్‌పోర్టుకి పవన్ కల్యాణ్ చేరుకోనున్నారు.

## భారత్ ఆయుధ సంపత్తి పెరుగుతోంది

**ఇస్లామాబాద్, జూన్ 25 (నినాదం) :** భారతదేశం మరోసారి పాకిస్థాన్‌పై దాడి చేయవచ్చని నేషనల్ అసెంబ్లీలో పాక్ విపక్ష నేత ఒమర్ అయూబ్ ఖాన్ ఆందోళన వ్యక్తం చేశారు. భారత్ ఇటీవల ఆయుధాలను అభివృద్ధి చేసుకుంటూ వెళ్తుండటాన్ని ఆయన ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా మిలటరీ సామర్థ్యంతో పోల్చుకుంటే పాక్ చాలా వెనకబడిందని ప్రధాని షెహబాజ్ షరీఫ్ నాయకత్వంపై విమర్శలు గుప్పించారు. రక్షణ సామర్థ్యాన్ని భారతదేశం విస్తరించుకుంటూ పోతోందని, ఇందువల్ల పాకిస్థాన్ జాతీయ భద్రతకు తీవ్ర ముప్పు ఏర్పడవచ్చని హెచ్చరించారు. భారతదేశం అధునాతన ఆయుధాలు, మందుగుండు సామగ్రిపై దూకుడుగా పెట్టుబడులు పెడుతూ దేశ రక్షణ సామర్థ్యాన్ని అసాధారణ స్థాయికి తీసుకువెళ్తోందని పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ నేత ఒమర్ అయూబ్ అన్నారు. ఇదే వేగంతో వ్యవహరించడంలో పాకిస్థాన్ విఫలమవుతోందని, ఇందువల్ల వ్యూహాత్మక అసమతుల్యత కనిపిస్తోందని అన్నారు. భారతదేశ మోడ్రనైజేషన్ డ్రైవ్‌తో పోల్చినప్పుడు పాక్ ఎక్కడా కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండియా తమ రక్షణ బడ్జెట్‌ను పెంచుకుంటూ పోతోందని, మిలటరీ ప్రొక్యూర్‌మెంట్ వేగంగా సాగుతుండటం ఇస్లామాబాద్‌లోని పాలసీమేకర్లకు ఆందోళన కలిగిస్తోందని అయూబ్ అన్నారు. ముఖ్యంగా ద్వైపాక్షిక సంబంధాలు ఇబ్బందుల్లో పడటం, సరిహద్దు ప్రాంతీయ అస్థిరత నేపథ్యంలో ఈ ఆందోళనలను మరింత పెంచుతున్నాయని పేర్కొన్నారు. షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం దేశ భద్రతా అవసరాలను పట్టించుకునే బదులు బుజ్జగింపు దౌత్యానికి పాల్పడుతోందని విమర్శించారు.

## పల్నాడులో పట్టపగలే దారుణం..

### రోడ్డు పక్కన మంటల్లో మృతదేహం

**పల్నాడు, జూన్ 25 (నినాదం) :** పల్నాడు జిల్లా యడ్లపాడు సమీపంలో గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యం కావడం కలకలం రేపింది. 16వ నంబర్ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు పక్కన డ్రైన్‌లో ఫ్లెక్సీలు చుట్టి ఉంచిన మృతదేహం బుధవారం ఉదయం మంటల్లో కాలుతూ కనిపించింది. సమాచారం తెలుసుకున్న హైవే పోలీసులు వెంటనే మంటలు ఆర్పివేశారు. అప్పటికే మృతదేహం చాలా భాగం కాలిపోయింది. నరసరావుపేట డీఎస్పీ కె.నాగేశ్వరరావు, చిలకలూరిపేట గ్రామీణ సీఐ సుబ్బారాయుడు, యడ్లపాడు ఎస్సై శివరామకృష్ణ ఘటనా స్థలికి చేరుకొని పరిశీలించారు. హత్య చేసి మృతదేహాన్ని వేరే ప్రాంతం నుంచి తీసుకొచ్చి ఇక్కడ తగలబెట్టారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ముఖం వరకు కాలిపోకుండా చూడటంతో కొద్దిగా ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. యువకుడి వయసు 35 సంవత్సరాలు ఉంటుందని, పొలం పనులు చేసే వ్యక్తిగా భావిస్తున్నట్టు డీఎస్పీ తెలిపారు. క్లూస్ టీమ్‌ను రంగంలోకి దించామని, దర్యాప్తు అనంతరం వివరాలు వెల్లడిస్తామని చెప్పారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై తొలగిన అనిశ్చితి

### మూడు నెలల్లో ఎన్నికల నిర్వహణ పూర్తి చేయండి
### రాష్ట్ర ఎన్నికల సంఘానికి తెలంగాణ హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, జూన్ 25 (నినాదం) :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న అనిశ్చితి తొలగింది. ఈ మేరకు రాష్ట్ర హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. సెప్టెంబర్ 30లోగా తప్పనిసరిగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ఆదేశించింది. గత కొంత కాలంగా గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ స్థానాలకు ఎన్నికలు జరగకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్త పరుస్తున్నారు. ఈ అంశంపై ఆరుగురు మాజీ సర్పంచులు హైకోర్టును ఆశ్రయించారు. వారు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన అనంతరం హైకోర్టు ఈ తీర్పును వెల్లడించింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వ తరఫున న్యాయవాదులు రిజర్వేషన్ల పక్రియ పూర్తి చేయడానికి కనీసం మరో 30 రోజుల గడువు అవసరం అని తెలపడంతో హైకోర్టు ఆ అభ్యర్థనని పరిగణనలోకి తీసుకుంది. దీనితో రిజర్వేషన్ల పక్రియ పూర్తయిన తర్వాత, ఎన్నికల నిర్వహణకు మరో 60 రోజులు కావాలన్న రాష్ట్ర ఎన్నికల సంఘం అభ్యర్థనకు కూడా కోర్టు అంగీకారం తెలిపింది.


# అంతరిక్షంలోకి అడుగుపెట్టిన భారతీయుడు



**న్యూఢిల్లీ, జూన్ 25 (నినాదం) :** భారత వైమానిక దళ గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా, ఆక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్షంలోకి విజయవంతంగా దూసుకెళ్లారు. దీంతో అతను మరో చరిత్ర సృష్టించారు. శుభాన్షు కక్ష్యకు చేరుకున్న రెండవ భారతీయుడు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంకి ప్రయాణించిన మొదటి భారతీయుడు అయ్యారు. ఈ ప్రయోగం బుధవారం ఫ్లోరిడాలోని నాసాకు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్ నుండి స్పేస్ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌక ద్వారా జరిగింది. ఆక్సియం-4 మిషన్ ఒక ప్రైవేట్ అంతరిక్ష విమాన వెంచర్. శుక్లాతో పాటు మరో ముగ్గురు అంతర్జాతీయ వ్యోమగాములు అంతరిక్షంలో చేరారు. శుభాన్షు అంతరిక్షయాత్ర భారతదేశ అంతరిక్ష కార్యక్రమంలో ఓ ముఖ్యమైన ఘట్టం. 41 సంవత్సరాల తర్వాత ఓ భారతీయుడు అంతరిక్షంలోకి ప్రయాణించడం ఇదే మొదటిసారి. 1984లో భారత వైమానిక దళ అధికారి, స్క్వాడ్రాన్ లీడర్ రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి దూసుకెళ్లిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించారు. కజకిస్తాన్ నుంచి సోవియెట్ అంతరిక్ష నౌకలో సోయెజ్ టి-11 అంతరిక్ష నౌకద్వారా అంతరిక్షంలోకి దూసుకెళ్లిన భారతీయుడు అయ్యాడు. నాలుగు దశాబ్దాల తర్వాత మరో అద్భుతం ఇది. శుభాన్షు శుక్లా కక్ష్యలోకి దూసుకెళ్లడం ద్వారా భారత అంతరిక్ష చరిత్రలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టాడు. అలాగే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) ప్రయోగాలు చేస్తున్న మొదటి భారతీయపౌరుడిగా రికార్డులకు ఎక్కాడు, రాకేశ్ శర్మ చారిత్రాత్మక అంతరిక్షయాత్ర జరిగిన తర్వాత ఒక సంవత్సరానికి 1985లో జన్మించిన శుక్లా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కెప్టెన్, ప్రస్తుతం వ్యోమగామి. ఆక్సియమ్ స్పేస్ యాక్స్-4 మిషన్లో భాగంగా ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి స్పేస్ ఎక్స్ డ్రాగన్ అంతరిక్షనౌకను ప్రయోగించారు. బుధవారం ఫాల్కన్-9 లోని మెర్లిన్ ఇంజన్లు నిప్పులు చిమ్ముకుంటూ స్పేస్ ఎక్స్డ్రాగన్‌ను ఎర్త్ ఆర్బిట్ లోకి తీసుకెళ్లింది. నిర్దేశిరచిన ఖచ్చితత్వంతో ఫాల్కన్-9 డ్రాగన్ ను కక్ష్యలో ప్రవేశపెట్టింది. రెండోదశలో డ్రాగన్ మరింత ముందుకు దూసుకెళ్లి అంతరిక్ష ప్రయోగశాల వైపు సాగింది. ప్రయోగం ప్రారంభం కావడానికి ఓ గంటముందు శుక్లా, ఇతర వ్యోమగాములు తమతమ కుటుంబ సభ్యులకు వీడ్కోలు పలికారు. శుక్లా భార్య, పిల్లలు కూడా శుభాకాంక్షలు చెప్పారు. విఘ్నాలతో ఆలస్యమైన అంతరిక్ష ప్రయాణం కొన్ని విఘ్నాల కారణంగా మే 28నే జరగాల్సిన ఈ ప్రయోగం ఆలస్యం అయింది. సాంకేతిక లోపాలు, ఫాల్కన్-9, డ్రాగన్ అంతరిక్ష నౌక, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో వాతావరణ పరిస్థితులు, ఇలా ఎన్నో కారణాల వల్ల జాప్యం జరిగింది. నలుగురు వ్యోమగాములు దాదాపు నెల్లాళ్లపాటు నిర్బంధంలో ఉండాల్సివచ్చింది. స్పేస్ ఎక్స్, ఆక్సియమ్, నాసా, ఇస్రో నిపుణులు లోపలన్నింటినీ విజయవంతంగా చక్కదిద్దారు. ఎట్టకేలకు బుధవారంనాడు విజయవంతంగా ప్రయోగం జరిగింది. అంతరిక్ష ప్రయాణంలో విఘ్నాలు ఓ భాగం, మిషన్ ఆలస్యం అయినా యాక్స్-4 సిబ్బంది ఉత్సాహంగా అంతరిక్ష కేంద్రానికి సురక్షితమైన, విజయవంతమైన ప్రయాణం కోసం ఎదురు చూశారని మిషన్ కమాండర్ పెగ్గి విట్సన్ తెలిపారు. ఎఎక్స్ సిబ్బందితో డ్రాగన్ అంతరిక్ష నౌక ప్రస్తుతం భూమి నుంచి 400 కిలోమీటర్ల ఎత్తులోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని కలిసేందుకు నిర్దేశిరచిన భూ కక్ష్యలో తిరుగుతోంది. మిషన్ పైలట్ అయిన శుక్లా అంతరిక్ష కేంద్రానికి సాగుతున్న ప్రయాణాన్ని పరిశీలిస్తారు. గతంలో మిగ్-21, మిగ్-29, డోర్నియర్, ఎఎన్-32, సుఖోయ్-30వంటి పలు విమానాల టెస్ట్ పైలెట్ అయిన శుక్లా డ్రాగన్ అంతరిక్ష నౌక పైలట్ గా కీలకపాత్ర వహిస్తున్నారు. భారతీయ వ్యోమగామి శుభాన్షు శుక్లాను ఆయన అంతరిక్ష సహచరులు షుక్స్ అని వ్యవహరిస్తారు. శుక్లాతో పాటు ఎఎక్స్- 4 మిషన్ కు నాయకత్వం వహిస్తున్న అమెరికన్ వ్యోమగామి డాక్టర్ పెగ్గీ విట్సన్. అంతరిక్షంలో 675 రోజులు గడిపిన అనుభవజ్ఞుడు ఉన్నారు. మిగతా ఇద్దరు మిశన్ నిపుణులు పోలెండ్ కు చెందిన సవోస్జ్ ఉజ్నాన్స్కి, హంగేరికి చెందిన డిబోర్ కాపు. డ్రాగన్ మిషన్లు 1,000 కంటే ఎక్కువ సైన్స్, పరిశోధన ప్రాజెక్టులను ప్రారంభించాయి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో శుభాన్షు శుక్లా భారతీయ శాస్త్రవేత్తలు రూపొందించిన ఏడు అత్యాధునిక ప్రయోగాలను నిర్వహిస్తారు. సుక్ష్మ గురుత్వాకర్షణ (మైక్రో గ్రావిటీలో) జీవశాస్త్రం, ఆహారం, వైద్యం, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన ప్రయోగాలు నిర్వహిస్తారు.

# ఎమర్జెన్సీ దేశ చరిత్రలో ఓ చీకటి రోజు

**విజయవాడ, జూన్ 25 (నినాదం) :** దేశంలో ఎమర్జెన్సీన్సీ విధించి నేటికి 50 ఏళ్లు పూర్తయ్యాయని, ఆ అరాచక, అప్రజాస్వామిక పాలన నేటికీ మానని గాయంగా మిగిలిందని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఆరేళ్ల కిందట ఇదే రోజు ప్రజా వేదిక కూల్చారని.. ప్రజావేదిక కూల్చివేతకు ఆరేళ్లు సందర్భంగా ఈ సంవిధాన్ హత్యా దివస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 'ప్రజావేదిక కూల్చివేతతో గత ప్రభుత్వం విధ్వంస పాలనకు తెరతీసింది. ఎమర్జెన్సీని మించిన నియంతృత్వ పాలన గత ఐదేళ్లూ చూశాం. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన 'సంవిధాన్ హత్యా దివస్' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో నియంతలకు, విధ్వంసకారులకు చోటు లేదు. నియంతలకు చోటులేదని ఓటుహక్కు ద్వారా ప్రజలు చాటిచెప్పారు. కూల్చివేత నేతలను పంపించి.. పునర్నిర్మాణ బాధ్యతలు మాకు ఇచ్చారు. రాష్ట్ర పురోగతి కోసం కసి, పట్టుదలతో పనిచేస్తున్నాం అని అన్నారు. 1975, జూన్ 25 భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన రోజని చంద్రబాబు నాయుడు అన్నారు. భారతదేశంలో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీకి నేటితో 50 ఏళ్లని చెప్పిన చంద్రబాబు.. ఎమర్జెన్సీని ఒక చీకటి రోజుగా అభివర్ణించారు. మంచి రోజులే కాదు, చీకటి రోజులూ గుర్తు పెట్టుకోవాలని, మంచి, చెడుకు మధ్య వ్యత్యాసం ప్రజలకు తెలియాలని ముఖ్యమంత్రి అన్నారు. అప్పట్లో ప్రధానిగా ఉన్న ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితి విధించి దేశంలోని సామాన్య ప్రజల్ని హింసించారని చంద్రబాబు అన్నారు. ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని అలహాబాద్ హైకోర్టు చెప్పిందన్న విషయాన్ని గుర్తు చేసిన చంద్రబాబు.. ఎమర్జెన్సీ తరహాలోనే ఏపీలో గత ప్రభుత్వ పాలన సాగిందన్నారు. దీంతో పవన్ కల్యాణ్, నరేంద్ర మోదీతో కలిసి కూటమిగా ఏర్పడి రాష్ట్రాన్ని కాపాడుకున్నామని బాబు చెప్పుకొచ్చారు. ఆడబిడ్డలకు పెళ్లి చేయాలంటే ఐదారు తరాలు చూస్తారని, రాజకీయ నాయకుడిని ఎన్నుకునేటప్పుడు అదే విషయాన్ని ఎందుకు పాటించరని చంద్రబాబు ప్రశ్నించారు. పాలన ఎలా ఉండకూడదో ఎమర్జెన్సీ ఓ కేస్ స్టడీ అయితే, పాలకులు ఎలా ఉండకూడదో జగన్ ఓ కేస్ స్టడీ అని చంద్రబాబు చెప్పారు. చెడు పనులు చేస్తే చరిత్ర హీనులుగా మిగిలిపోతారనటానికి ఎమర్జెన్సీనే ఓ ఉదాహరణ అని చంద్రబాబు అన్నారు. దాడులు, విధ్వంసం, విద్వేషంతో సాగుతున్న పాలనను అంతమొందించేందుకే తాను, పవన్ కల్యాణ్ చేతులు కలిపామని చెప్పారు. విధ్వంసం నుంచి పునర్నిర్మాణం దిశగా వేసిన తొలిడుగుకు ప్రధాని మోదీ సహకరించారని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు డా.బి.ఆర్.అంబేడ్కర్ అందించిన పదునైన ఆయుధం ఓటు హక్కని తెలిపిన చంద్రబాబు.. మంచి రోజులతోపాటు చీకటి రోజుల్నీ గుర్తుపెట్టుకుంటేనే మంచి-చెడును బేరీజు వేయగలమన్నారు. మంచి చెడుల వ్యత్యాసంపై ప్రజల్ని చైతన్య పరిచేందుకు సంవిధాన్ హత్యా దివస్ కార్యక్రమానికి మోదీ శ్రీకారం చుట్టారని వెల్లడించారు. దేశ చరిత్రలో అతిపెద్ద చీకటి దినం జూన్ 25 ఎమ్జ్జర్గ÷న్సీ విధించిన రోజని చెప్పిన ముఖ్యమంత్రి.. నాడు ఎమర్జెన్సీతో ప్రజాస్వామ్య హక్కుల్ని కాలరాశారని మండిపడ్డారు. రాజ్యాంగ మూలాలను మర్చిపోకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని హితవు పలికారు. నాడు ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని ఇందిరాగాంధీ కూలదోస్తే, తిరిగి గద్దెనెక్కటం ప్రజాస్వామ్య విజయమని చంద్రబాబు స్పష్టం చేశారు.



## గద్వాల తరహాలో
# మరో ఇల్లాలు ఘాతుకం
### ప్రియుడితో భర్తను హత్య చేయించిన దుర్మార్గురాలు

**అనంతపురం, జూన్ 25 (నినాదం) :** తెలంగాణలోని గద్వాలలో ప్రైవేట్ సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసును మరిచిపోకముందే.. ఏపీలో మరో ఘోరం చోటుచేసుకుంది. సరిగ్గా అలాంటి ఘటనే చోటుచేసుకుంది. తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భావించిన భార్య భర్తను చంపించింది. ప్రియుడి సాయంతో భర్తను అడ్డుతొలగించే క్రమంలో భర్తను హత్య చేయించింది. ఈ దారుణ ఘటన అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి-రాచానపల్లి రోడ్డులో చోటుచేసుకుంది. అక్కంపల్లిలో చిన్న హోటల్ నిర్వహిస్తున్న సురేష్‌బాబు(43) అనే వ్యక్తి హత్య ఘటన వెలుగులోకి వచ్చిన కేవలం ఆరు గంటల్లోనే పోలీసులు ఈ కేసును ఛేదించారు. భార్యే అసలు సూత్రధారి అని గుర్తించారు. ఈ కేసులో సురేష్ భార్య అనిత (37), ఆమె ప్రియుడు ఫక్రుద్దీన్(34)ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుపై పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం..'సురేష్‌బాబు స్థానిక కల్యాణదుర్గం రోడ్డులో ఓ చిన్న హోటల్ నడుపుతున్నాడు. అతడి భార్య అనిత తొలుత ఓ హోటల్‌లో పనిచేసేది. ఈమెకు రెండు నెలల కిందటే బాబా ఫక్రుద్దీన్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. అతడు పదేళ్ల కిందట స్వగ్రామమైన గొరదిండ్ల నుంచి స్థానిక సదాశివకాలనీకి కుటుంబం సహా మకాం మార్చాడు. అతడు ఊరూరూ తిరుగుతూ పండ్లు విక్రయిస్తుంటాడు. ఈ క్రమంలోనే అనిత, బాబా ఫక్రుద్దీన్‌ల మధ్య వివాహేతర సంబంధం మొదలైంది. భర్త సురేష్‌బాబుకు అనుమానం రావడంతో భార్యను తాగొచ్చి వేధించేవాడు. తనను అనుమానిస్తుండటం, అదే సాకుతో వేధిస్తుండటం వంటి విషయాలన్నీ అనిత తన ప్రియుడు ఫక్రుద్దీన్‌కు చెప్పింది. తమ వివాహేతర సంబంధానికి అడ్డుతగులుతున్న భర్తను ఎలాగైనా చంపితే ఇద్దరం సంతోషంగా ఉండొచ్చని ప్రియుడిని ఉసిగొల్పింది. ప్రతిరోజు రాత్రి హోటల్ మూసేసి తన భర్త టూవీలర్‌పై ఇంటికొస్తాడని, ఆ సమయంలో చంపితే సరిపోతుందని కుట్ర పన్నింది. ఇందుకు సరేనని అంగీకరించిన బాబా ఫక్రుద్దీన్.. వ్యాపారం నిమిత్తం మార్తాడు గ్రామానికి వెళ్లాడు. ఆ సమయంలో అతడికి ఫోన్ చేసిన అనిత.. ఎలాగైనా తన భర్తను ఈరోజు చంపాలని సూచించింది. దీంతో హోటల్ మూసేసి.. రాత్రి 11 గంటల సమయంలో సదాశివ కాలనీకి బైక్‌పై బయల్దేరిన సురేష్‌బాబుపై మార్గ మధ్యలో బాబా ఫక్రుద్దీన్ దాడి చేశాడు. అక్కడే అందుబాటులో ఉన్న సీసాను సురేష్‌బాబుపై విసిరాడు. దీంతో ద్విచక్రవాహనం సహా కిందకు పడిన అతడిపై ఫక్రుద్దీన్ దాడి చేశాడు. తన వెంట తీసుకెళ్లిన స్క్రూడ్రైవర్‌తో పొడిచి ఆ తర్వాత బండరాయితో బాది హత్య చేసిన తర్వాత అక్కడి నుంచి పరారయ్యాడు. అక్కంపల్లి సమీపంలో హత్య జరిగిందనే విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ పి.జగదీశ్ రంగంలోకి దిగారు. అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు పర్యవేక్షణలో సీఐ శేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దింపారు. నిందితుల కోసం గాలించి.. పక్కా సమాచారంతో కేవలం ఆరు గంటల్లోనే వారిని అరెస్టు చేశారు. ఈ కేసు ఛేదించిన పోలీసుల బృందాన్ని ఎస్పీ అభినందించారు.

## ప్రియుడితో...
# భర్తను చంపించిన భార్య



**అనంతపురం క్రైం:** తెలంగాణలోని గద్వాలలో ప్రైవేట్ సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసును మరిచిపోకముందే.. ఏపీలో మరో ఘోరం చోటుచేసుకుంది. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను చంపించిందో భార్య. ఈ దారుణ ఘటన అనంతపురం గ్రామీణం మండలం అక్కంపల్లి-రాచానపల్లి రోడ్డులో చోటుచేసుకుంది. అక్కంపల్లిలో చిన్న హెూటల్ నిర్వహిస్తున్న సురేష్‌బాబు (43) అనే వ్యక్తి హత్య ఘటన వెలుగులోకి వచ్చిన కేవలం ఆరు గంటల్లోనే పోలీసులు ఈ కేసును ఛేదించారు. భార్యే అసలు సూత్రధారి అని గుర్తించారు. ఈ కేసులో సురేష్ భార్య అనిత (37), ఆమె ప్రియుడు ఫక్రుద్దీన్(34)ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుపై పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. "సురేష్‌బాబు స్థానిక కల్యాణదుర్గం రోడ్డులో ఓ చిన్న హెూటల్ నడుపుతున్నాడు. అతడి భార్య అనిత తొలుత ఓ హెూటల్‌లో పనిచేసేది. ఈమెకు రెండు నెలల కిందటే బాబా ఫక్రుద్దీన్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. అతడు పదేళ్ల కిందట స్వగ్రామమైన గొరదిండ్ల నుంచి స్థానిక సదాశివకాలనీకి కుటుంబం సహా మకాం మార్చాడు. అతడు ఊరూరూ తిరుగుతూ పండ్లు విక్రయిస్తుంటాడు. ఈ క్రమంలోనే అనిత, బాబా ఫక్రుద్దీన్‌ల మధ్య వివాహేతర సంబంధం మొదలైంది. భర్త సురేష్‌బాబుకు అనుమానం రావడంతో భార్యను తాగొచ్చి వేధించేవాడు. తనను అనుమానిస్తుండటం, అదే సాకుతో వేధిస్తుండటం వంటి విషయాలన్నీ అనిత తన ప్రియుడు ఫక్రుద్దీన్‌కు చెప్పింది.

**ఈరోజే చంపాలంటూ ఫోన్!**


తమ వివాహేతర సంబంధానికి అడ్డుతగులుతున్న భర్తను ఎలాగైనా చంపితే ఇద్దరం సంతోషంగా ఉండొచ్చని ప్రియుడిని ఉసిగొల్పింది. ప్రతిరోజు రాత్రి హెూటల్ మూసేసి తన భర్త టూవీలర్‌పై ఇంటికొస్తాడని, ఆ సమయంలో చంపితే సరిపోతుందని కుట్ర పన్నింది. ఇందుకు సరేనని అంగీకరించిన బాబా ఫక్రుద్దీన్.. నిన్న వ్యాపారం నిమిత్తం మార్తాడు గ్రామానికి వెళ్లాడు. ఆ సమయంలో అతడికి ఫోన్ చేసిన అనిత.. ఎలాగైనా తన భర్తను ఈరోజు చంపాలని సూచించింది. దీంతో హెూటల్ మూసేసి.. రాత్రి 11 గంటల సమయంలో సదాశివ కాలనీకి బైక్‌పై బయల్దేరిన సురేష్‌బాబుపై మార్గ మధ్యలో బాబా ఫక్రుద్దీన్ దాడి చేశాడు. అక్కడే అందుబాటులో ఉన్న సీసాను సురేష్‌బాబుపై విసిరాడు. దీంతో ద్విచక్రవాహనం సహా కిందకు పడిన అతడిపై ఫక్రుద్దీన్ దాడి చేశాడు. తన వెంట తీసుకెళ్లిన స్క్రూడ్రైవర్‌తో పొడిచి ఆ తర్వాత బండరాయితో బాది హత్య చేసిన తర్వాత అక్కడి నుంచి పరారయ్యాడు. ఎస్పీ పర్యవేక్షణలో ఛేదించిన పోలీసులు అక్కంపల్లి సమీపంలో హత్య జరిగిందనే విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ పి.జగదీశ్ రంగంలోకి దిగారు. ఈ కేసును వెంటనే ఛేదించాలని పోలీసులకు ఆదేశించారు. అంతేకాకుండా.. ఆయనే స్వయంగా పర్యవేక్షించి ఈ కేసు ఛేదించడంలో కృషి చేశారు. అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు పర్యవేక్షణలో సీఐ శేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దింపారు. నిందితుల కోసం గాలించి.. పక్కా సమాచారంతో కేవలం ఆరు గంటల్లోనే వారిని అరెస్టు చేశారు. ఈ కేసు ఛేదించిన పోలీసుల బృందాన్ని ఎస్పీ అభినందించారు.

# మెట్రో విస్తరణపై కేంద్రం నిర్లక్ష్యం

**న్యూఢిల్లీ, జూన్ 25 (నినాదం) :** హైదరాబాద్ మెట్రో ఫేజ్-2పై కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. అనేక పర్యాయాలు కేంద్రమంత్రులను, ప్రధానిని కలిసి సిఎం విన్నవించినా ఆమోదం దక్కకపోవడం విచారకరమన్నారు. తాజాగా కేబినేట్‌లో ఈ అంశం చర్చించకపోవడం తెలంగాణకు తీరని అన్యాయమని భావిస్తున్నామన్నారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ముగ్గురు కేంద్రమంత్రులను కలిశారు. కేంద్రమంత్రులు కుమారస్వామి, పీయూష్ గోయల్, శ్రీపాద యశోనాయక్‌లను కలిసిన శ్రీధర్‌బాబు.. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలకు కేటాయించిన భూముల అంశంపై చర్చలు జరిపారు. సమస్యల పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలని కోరారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2పై కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు. దీనిపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రధాని, కేంద్రమంత్రిని కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. మెట్రోపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం నిర్ణయం తీసుకోలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర క్యాబినెట్‌లో మెట్రోకు అనుమతి వస్తుందని భావించామన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.

# అరాచకం సృష్టిస్తానంటే చూస్తూ ఊరుకోం..

### రాష్ట్రంలో అశాంతి నెలకొల్పే కుట్రలను సహించం
### వైకాపాకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరిక



**రాయచోటి, జూన్ 25 (నినాదం) :** వైసీపీ నాయకులు, కార్యకర్తలు జగన్మోహన్ రెడ్డి మాటలు విని ప్రజల జోలికి వస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు అంటూ వార్నింగ్ ఇచ్చారు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అశాంతి నెలకొల్పేందుకు రెచ్చగొట్టే కార్యక్రమాన్ని నిర్వహించే వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.. వైసీపీ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరామర్శల పేరుతో మందీమార్బ లంతో వెళ్లి అల్లర్లు సృష్టించాలని చూస్తున్నారని ఆరోపించారు.. విజయవాడలో వరదలు వచ్చిన సమయంలో 75 ఏళ్ల వయసులో 12 రోజులు ప్రజల మధ్యనే ఉండి ఆదుకున్న నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు వరద కష్టాలు తెలిసిన ప్రజలను పరామర్శించకుండా బెంగళూరుకు పారిపోయిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. ఇప్పుడు కార్యకర్త చనిపోయారని సాకు పెట్టుకుని ప్రజలలో దండయాత్రగా వెళ్లి అంతు చూస్తామని సినిమా పోస్టర్లు వేయించుకుంటున్నాడు? ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అని మండిపడ్డారు. గత ఐదేళ్లలో పాలకులు చేసిన పాపాలు ఎలా ఉన్నాయి. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలని సూచించారు రాంప్రసాద్‌రెడ్డి. గత 10 రోజులలో రాష్ట్రంలోని 64 లక్షల మందికి రూ.8500 కోట్లు ఖాతాలలో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది అని వెల్లడించిన ఆయన.. ప్రభుత్వ కార్యక్రమాలు చూసి వైసీపీ నాయకుడు జగన్మోహన్ రెడ్డికి కడుపు మండే రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్నాడు అని దుయ్యబట్టారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు జగన్మోహన్ రెడ్డి మాటలు విని ప్రజల జోలికి వస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు? వైసీపీ గుండాలు జైలలో పడితే వాళ్లను పరామర్శించడానికి జగన్ వెళ్తారు. తప్పా ప్రజల కోసం ఏనాడు జనంలోకి రాలేదు అని ఎద్దేవా చేశారు.. వైసీపీ అరాచకాలను ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు.. చట్ట పరిధిలో కఠిన చర్యలు తీసుకుంటుంది. రాబోయే రోజుల్లో ఇచ్చిన మాట ప్రకారం మరిన్ని సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందన్నారు.

# తెలంగాణలో విద్యావ్యవస్థ మరింత పటిష్టం

**హైదరాబాద్, జూన్ 25 (నినాదం) :** తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విద్యను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నదని అన్నారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి 48 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని సీఎంకు అధికారులు వివరించారు. పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా నూతన గదులు నిర్మించా లని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించాలని, గ్యాస్.. కట్టెల పొయ్యిల బాధ లేకుండా మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు సోలార్ కిచెన్లు ఏర్పాటుపై వెంటనే దృష్టి పెట్టాలని సూచించారు. పదో తరగతిలో ఉత్తీర్ణలవుతున్న విద్యార్థులకు, ఇంటర్‌లో చేరుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య తేడా ఎందుకు ఎక్కువగా ఉందని అధికారుల్ని ప్రశ్నించారు. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా ఇంటర్‌లో చేరేలా చూడాలన్నారు. ఇంటర్ తర్వాత జీవనోపాధికి అవసరమైన స్కిల్ కోర్సుల్లో శిక్షణ పొందొచ్చని, తద్వారా వారి జీవితానికి ఢోకా ఉండదని సీఎం అభిప్రాయప డ్డారు. పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు,



ఇంటర్మీడియట్‌లో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై సీఎం అధికారులను ప్రశ్నించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా కచ్చితంగా ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

HINDUJA HOUSING FINANCE

## హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015, CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com.

అనుబంధం-4 స్వాధీనత నోటీస్ (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ సురేష్ గజవాడ ...రుణగ్రహీత, 2. శ్రీమతి వనజ గజవాడ ..సహ రుణగ్రహీత. ఇరువురి నివాసం: ఇం.నెం. 8-5-44 & 8-5-45/1బి, సాయి నగర్, వేములవాడ, వేములవాడ, కోరుట్ల బస్టాండ్ రోడ్డు దగ్గర, వేములవాడ, సెమిఅర్బన్, సిరిసిల్లా, తెలంగాణ, భారతదేశం-505302. LAN - AP/KRM/VMLD/A000000088 | 06-03-2025 & రూ.8,64,579/- (రూపాయలు ఎనిమిది లక్షలు అరవై నాలుగు వేల ఐదు వందల డెబ్బై తొమ్మిది మాత్రమే) | 24-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఆస్తి 1- (ఆం.ప్ర), జి.పి. వేముల వాడ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా వేములవాడ జెడ్.పి. రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ పరిధిలోని వేములవాడ టౌన్ మరియు మండలం, కోరుట్ల రోడ్ వద్ద ఉన్న ఆర్‌సిసి రూఫ్ షాప్ గ్రామపంచాయత్ నం. 8-5-44 ఉన్న దుకాణం, వైశాల్యం 18.90 చదరపు గజాలు, (15.80) చదరపు మీటర్లకు సమానం, ఆర్‌సిసి రూఫ్‌తో దుకాణం ప్లింత్ ఏరియా 170 చదరపు గజాలు గల షాప్. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పశ్చిమం: కంబైన్డ్ వే, ఉత్తరం: రోడ్డు & దక్షిణం: గజవాడ హరీష్ ఇల్లు మరియు దుకాణం. ఆస్తి 2- (ఆం.ప్ర), జి.పి. వేముల వాడ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా వేములవాడ జెడ్.పి. రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ పరిధిలోని వేములవాడ టౌన్ మరియు మండలం, కోరుట్ల రోడ్ వద్ద ఉన్న ఆర్‌సిసి రూఫ్ షాప్ గ్రామపంచాయత్ నం. 8-5-45లో భాగం, వైశాల్యం 43.67 చదరపు గజాలు, (52.31) చదరపు మీటర్లు, ఆర్‌సిసి రూఫ్ రూమ్ ప్లింత్ ఏరియా 235 చదరపు అడుగులు గల షాప్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కంబైన్డ్ వే, పశ్చిమం: ఇతరుల ఓపెన్ ప్లేస్, ఉత్తరం: రోడ్డు & దక్షిణం: గజవాడ హరీష్ ఇల్లు మరియు దుకాణంలో కొంత భాగం. ఇందులో జతచేయబడిన స్కెచ్ మ్యాప్‌లో మరింత ప్రత్యేకంగా ప్రస్తావించబడింది. | | |
| 2. | 1. శ్రీ లింగాల ప్రవీణ్ ..రుణగ్రహీత, 2. శ్రీమతి లింగాల భాగ్యమ్మ, ...సహ రుణగ్రహీత. ఇరువురి నివాసం: ఇం.నెం.6-95/బి, నారాయణపూర్, ఎల్లారెడ్డిపేట్, నారాయణపూర్, రూరల్, సిరిసిల్లా, తెలంగాణ, భారతదేశం - 505303. LAN - AP/KRM/VMLD/A000000142 | 25-02-2025 & రూ.11,37,169/- (రూపాయలు పదకొండు లక్షలు ముప్పై ఏడు వేల నూట అరవై తొమ్మిది మాత్రమే) | 24-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల, నారాయణపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎల్లారెడ్డిపేట్ మండలం, నారాయణ్‌పూర్ గ్రామం వద్ద ఉన్న 242.66 చ.గ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 6-95/బి (కొత్తది) మరియు ఇం.నెం. 6-95/ఏ (పాతది)తో ఓపెన్ ప్లేస్ యావదాస్తి. సరిహద్దులు: ప్లాట్ సరిహద్దులు: తూర్పు: సి.సి. రోడ్డు, పశ్చిమం: దాత ఓపెన్ ప్లేస్, ఉత్తరం: వంకాయల లింగం ఓపెన్ ప్లేస్, దక్షిణం: దాత ఇల్లు. | | |
| 3. | 1. శ్రీ అలువాల రామచంద్రం ..రుణగ్రహీత, ఇం.నెం.3-7/1, సుద్దాల, కోనరావుపేట, వేములవాడ, సుద్దాల, రూరల్, సిరిసిల్ల, తెలంగాణ, భారతదేశం- 505302, 2. శ్రీ అలువాల మరియు అంజయ్య, ఇం.నెం.3-10, సుద్దాల, కోనరావుపేట, వేములవాడ, సుద్దాల, గ్రామీణ, సిరిసిల్లా, తెలంగాణ, భారతదేశం- 505302. LAN- AP/KRM/VMLD/A000000146 | 25-02-2025 & రూ.8,19,928/- (రూపాయలు ఎనిమిది లక్షలు పంతొమ్మిది వేల తొమ్మిది వందల ఇరవై ఎనిమిది మాత్రమే) | 24-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: రాజన్న సిరిసిల్ల జిల్లా, కొనరావుపేట్, సుద్దాల గ్రామం వద్ద ఉన్న 242 చ.గ.లు లేదా 202.23 చ.మీ.ల విస్తీర్ణంలో ఉన్న కూల్చివేసిన ఇంట్లో ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: అలువాల మైసయ్య ఇల్లు & ఓపెన్ ప్లేస్, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: అలువాల బాలయ్య ఇల్లు & ఓపెన్ ప్లేస్, దక్షిణం: అలువాల నర్సయ్య ఇల్లు & ఓపెన్ ప్లేస్. | | |
| 4. | 1. శ్రీ మొహమ్మద్ రషీద్, ...రుణగ్రహీత, 2. శ్రీమతి జరీనా బేగం ...సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం: ఇం.నెం. 4-6-42 కుమార్‌పల్లి, కుమార్‌పల్లి మార్కెట్ హన్మకొండ వరంగల్ 506001, అర్బన్, హన్మకొండ మండలం, తెలంగాణ, భారతదేశం - 506001. మరియు ఇంటి.నెం. 4-5-31 కుమార్‌పల్లి, హన్మకొండ, హన్మకొండ (జిల్లా), హన్మకొండ అర్బన్, హన్మకొండ, తెలంగాణ, భారతదేశం- 506001. LAN - AP/WGL/HZBD/A000000005 | 25-02-2025 & రూ.29,88,095/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షలు ఎనభై ఎనిమిది వేల తొంభై ఐదు మాత్రమే) | 23-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: వరంగల్ (ఆర్.ఓ), జాయింట్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం అధికార పరిధిలోని రిజిస్ట్రేషన్ జిల్లా హనుమకొండ పరిధిలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 163.95 చ.గ.లు (లేదా) 137.09 చ.మీ.ల విస్తీర్ణము గల హనుమకొండ జిల్లా (పూర్వపు వరంగల్ జిల్లా), హన్మకొండ, కుమార్‌పల్లి వద్ద ఉన్న జి.డబ్ల్యు.ఎం.సి. ఇం.నెం. 4-5-31 (కొత్తది)కు అనుసంధానమై ఉన్న మరియు మున్సిపల్ నూతన 4-5-19 మరియు పాతది ఇం.నెం. 4/137/5 గల కూడిని ఖాళీ ప్రదేశముతో ఇల్లు యావదాస్తి. సరిహద్దులు- తూర్పు: సి.సి. రోడ్, పశ్చిమం: సి.సి. రోడ్, ఉత్తరం: లేట్ శంకర్ లింగం యొక్క ఇంటి నెం. 4-5-30, దక్షిణం: లేట్ సయ్యద్ ఖాదర్ సాహెబ్ & కుమారుల యొక్క ఇం.నెం. 4-5-32 & 4-5-33. | | |
| 5. | 1. శ్రీ గురవయ్య తాపాకుల ..రుణగ్రహీత, 2. శ్రీమతి మాధవి రంపంగి ..సహ రుణగ్రహీత ఇరువురి నివాసం: ఇం.నెం. 17-46/6, హుజూర్‌నగర్, సూర్యాపేట, హుజూర్‌నగర్, మెయిన్ రోడ్, గ్రామీణ, కోదాడ, తెలంగాణ, భారతదేశం - 508204. LAN - AP/WGL/KMAM/A000000104 | 23-01-2025 & రూ.6,47,013/- (రూపాయలు ఆరు లక్షలు నలభై ఏడు వేల పదమూడు మాత్రమే) | 24-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: తెలంగాణ రాష్ట్రం- 508204, సూర్యాపేట్ జిల్లా, మట్టంపల్లి గ్రామం మరియు మండలం, ఇం.నెం. 3-5/3 వద్ద ఉన్న 183.00 చ.గ.లు లేదా 153.00 చ.అ.ల విస్తీర్ణము మరియు 525.00 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఇంటి నెం. 3-5/3 గల నూతనముగా నిర్మిస్తున్న ఇల్లు యావదాస్తి. ఆధార్ నం. 8406 3995 8961. సరిహద్దులు: ఉత్తరం: గ్రామపంచాయతీ రోడ్డు, దక్షిణం: అరల దాసు ఇల్లు, తూర్పు: సత్తరపు సైదులు ఇల్లు, పశ్చిమం: దైద రాయులు స్థలం. | | |
| 6. | 1. శ్రీ రామస్వామి సమ్మెట ...రుణగ్రహీత, 2. శ్రీమతి అమృత సమ్మెట ...సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం: 2-11/3, చిల్లంచెర్ల, చిల్లంచెర్ల, మెయిన్ రోడ్, గ్రామీణ, మహబూబాబాద్, తెలంగాణ, భారతదేశం - 506315. LAN - AP/WGL/KMAM/A000000120 | 23-01-2025 & రూ.10,10,989/- (రూపాయలు పది లక్షలు పదివేల తొమ్మిది వందల ఎనభై తొమ్మిది మాత్రమే) | 23-06-2024 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: తెలంగాణ రాష్ట్రం- 506315, మహబూబాబాద్ జిల్లా, మరిపెడబంగ్లా, చిల్లంచెర్ల గ్రామం, ఇం.నెం. 2-11/3 వద్ద ఉన్న 200.51 చ.గ.లు లేదా 167.55 చ.మీ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 2-11/3 గల నూతనముగా నిర్మిస్తున్న ఇల్లు యావదాస్తి. ఆధార్ నం. 778634195118. సరిహద్దులు: ఉత్తరం: అనంతెల్ల విష్ణు ఇల్లు, దక్షిణం: 15 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: 15 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: రామాపురం గ్రామానికి పోవు పిడబ్ల్యుడి రోడ్డు. | | |
| 7. | 1. శ్రీ సంజీవ రావు మంద ...రుణగ్రహీత, 2. శ్రీమతి నాగమణి మంద ...సహ రుణగ్రహీత ఇరువురి నివాసం: 4-91, మంచుకొండ, మంచుకొండ, రఘునాథపాలెం, మెయిన్ రోడ్, అర్బన్, ఖమ్మం (అర్బన్), తెలంగాణ, భారతదేశం- 507182. LAN - AP/WGL/KMAM/A000000148 | 25-02-2025 & రూ.7,55,387/- (రూపాయలు ఏడు లక్షలు యాభై ఐదు వేల మూడు వందల ఎనభై ఏడు మాత్రమే) | 24-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం, మంచుకొండ గ్రామం వద్ద ఉన్న 228.19 చ.గ.ల విస్తీర్ణము గల ఇంటి నెం.3-2 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎం. నాగమణి ఇల్లు, దక్షిణం: జిపి రోడ్డు, తూర్పు: ఎ. పుల్లయ్య ఇల్లు, పశ్చిమం: జిపి రోడ్డు. | | |
| 8. | 1. శ్రీ జల రాజశేఖర్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి జల లక్ష్మి ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నం. 3-58, నర్సింగపూర్, వెంకట్రావుపల్లి, కరీంనగర్, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా- 505524 మరియు 2-67/ఇ, నర్సింగపూర్, వెంకట్రావుపల్లి, కరీంనగర్, సెమిఅర్బన్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం - 505524. LAN - AP/WGL/KRNR/A000000282 | 25-03-2025 & రూ.8,07,331/- (రూపాయలు ఎనిమిది లక్షలు ఏడు వేల మూడు వందల ముప్పై ఒకటి మాత్రమే) | 23-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయిన్‌పల్లి మండలం, వెంకట్రావుపల్లి శివారు నర్సింగపూర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 462బిలోని 247.75 చ.గ.లు లేదా 208.11 చ.మీ.ల విస్తీర్ణము గల డోర్ నెం. 2-67/ఇ గల ఇల్లు యావదాస్తి. తూర్పు: కొనుగోలుదారు ఖాళీ ప్రదేశం, పడమర విక్రయదారు ఖాళీ ప్రదేశం, ఉత్తరం: వంగల వెంకట స్వామి ఖాళీ ప్రదేశం, దక్షిణం: రోడ్డు. | | |
| 9. | 1. శ్రీ గద్దం కోటయ్య ...రుణగ్రహీత, 2. శ్రీమతి ఐక్క కోటమ్మ ...సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం: ఇర.నెం. 6-17 అనుపురం, సిరిసిల్ల, గ్రామీణ, సిరిసిల్లా, తెలంగాణ, భారతదేశం- 505302. LAN - AP/WGL/KRNR/A000000633 | 25-02-2025 & రూ.7,54,384/- (రూపాయలు ఏడు లక్షలు యాభై నాలుగు వేల మూడు వందల ఎనభై నాలుగు మాత్రమే) | 23-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: తెలంగాణ రాష్ట్రం, జిపి అనుపురం ఆర్ & ఆర్ కాలనీ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా వేములవాడ రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ పరిధిలోని టి.ఎస్., కరీంనగర్ జిల్లా, వేములవాడ మండలం, నాంపెల్లి రెవెన్యూ గ్రామం, అనుపురం ఆర్ & ఆర్ కాలనీ (లొకాలిటీ) వద్ద ఉన్న దిగువ సరిహద్దులు కలిగిన 203.28 చ.మీ.లకు సమానమైన 242.00 చ.గ.ల మొత్తం విస్తీర్ణముతో సర్వే నెం. 200, ప్లాట్ నెం.1125, ఇం.నెం. (ఇంకా కేటాయించబడలేదు) గల ఖాళీ ప్రదేశముతో ఆర్.సి.సి. రూఫ్ యావదాస్తి. మరిన్ని ముఖ్యంగా దీనితో జతచేయబడిన స్కెచ్ మ్యాప్‌లో పేర్కొనబడ్డాయి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: ఓపెన్ ప్లాట్ నెం.1104, ఉత్తరం: ఓపెన్ ప్లాట్ నెం.1126, దక్షిణం: ఓపెన్ ప్లాట్ నెం.1124. | | |
| 10 | 1. శ్రీమతి తేజావత్ శాంతమ్మ ..రుణగ్రహీత, 2. శ్రీ తేజావత్ కొమురయ్య ..సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం: ఇం.నెం. 2-96/2 ధర్మారావుపేట, ధర్మారావుపేట, రూరల్, ఖానాపూర్, తెలంగాణ, ఇండియా- 506134. LAN - AP/WGL/THRU/A000000010 | 06-03-2025 & రూ.10,15,101/- (రూపాయలు పది లక్షలు పదిహేను వేల నూట ఒకటి మాత్రమే) | 24-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఎస్ఆర్ఓ నర్సంపేట్ పరిధిలోని తెలంగాణ- 506134, వరంగల్ జిల్లా, ఖానాపురం మండలం, ధర్మరావుపేట రెవెన్యూ గ్రామం, ధర్మారావుపేట గ్రామం, డోర్ నెం. జి.పి.ఇం.నెం. 2-97/2 గల నివాస భూమిలో 232.90 చ.గ.లు విస్తీర్ణములో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్.సి.సి. భవనము మరియు భూమి యావదాస్తి. ఆధార్ నెం. ××××8285. సరిహద్దులు- తూర్పు: తేజావత్ కొమురయ్య (గిఫ్ట్ సెల్లర్) ఓపెన్ ప్లేస్, పశ్చిమం: తేజావత్ రవికుమార్ ఇల్లు మరియు ఓపెన్ ప్లేస్, ఉత్తరం: గ్రామపంచాయత్ రోడ్డు, దక్షిణం: తేజావత్ కొమురయ్య (గిఫ్ట్ సెల్లర్) ఓపెన్ ప్లేస్. | | |
| 11 | 1. శ్రీ రాజు అనుముల ...రుణగ్రహీత, 2. శ్రీ సంగీత అనుముల ...సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం: ఇం.నెం. 1-60/ఎ, నార్లవాయి, సంగెం, వరంగల్, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం -506331. LAN - AP/WGL/WRNG/A000000292 | 15-03-2025 & రూ.7,39,500/- (రూపాయలు ఏడు లక్షలు ముప్పై తొమ్మిది వేల ఐదు వందలు మాత్రమే) | 24-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: సబ్ రిజిస్ట్రార్, వరంగల్ గ్రామీణ పరిధిలో వరంగల్ జిల్లా, సంగెం మండలం, నార్లవాయి గ్రామంలో, 506-655 చదరపు గజాల విస్తీర్ణంలో, ఓపెన్ హౌస్ నెం.1-60/ఎ ఉన్న ఇల్లు యావదాస్తి. ప్లింత్ ఏరియా: 661-00 చదరపు అడుగులు. సరిహద్దులు- తూర్పు: సిసి రోడ్, పశ్చిమం: సిసి రోడ్, ఉత్తరం: సిసి రోడ్, దక్షిణం: మొగిలి బుచ్చయ్య ఇల్లు. | | |
| 12 | 1. శ్రీ నడిగొట్టు రవి ..రుణగ్రహీత, 2. శ్రీమతి నడిగొట్టు స్వరూప ..సహ రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 3-23 కొంపల్లి భూపాలపల్లి వరంగల్, కొంపల్లి, వరంగల్, రూరల్, వరంగల్, తెలంగాణ, భారతదేశం- 506168 మరియు ఇం.నెం.5-12, కొంపల్లి గ్రామం, భూపాలపల్లి మండలం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా. కొంపల్లి, భూపాలపల్లి, రూరల్, వరంగల్, తెలంగాణ, భారతదేశం- 506168. LAN - AP/WGL/WRNG/A000000321 | 25/02/2025 & రూ.9,07,748/- (రూపాయలు తొమ్మిది లక్షలు ఏడు వేల ఏడు వందల నలభై ఎనిమిది మాత్రమే) | 24-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఎస్.ఆర్.ఓ. ములుగు పరిధిలోని తెలంగాణ- 506168, జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లా, భూపాల్‌పల్లి మండలం, కొంపల్లి గ్రామం, డోర్ నెం. 5-12 గల నివాస భూమిలో 251.07 చ.గ.ల విస్తీర్ణములో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్.సి.సి. భవనము మరియు భూమి యావదాస్తి. ఆధార్ నెం.2683 3523 8167. సరిహద్దులు: తూర్పు: జి.పి. రోడ్, పశ్చిమం: బోగి దెవెందర్, సద్ది మహేష్ మరియు పోతుల కుమార్ ఇల్లు, ఉత్తరం: నాగుల రవీందర్ ఇల్లు, దక్షిణం: నడిగొట్టు శంకర ఇల్లు. | | |
| 13 | 1. శ్రీ ప్రవీణ్ రాపర్తి ...రుణగ్రహీత, 2. శ్రీమతి సుజాత రాపర్తి ...సహ రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 1-216, మల్లంపల్లి, ములుగు, ములుగు, ములుగు, గుడి దగ్గర, రూరల్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506349. LAN - AP/WGL/WRNG/A000000392 | 15-03-2025 & రూ.4,90,774/- (రూపాయలు నాలుగు లక్షలు తొంభై వేల ఏడు వందల డెబ్బై నాలుగు మాత్రమే) | 23-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: సబ్ రిజిస్ట్రార్ ములుగు అధికార పరిధిలోని రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధిలో ములుగు మండలం & జిల్లా, మల్లంపల్లి రెవెన్యూ గ్రామం వద్ద ఉన్న అస్సెస్‌మెంట్ నెం. 678, 170.86 చ.గ.లు (లేదా) 142.87 చ.మీ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 1-216 గల ఖాళీ ప్రదేశముతో ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రాపర్తి బిక్షపతి స్థలం, పశ్చిమం: తుమ్మల భాస్కర్ ఇల్లు, ఉత్తరం: చెరుకుపల్లి ఈశ్వర్ రెడ్డి ఇల్లు, దక్షిణం: గ్రామ పంచాయతీ సిసి రోడ్. | | |
| 14 | 1. శ్రీ శ్రీనివాస్ నాంపెల్లి ...రుణగ్రహీత, 2. శ్రీమతి విజయ నాంపెల్లి ...సహ రుణగ్రహీత ఇరువురి నివాసం: ఇం.నెం. 1-41/4, లింగగిరి, వరంగల్, నర్సంపేట, గ్రామీణ, వరంగల్, తెలంగాణ, భారతదేశం- 506122. LAN - AP/WGL/WRNG/A000000551 | 25-02-2025 & రూ.13,65,921/- (రూపాయలు పదమూడు లక్షలు అరవై ఐదు వేల తొమ్మిది వందల ఇరవై ఒకటి మాత్రమే) | 23-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఎస్ఆర్ఓ నర్సంపేట (ఆర్.ఓ) పరిధిలోని తెలంగాణ- 506122, వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, లింగాగిరి గ్రామం, ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 412.3 చ.అ.లు, డోర్ నెం. 1-41/4 గల నివాస వార్డు నెం. 01లోని సర్వే నెం. 214/2లో 386.05 చ.గ.ల విస్తీర్ణంలో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్.సి.సి. భవనము మరియు భూమి యావదాస్తి. ఆధార్ నెం.7833 5183 0244. సరిహద్దులు: సరిహద్దులు తూర్పు: పొట్ల వీరన్న ఇల్లు & నాంపెల్లి కేశవులు ఇల్లు ఓపెన్ ప్లేస్, పశ్చిమం: నాంపెల్లి కుమారస్వామి ఇల్లు, ఉత్తరం: నాంపెల్లి కేశవులు ఇల్లు, దక్షిణం: రోడ్డు. | | |
| 15 | 1. శ్రీమతి మేడీ సుష్మ, ...రుణగ్రహీత, 2. శ్రీ మేడి రఘు ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 2-83 కొండపూర్ వరంగల్, కొండపూర్ వరంగల్, అర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం- 506314. LAN - AP/WGL/WRNG/A000000662 | 15-03-2025 & రూ.9,87,003/- (రూపాయలు తొమ్మిది లక్షలు ఎనభై ఏడు వేల మూడు మాత్రమే) | 20-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: సర్వే నెం. ఎస్.ఆర్.ఓ. మహబూబాబాద్ పరిధిలోని తెలంగాణ- 506314, మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్ మండలం, సోమారం గ్రామం వద్ద ఉన్న 393.25 చ.గ.లు లేదా 328.80 చ.మీ.ల విస్తీర్ణములో ఇంటి నెం. 2-83 (భాగము)తో 203.50 చ.అ.ల ఆర్.సి.సి. భవనము మరియు సర్వే నెం. 28/3 లోని భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మేడి సాయిలు, సుధాకర్ & మధుకర్ ఇల్లు, పశ్చిమం: మేడి రాజు ఇల్లు, ఉత్తరం: సోమలింగం ఓపెన్ ప్లేస్, దక్షిణం: సిసి రోడ్. | | |
| 16 | 1. శ్రీ హెచ్చు ఉపేందర్, ...రుణగ్రహీత, 2. శ్రీమతి సరిత హెచ్చు ...సహ రుణగ్రహీత ఇరువురి నివాసం: ఇం.నెం. 5-103, ఎస్‌సి కాలనీ, నెల్లికుదురు, వరంగల్, రూరల్, నెల్లికుదురు, తెలంగాణ, భారతదేశం- 506368. LAN - AP/WGL/WRNG/A000000790 | 25-02-2025 & రూ.7,12,731/- (రూపాయలు ఏడు లక్షలు పన్నెండు వేల ఏడు వందల ముప్పై ఒకటి మాత్రమే) | 23-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఎస్.ఆర్.ఓ. భీమదేవర్‌పల్లి పరిధిలోని తెలంగాణ- 506368, మహబూబాబాద్ జిల్లా, నెల్లికుదురు ((గ్రా & మం) వద్ద నివాస భూమి 287.00 చ.గ.లు లేదా 240.56 చ.మీ.ల విస్తీర్ణములో నిర్మించబడిన ఇంటి నెం. 5-103తో పాటు ఆర్.సి.సి. భవనము మరియు భూమి యావదాస్తి. ఆధార్ నంబర్ 4721 0690 8840. సరిహద్దులు: తూర్పు: మాచ ముత్తమ్మ ఇల్లు, పశ్చిమం: లక్ష్మయ్య ఇల్లు, ఉత్తరం: 12 అడుగుల జి.పి. రోడ్, దక్షిణం: ఎల్లయ్య ఇల్లు. | | |
| 17 | 1. శ్రీ ఎట్టబోయిన ఉపేందర్, 2. శ్రీమతి ఎట్టబోయిన భాగ్య లక్ష్మి ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 1-91, జనగాం, వరంగల్, అర్బన్, జనగాం, తెలంగాణ, భారతదేశం- 506167. మరియు ఇం.నెం. 1-1-115 జనగాం టౌన్ మరియు జిల్లా, జనగాం, జనగాం, అర్బన్, జనగాం, తెలంగాణ, భారతదేశం- 506167. LAN - AP/WGL/WRNG/A000000820 | 25-02-2025 & రూ.14,47,437/- (రూపాయలు పద్నాలుగు లక్షల నలభై ఏడు వేల నాలుగు వందల ముప్పై ఏడు మాత్రమే) | 23-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: జనగాం, సబ్ రిజిస్ట్రార్, జనగాం టౌన్ & జిల్లా, మున్సిపల్ క్వార్టర్స్ వద్ద ఉన్న 525.00 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో కవర్ చేయబడి ఉండి 75.00 చ.గ.లు లేదా 62.70 చ.మీ.ల విస్తీర్ణము గల జనగాం టౌన్‌లోని మున్సిపల్ ఇంటి నం. 1-1-115 (భాగం) (అసెస్మెంట్ నం. 1115030806) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 20' వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఎం. వెంకట్రామ్ నరసింహ ఇల్లు రెడ్డి (ఇం.నెం. 1-1-110), ఉత్తరం: చల్లకొండ తిరుమల్ రెడ్డి ఇంటి భాగం, దక్షిణం: గోపిశెట్టి నర్సింగయ్య ఇల్లు (ఇం.నెం. 1-1-114). | | |

తేది: 26.06.2025, ప్రదేశం: కర్నాటక

సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

**కీసర, జూన్ 25, (నినాదం న్యూస్):** మేడ్చల్ జిల్లా, కీసర మండల పరిధిలోని కీసర ప్రభుత్వ హాస్పిటల్ లో ఉంటున్న 108 వాహనాన్ని మేడ్చల్ జిల్లా నూతన ప్రొగ్రాం మానేజర్ భూమా నాగేందర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కీసర ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలో ఉన్న 108 వాహన సిబ్బంది పనితీరును పరిశీలించారు. అత్యవసర సమయంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించే పరికరాలు, వాటి పనితీరును గురించి 108 సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అత్యవసర మందుల స్టాక్ రికార్డును పరిశీలించారు, క్షత-గాత్రులకు, రోగులకు వైద్యం అందిస్తున్న వైద్య పరికరాలను పరిశీలించి వాటి పనితీరును తెలుసుకున్నారు, కీసర 108 అంబులెన్స్ లో అన్ని రకాల వైద్య పరికరాలు, అత్యవసర మందులు అందుబాటులో ఉన్నాయి అని వారు తెలిపారు, కీసర 108 సిబ్బంది పనితీరు బాగుందని మెచ్చుకున్నారు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న డెలివరీ మహిళలకు అంబులెన్స్ లోనే ప్రసవము చేయటం, క్షత-గాత్రులకు సరైన సమయంలో చికిత్స చేసి ప్రాణాలు కాపాడిన కీసర 108 సిబ్బంది ఈ.ఎం.టి చిత్రం రవి, పైలట్. రాంబాబు అభినందించారు.




बैंक ऑफ़ इंडिया BOI Bank of India

## మాధాపూర్ బ్రాంచ్,

ప్లాట్ నెం. 38, డోర్ నెం. 1-98/11/3, గ్రౌండ్ ఫ్లోర్, (వివిఆర్ గెస్ట్ హౌస్), అమంత్రన్ హోటల్ ప్రక్కన, హైటెక్ థియేటర్ రోడ్, అరుణోదయ కాలనీ, మాదాపూర్, హైదరాబాద్-500081, ఫోన్: 040-23100511, 23100512, 040-23100513. madhapur.telangana@bankofindia.co.in

అనుబంధము F
అనుబంధము-IV
(రూల్ 8(1)ని చూడుము)
స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా (సంస్థ యొక్క పేరు)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 16.04.2025** ప్రకారము రుణగ్రహీతలు **శ్రీ మదిరెడ్డి అరవింద్ రెడ్డి & శ్రీమతి మదిరెడ్డి దేవి** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 89,39,472.84 + UCI (రూపాయలు ఎనభై తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల నాలుగు వందల డెబ్బై రెండు మరియు పైసలు ఎనభై నాలుగు మాత్రమే + వసూలు చేయని వడ్డీ)** లను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.

సదరు రుణగ్రహీత రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతని సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 21 జూన్, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా** (సంస్థ యొక్క పేరు) వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 89,39,472.84** మరియు వడ్డీ క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటలో లభ్యతనందు గల సమయమునకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 నందలి ఉప సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతల దృష్టికి తేవడమైనది.

**స్థిరాస్తి వివరణ:**

ఎల్.బి. నగర్, సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధిలో, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ రెవెన్యూ మం॥, అల్మాస్‌గూడ గ్రా॥, వినాయక హిల్స్ వద్ద సర్వే నెంబ. 94, 95, 96, 97 & 103 లలో 137.5 చ॥గ॥లు లేదా 114.96 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 81 పడమటి భాగములో 700.00 చ॥అ॥లు గల గ్రౌండ్ ఫ్లోర్ మరియు 700.00 చ॥అ॥ల గల మొదటి అంతస్తు, మొత్తం ప్లింత్ ఏరియా 1400.00 చ॥అ॥లు గల ఆర్.సి.సి. రూఫ్ కలిగిన సగం పూర్తైన నివాస గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 150, **దక్షిణం:** 20' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 81 తూర్పు భాగము, **పడమర:** ప్లాట్ నెం. 82.

తేది: 21.06.2025
ప్రదేశం: హైదరాబాద్,

సం/- అధీకృత అధికారి,
బ్యాంక్ ఆఫ్ ఇండియా,


# రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ

## • కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



**మేడ్చల్ మల్కాజ్‌గిరి, జూన్25(నినాదం న్యూస్):** జిల్లాలో రైతు భరోసాతో రైతుల ఖాతాల్లోకి నిధులు అందించి రైతుల ముఖాల్లో సంతోషాన్ని చూస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. బుధవారం వరకు రైతు భరోసా పథకం ద్వారా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 24978 మంది రైతుల ఖాతాల్లో 23.49 కోట్లు జమ అయిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల ముఖాల్లో సంతోషం కోసం రాష్ట్ర ప్రభుత్వం సీజన్ కంటె ముందుగానే రైతుల ఖాతల్లో నిధులు జమ చేయడం రైతుల మంచి భవిష్యత్తుకు మచ్చు తునక అన్నారు. విడతల వారిగా రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు పడతాయని, వ్యవసాయానికి పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వము రైతు భరోసా నిధులు అందించడం పై అన్నదాతల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మంత్రి సురేఖకు ఆహ్వానం



**మహేశ్వరం, జూన్ 25 (నినాదం న్యూస్):** హైదరాబాద్ పాతబస్తీ హరిబౌలిలో ని చారిత్రకమైన శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయ 77వ వార్షిక బోనాల పండుగ ఆహ్వాన పత్రికను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బుధవారం నాడు ఆవిష్కరించారు. జూలై 11న కలశ స్థాపన, ధ్వజారోహణతో మొదలై 13నా ఘట స్థాపన, 20నా బోనాల సమర్పణ, 21నా ఏనుగు అంబారిపై అమ్మవారి మట్టం ఊరేగింపు ఉంటుందని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. జూబ్లీ హిల్స్ లోని కొండ సురేఖ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో అక్కన్న మాదన్న మహంకాళి ఆలయ కమిటీ అధ్యక్షుడు డి.ఆర్.ప్రభాకర్, సలహాదారులు రాంచెద్ అగర్వాల్, కోశాధికారి ఏ.సతీష్, ప్రతినిధులు జగ్గీషన్ కుమార్, ఎస్.పి.క్రాంతి కుమార్, ఎం.కృష్ణ, జి.రాజేందర్, గట్టు శ్రీనివాస్, సాయికిరణ్, పి.విశాల్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణానికి రూ.లక్ష 50 వేలు విరాళం

## • ఎమ్మెల్యే జీఎంఆర్



**జిన్నారం/ పటాన్ చెరు జూన్ 25 (నినాదం న్యూస్):** దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని.. నూతన దేవాలయ నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందించడంతోపాటు పురాతన ఆలయాలను జీర్ణోద్ధరణ చేస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఈఎస్ఐ ఆసుపత్రి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయం నిర్మాణానికి బుధవారం సాయంత్రం పటాన్ చెరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆలయ కమిటీ ప్రతినిధులకు.. ఎమ్మెల్యే జీఎంఆర్ ఒక లక్ష 50 వేల రూపాయల సొంత నిధులను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం, పట్టణం, డివిజన్ పరిధిలో సొంత నిధులతో ఆలయాలు నిర్మించడంతోపాటు.. ప్రతి ఒక్కరిలో పరమత సహనం పెంపొందించేలా మసీదులు, ఆశిరాఖానాలు, చర్చిలు నిర్మించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులోనూ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నగేష్ యాదవ్, ఆలయ కమిటీ ప్రతినిధి భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


यूनियन बैंक Union Bank of India

## మీర్‌బాగ్ కాలనీ బ్రాంచ్ (SOL ID: 13831) - మహబూబ్‌నగర్ రీజియన్,

ఫోన్: 9704127198; ఇ-మెయిల్: ubin0813834@unionbankofindia.bank.

Ref: 13831/SARFAESIA/Possession Notice/592745568/2025-26 Date: 25.06.2025

స్వాధీనతా ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మీర్‌బాగ్ కాలనీ బ్రాంచ్ (SOL ID: 13831)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు తేది: 04.03.2025** ప్రకారము రుణగ్రహీత/లు, **రుణగ్రహీత/దరఖాస్తుదారు: మెస్సర్స్ శ్రీ శ్రీనివాస రైస్ ఇండస్ట్రీస్ ప్రతినిధిగా భాగస్వాములు/నిర్వహణ భాగస్వామి: నిర్వహణ భాగస్వామి: శ్రీ రాపర్తి మణికంఠ గౌడ్ తండ్రి రాపర్తి సత్యనారాయణ గౌడ్, భాగస్వామి: శ్రీ తండు శ్రీనివాసులు తండ్రి తండు లచ్చయ్య, హామీదారు: శ్రీమతి/శ్రీ రాపర్తి రమణ భర్త రాపర్తి లక్ష్మీనారాయణ గౌడ్, చిరునామా-1:** డోర్ నెం. 14-2-24, సర్వే నెం. 609/ఆర్‌యు & 609/ఎల్‌యు, హనుమన్ నగర్ టెంపుల్ (ఓల్డ్ సిటీ), మామిళ్ళగూడెం (గ్రా॥), నల్గొండ మం॥ & జిల్లా, తెలంగాణ-508001, **చిరునామా-2:** ఇం.నెం. 1-4-242/132/1, బాలాజీ నగర్, న్యూ బస్టాండ్ దగ్గర, బైపాస్ రోడ్, సూర్యాపేట, తెలంగాణ-508213, **చిరునామా-3:** ఇం.నెం. 5-96, నకిరేకల్ మం॥, చందుపట్ల, నల్గొండ, తెలంగాణ-508211, మొబైల్: 9502143404, ఇ-మెయిల్ ఐడి: srisrinivasariceindustries956 @gmail.com; **నిర్వహణ భాగస్వామి: శ్రీ రాపర్తి మణికంఠ గౌడ్ తండ్రి రాపర్తి సత్యనారాయణ గౌడ్, చిరునామా-1:** డోర్ నెం. 14-2-24, సర్వే నెం. 609/ఆర్‌యు & 609/ఎల్‌యు, హనుమన్ నగర్ టెంపుల్ (ఓల్డ్ సిటీ), మామిళ్ళగూడెం (గ్రా॥), నల్గొండ మం॥ & జిల్లా, తెలంగాణ-508001, **చిరునామా-2:** ఇం.నెం. 1-4-242/132/1, బాలాజీ నగర్, న్యూ బస్టాండ్ దగ్గర, బైపాస్ రోడ్, సూర్యాపేట, తెలంగాణ- 508213, మొబైల్: 9502143404, ఇ-మెయిల్ ఐడి: srisrinivasariceindus-tries956@gmail.com; **భాగస్వామి: శ్రీ తండు శ్రీనివాసులు తండ్రి తండు లచ్చయ్య, చిరునామా-1:** డోర్ నెం. 14-2-24, సర్వే నెం. 609/ఆర్‌యు & 609/ఎల్‌యు, హనుమన్ నగర్ టెంపుల్ (ఓల్డ్ సిటీ), మామిళ్ళగూడెం (గ్రా॥), నల్గొండ మం॥ & జిల్లా, తెలంగాణ-508001, **చిరునామా-2:** ఇం.నెం. 5-96, నకిరేకల్ మం॥, చందుపట్ల, నల్గొండ, తెలంగాణ-508211, మొబైల్: 9848993563, ఇ-మెయిల్ ఐడి: srisrinivasariceindustries956@gmail.com; **హామీదారు: శ్రీమతి/శ్రీ రాపర్తి రమణ భర్త రాపర్తి సత్యనారాయణ గౌడ్, చిరునామా-1:** డోర్ నెం. 14-2-24, సర్వే నెం. 609/ఆర్‌యు & 609/ఎల్‌యు, హనుమన్ నగర్ టెంపుల్ (ఓల్డ్ సిటీ), మామిళ్ళగూడెం (గ్రా॥), నల్గొండ మం॥ & జిల్లా, తెలంగాణ-508001, **చిరునామా-2:** ఇం.నెం. 1-4-242/132/1, బాలాజీ నగర్, న్యూ బస్టాండ్ దగ్గర, బైపాస్ రోడ్, సూర్యాపేట, తెలంగాణ-508213, మొబైల్: 9963254353, ఇ-మెయిల్ ఐడి: srisrinivasariceindustries956 @gmail.com వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 3,43,93,631/- (రూపాయలు మూడు కోట్ల నలభై మూడు లక్షల తొంభై మూడు వేల ఆరు వందల ముప్పై ఒక్కటి మాత్రమే) + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలు** సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **25 జూన్, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మీర్‌బాగ్ కాలనీ బ్రాంచ్ (SOL ID-13831)** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 3,43,93,631/- (రూపాయలు మూడు కోట్ల నలభై మూడు లక్షల తొంభై మూడు వేల ఆరు వందల ముప్పై ఒక్కటి మాత్రమే) + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర ఛార్జీల క్రింద వర్తించును.**

రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**సెక్యూరిటీ: ప్రాథమిక సెక్యూరిటీ: స్టాక్/బుక్ డెట్స్ & ప్లాంట్ మెషినరీ హైపోథికేషన్: తెలంగాణ-508001, నల్గొండ మం॥ & జిల్లా, మామిళ్లగూడెం (గ్రా॥), హనుమాన్ నగర్ టెంపుల్ (ఓల్డ్ సిటీ), సర్వే నెం. 609/ఆర్‌యు & 609/ఎల్‌యు, డోర్ నెం. 14-2-24 వద్ద మెస్సర్స్ శ్రీ శ్రీనివాస రైస్ ఇండస్ట్రీస్ (సిఐఎఫ్ ఐడి: 901250258) కు ప్రాథమిక భద్రతగా హైపోథికేషన్ చేయబడిన క్రింది ప్లాంట్ & మెషినరీ / పరికరాలు / యుటిలిటీలు మరియు పైన పేర్కొన్న ప్లాంట్ & మెషినరీ యొక్క వివరాలు దిగువ పేర్కొనబడినవి.**

**P&M/ పరికరాలు / యుటిలిటీల వివరణ:** 1. Clarity Colour Sorter 320 channels, 40 MT Silo (2 Sets) &8 inch Bucket Elevator (2 Sets), 2. Fully Electronic Lorry Weigh Bridge, 3. 32 MT Drier Plant (Raw) & Furnace, 4. Automatic Loading Machine, 5. Stone Separator, 6. Blower 7.5 HP, 7. Husk Fan, 8. Separator VFD Pannel-CE, 9. VFD Pannel Sensor for RPS 20-CE, 10. Rice Whiteners, 11. Blower 15 HP, 12. Whiteners, 13. Blower 12.5 HP, 14. Silky Polisher, 15. Blower 10 HP, 16. Length Grader, 17. Sifter 125, 18. Grain Discharger 28 Ft, 19. 10" Grain Discharger, 20. Motors 30 HP, 21. Motors 40 HP, 22. Motors 60 HP.

తేది: 25.06.2025
ప్రదేశం: నల్గొండ

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మీర్‌బాగ్ కాలనీ బ్రాంచ్ (SOL ID: 13831),



SMFG Grihashakti Nayi Asha, Naya Vishwas.

## SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం : 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051.
రిజిస్టర్డ్ కార్యాలయం: కమ్మెర్‌జోన్ ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం. 111, మౌంట్ పూనమల్లే రోడ్, పోరూర్, చెన్నై-600116, టిఎన్

డిమాండ్ నోటీస్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 ("యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") లోని నిబంధనల క్రింద.

ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇకమీదట SMHFC గా రెఫర్ చేయబడును) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు)ను జారీచేసినారు. దిగువ సంతకందారు రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)ను ఉద్దేశ్యపూర్వకంగా అందుకోనట్లు భావించినారు అందువలన నోటీసును రూల్స్ ప్రకారం అతికించబడింది మరియు ప్రచురణ ద్వారా అందజేయబడింది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు దిగువ తెలుపబడినవి.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలుగా సందర్భాన్ని బట్టి ఆస్తి హోల్డర్ల పేరు | సెక్యూర్డ్ ఆస్తులు/ తనఖాపెట్టిన ఆస్తి వివరణ | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | LAN : 605639211708646<br>1. తాటిపల్లి ఉదయ్ కుమార్<br>2. తాటిపల్లి మాధురి<br>3. ఉదయ్ కుమార్ వాటర్ ప్లాంట్<br>ప్రతినిధిగా ప్రొప్రైటర్ తాటిపల్లి ఉదయ్ కుమార్<br>చిరునామా: తండ్రి తాటిపల్లి కృష్ణ మూర్తి, ఇ.నెం. 41-1-75, రామ టెంపుల్ స్ట్రీట్, బొల్లికుంట, వరంగల్ అర్బన్, బొడ్రాయ్ దగ్గర, తెలంగాణ-506005 | జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వరంగల్ ఫోర్ట్ అధికార పరిధిలో రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి క్రింద వరంగల్ జిల్లా, ఖిలా-వరంగల్ మండలం, బొల్లికుంట గ్రామం వద్ద 726.00 చ.గ.లు లేదా 607.02 చ.మీ.లుతో 470/హెచ్/3/1తో ఓపెన్ ప్లాట్ యావదాస్తి. సదరు ప్లాట్‌లో ఎటువంటి నిర్మాణములు లేదా గృహము లేదు. సరిహద్దులు: తూర్పు: 06'-00" వెడల్పు దారి, పడమర: తాటిపల్లి సురేష్ కుమార్ భూమి, ఉత్తరం: దేవుపల్లి విజయ భూమి, దక్షిణం: 60'-00" వెడల్పు రోడ్డు. | 12.06.2025<br>తేది: 11.06.2025 నాటికి రూ. 12,96,281.56 (రూపాయలు పన్నెండు లక్షల తొంభై ఆరు వేల రెండు వందల ఎనభై ఒకటి మరియు పైసలు యాభై ఆరు మాత్రమే)<br>ఎన్‌పిఎ తేది: 05.06.2025 |
| 2 | LAN : 606107210175348<br>1. అలుముల్ల రాజి రెడ్డి<br>2. అలుముల్ల కవిత శ్రీ<br>3. శ్రావణి కిరణ అండ్ బేకరీ<br>ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్ అలుముల్ల రాజి రెడ్డి<br>చిరునామా: తండ్రి అలుముల్ల కేశవ రెడ్డి, డి.నెం. 5-25, ప్లాట్ నెం: 84, ఎన్‌టిఆర్ నగర్, సూరారం కాలనీ, కుత్బుల్లాపూర్, ఓం చౌక్ దగ్గర, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ-500055. | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, జిహెచ్‌ఎంసి పరిధి క్రింద కుత్బుల్లాపూర్ మండలం మరియు సర్కిల్, సూరారం గ్రామం, సూరారం కాలనీ, బ్లాక్ నెం. 5, సర్వే నెం. 107లో 142.0 చ.గ.లు లేదా తత్సమానమైన 118.8 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో 150 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ప్లాట్ నెం. 84 (పాత నెం. 474)లో నెం. 05-025తో గల గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రామాలయం గుడికి చెందిన భూమి, దక్షిణం: 20'-00" వెడల్పు రోడ్డు, తూర్పు: ఇ.నెం. 5-24తో రామరాజు, పడమర: 20'-00" వెడల్పు రోడ్డు. | 12.06.2025<br>తేది: 11.06.2025 నాటికి రూ. 20,45,846.35 (రూపాయలు ఇరవై లక్షల నలభై ఐదు వేల ఎనిమిది వందల నలభై ఆరు మరియు పైసలు ముప్పై ఐదు మాత్రమే)<br>ఎన్‌పిఎ తేది: 05.06.2025 |
| 3 | LAN : 606139211165952<br>1. నరేంద్ర బాబు గొల్ల<br>2. గొల్ల జయశ్రీ<br>3. శ్రీ వెంకటేశ్వర జనరల్ స్టోర్స్<br>ప్రతినిధిగా ప్రొప్రైటర్ శ్రీ గొల్ల నరేంద్ర బాబు<br>చిరునామా : తండ్రి గొల్ల చెంచురామయ్య, ఇ.నెం. 3-5-154/2, ఎఫ్ నెం. ఆర్ నెం. 5ఎన్, కృష్ణా నగర్, మౌలాలీ, వేణుగోపాలస్వామి గుడి దగ్గర, హైదరాబాద్, తెలంగాణ-500040. మరియు ఇ.నెం. 6-9-21, జైన్ టెంపుల్ వీధి, గంగమ్మపేట, తెనాలి, గుంటూరు, ఎపి-522201. | తెలంగాణ రాష్ట్రం (పూర్వపు కాప్రా మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా) (వార్డు నెం. 03, బ్లాక్ నెం. 5) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, ఉప్పల్ మండలం, జిహెచ్‌ఎంసి కాప్రా సర్కిల్ పరిధిలో మల్లాపూర్, కృష్ణానగర్ వద్ద సర్వే నెం.లు 22, 23, 7, 8 & 9లలో మొత్తం 1000.00 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 40, 41 & 42లలో 25 చ.గ.లు లేదా తత్సమానమైన 20.9 చ.మీ.ల విస్తీర్ణముతో (కామన్ ఏరియా కలుపుకొని) అవిభాజ్యవాటాగాగల భూమితో కామన్ ఏరియా కలుపుకొని 789.9 చ.అ.ల సూపర్ బిల్టప్ ఏరియాతో నిర్మించిన "సాయి మెహర్ రెసిడెన్సీ" లోని 1వ అంతస్తులో డోర్ నెం. 3-5-102/107 (పిటిఐఎన్ నెం. 1010305990) తో రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. 107 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్యాసేజ్, దక్షిణం: ఖాళీ ప్రదేశము మరియు రోడ్డు, తూర్పు: ప్యాసేజ్, పడమర: మెట్లు. | 12.06.2025<br>తేది: 11.06.2025 నాటికి రూ. 25,84,401.42 (రూపాయలు ఇరవై ఐదు లక్షల ఎనభై నాలుగు వేల నాలుగు వందల ఒకటి మరియు పైసలు నలభై రెండు మాత్రమే)<br>ఎన్‌పిఎ తేది: 05.06.2025 |
| 4 | LAN : 606107510337362<br>1. సయ్యద్ అబ్రార్<br>2. సయ్యద్ యూసుఫ్, 3. అర్షియా బేగం<br>4. వింటేజ్, ప్రతినిధిగా ప్రొప్రైటర్ సయ్యద్ అబ్రార్<br>చిరునామా: భర్త సయ్యద్ యూసుఫ్, 17-4-44, 2వ పోర్షన్, యాకుత్‌పురా, దబీర్‌పుర, పత్తర్‌కమాన్, హైదరాబాద్, తెలంగాణ-500023. మరియు వింటేజ్, 11-3-607/1, హబీబ్‌నగర్, మల్లేపల్లి, నాంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి, హైదరాబాద్, తెలంగాణ-500001. | రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ రెవెన్యూ మండలం మరియు ఔషాపూర్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం. 347లో 400 చ.గ.లు లేదా 04 334.46 చ.మీ.ల విస్తీర్ణము గల ఓపెన్ ప్లాట్ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 15' వెడల్పు రోడ్డు, దక్షిణం: బి. పాషా ప్లాట్, తూర్పు: నజీర్ భాయ్ ప్లాట్, పడమర: 20' వెడల్పు రోడ్డు. | 12.06.2025<br>తేది: 11.06.2025 నాటికి రూ. 15,55,427.70 (రూపాయలు పదిహేను లక్షల యాభై ఐదు వేల నాలుగు వందల ఇరవై ఏడు మరియు పైసలు డెబ్బై మాత్రమే)<br>ఎన్‌పిఎ తేది: 05.06.2025 |
| 5 | LAN : 606107210214025 & 606107510235613<br>1. అనితా ఆస్టిన్ జాక్విలిన్<br>2. జె. అవినాష్ జాషువా<br>చిరునామా: భర్త ఎం.జె ఆస్టెన్, ఫ్లాట్ నెం: 302, బుద్ధ నగర్, విధాత్రి హోమ్స్, పీర్జాదిగూడ, ఘట్‌కేసర్, బుద్ధపేట బస్ డిపో, హైదరాబాద్, తెలంగాణ-500092 మరియు డైరెక్టర్ జనరల్ ఆఫ్ విజిలెన్స్ (హైదరాబాద్ జోన్) సెంట్రల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్, సెంట్రల్ టాక్స్ హైదరాబాద్, తెలంగాణ-500016. | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ గ్రామం మరియు మున్సిపాలిటీ వద్ద సర్వే నెం. 45 నుండి 50లో 532 చ.గ.ల విస్తీర్ణములో ప్లాట్ నెం. 303 & 302 లపై 35 చ.గ.లు లేదా 29.26 చ.మీ.ల విస్తీర్ణం గల భూమి అవిభాజ్యవాటాతో పాటు 1165 చ.అ.ల సూపర్ బిల్టప్ ఏరియాతో (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్ కలుపుకొని) నిర్మించిన విధాత్రి హోమ్స్‌లోని 3వ అంతస్తులో ఫ్లాట్ నెం. 302 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 25' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం. 307 & 306, తూర్పు: ఫ్లాట్ నెం. 304, పడమర: ఫ్లాట్ నెం. 301. 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 302 సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశము, దక్షిణం: ఫ్లాట్ నెం. 301, తూర్పు: కారిడార్ & లిఫ్ట్, పడమర: ఖాళీ ప్రదేశము. | 12.06.2025<br>తేది: 11.06.2025 నాటికి రూ. 21,70,001.55 (రూపాయలు ఇరవై ఒకటి లక్షల డెబ్బై వేల ఒకటి మరియు పైసలు యాభై ఐదు మాత్రమే)<br>ఎన్‌పిఎ తేది: 05.06.2025 |

సదరు రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు అనుగుణంగా అందులో తెలిపిన డిమాండ్ చేసిన మొత్తాన్ని మరియు విడిపించుకునే తేదీ వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కోరబడుతున్నారు. రుణగ్రహీత(లు) SMHFC వారు సెక్యూర్డ్ క్రెడిటార్‌గా మరియు రుణగ్రహీత(లు)ల ద్వారా పొందిన రుణసదుపాయములకు సంబంధించి దీనిని సెక్యూర్డ్ రుణముగా వ్యవహరిస్తూ, రుణగ్రహీత(లు)ల ద్వారా తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు)గా ఉన్న స్థిరాస్తి/ఆస్తులపై వ్యతిరేకముగా చర్య తీసుకొనెదరు. ఒక వేళ నిర్ణీత సమయములోగా రుణగ్రహీత(లు) సదరు రుణములను పూర్తిగా చెల్లించుటలో విఫలమైనచో SMHFC సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొను హక్కు కలదు మరియు చట్టం అందులోని రూల్స్ క్రింద లభించు ఏదేని ఇతర విడిపించుకొను హక్కు ద్వారా మరియు చెల్లింపు చెల్లించుట ద్వారా లేదా అమ్మకం ద్వారా వాటిని బదిలీ చేయుటకు అనర్హులు. SMHFC అమ్మకం లేదా బదిలీ చేయు హక్కు అమలు చేసే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అటాచ్ మరియు/లేదా సీలు చేయుటకు అధికారం కలదు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత తనఖాపెట్టిన ఆస్తుల విలువ SMHFC వారికి చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి సరిపోకపోతే మిగిలిన బకాయిలను రాబట్టుకొనుటకు విడి చట్ట పరమైన చర్యలను ప్రారంభించుటకు SMHFCకు హక్కు కలదు. ఈ రెమిడి ఏదేని ఇతర చట్టం క్రింద SMHFCకి లభించు అన్ని ఇతర రెమిడిలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద రుణగ్రహీత(ల) అప్రమత్తతను ఆహ్వానించడమైనది. తదుపరిగా చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద SMHFC వారి ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా సెక్యూర్డ్ ఆస్తి(ల)లో ఏదేని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (other than in the ordinary course of business) ద్వారా బదిలీ చేయుటకు లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)తో వ్యవహరించుటకు లేదా డిస్పోజింగ్ నుండి రుణగ్రహీత(లు) అనర్హులు/నిషేధించబడినారు మరియు పై విషయాలను పాటించనట్లయితే సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హులు. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) కోరినట్లయితే వారు సాధారణ కార్యాలయ పనివేళలలో ఏదేని పనిదినమున దిగువ సంతకందారు నుండి వాటిని తీసుకోవచ్చును.

ప్రదేశం: వరంగల్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, తెలంగాణ
తేది: 12.06.2025


సం/- అధీకృత అధికారి,
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్


# రైతు ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

## • అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా

## • ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**జిన్నారం/ పటాన్‌చెరు, జూన్ 25 (నినాదం న్యూస్):** పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి రైతు ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని.. అర్హులైన ప్రతి రైతుకి రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగిందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని రైతులకు రైతు భరోసా నిధులు అందించడంలో కీలక పాత్ర పోషించిన పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా నిధులు విడుదలైన సందర్భంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని రైతులకు నిధులు విడుదల కాకపోవడంతో వెంటనే స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకుని వెళ్లి.. నిధులు విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. రైతు భరోసాతో పాటు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించేలా సంబంధిత శాఖ




అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ రైతాంగానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. రైతు భరోసా నిధులు విడుదల చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, మతిన్, మల్లేష్ యాదవ్, విఠల్ రెడ్డి, మాధవ రెడ్డి, బిక్షపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

### అప్రకటిత ఎమర్జెన్సీలో
# మన ప్రజాస్వామ్యం!

ఎమర్జెన్సీ చీకటి రోజులు పోయాయి. 50 ఏళ్ల క్రితం నాటి ఘటనలు తలచుకుంటూ నాటి ప్రధాని ఇందిరను దునుమాడుతున్నారు. అప్పటికీ ఇప్పటికీ పెద్దగా తేడా కనిపించడం లేదు. ఎమర్జీన్సీలో లేము అన్నదే కనిపిస్తుంది తప్ప..ప్రజలు అప్రకటిత ఎమర్జెన్సీలో కాలం గడుపుతున్నారు. ప్రస్తుత పాలకుల్లో ఇది బాగా కనిపిస్తోంది. పార్లమెంటులో సమస్యలపై చర్చ ఉండదు. వారు తీసుకున్న నిర్ణయాలే అమలవుతాయి. ఇష్టానుసారం ఎన్‌కౌంటర్లతో నక్సల్స్‌ను తుదముట్టించే నిరంకుశ విధానం నడుస్తోంది. అర్బన్ నక్సల్స్ పేరుతో మేధావులు గళమెత్తకుండా చేస్తున్నారు. విమర్శలను తట్టుకునే స్థితిలో నేటి పాలకులు లేరు. విపక్షాలు కూడా అధికారమే పరమావధిగా ఎత్తులు వేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఇదో గేమ్. ధరలు తగ్గించాలని అడగవద్దు, ఉద్యోగాలు కావాలని రోడ్డెక్కవద్దు. చదువులు కావాలని కోరుకోవద్దు. మంచి ఆరోగ్యం కావాలని డిమాండ్ చేయవద్దు. జిఎస్టీ వాతలు తగ్గించాలని ఎలుగెత్తకూడదు. వారి దయా దాక్షిణ్యాల మేరకు బతకాల్సిన దుస్థితిలో భారత ప్రజాస్వామ్యం నడుస్తుందని గుర్తించాలి. పాలకులు మాత్రమే మంచి జీవితం గడుపుతున్నారు. విమానాల్లో తిరుగుతున్నారు. ప్రజలు మాత్రం నేటికీ అర్థాకలి, నిరుద్యోగం తదితర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఎమర్జెన్సీని నిందిస్తూ మనం సాధించిన ప్రగతి ఏమిటో నేతలు చర్చించాలి. నేటికీ అధికార పక్షం, విపక్షం తమకు తోచిన విధంగా నిరంకుశ విధానాలే అవలంబిస్తున్నాయి తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. అందుకే ప్రస్తుతం దేశంలో కొత్తగా చీకటి రోజులు తాండవిస్తున్నాయి. నేతలు తమ నిరంకుశ విధానాలతోనే నేటికీ రాజ్యమేలుతున్నారు. పేరుకే ప్రజాస్వామ్యంగా మనమంతా ఘనంగా చెప్పుకుంటున్నా.. స్వేచ్ఛగా బతికే పరిస్థితి లేదు. స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితులు లేవు. ప్రభుత్వాలను విమర్శించే అవకాశం ఉండడం లేదు. ప్రభుత్వాలను విమర్శించే వేదిక లేకుండా పోయింది. పత్రికలు బాకాలుగా మారాయి. ప్రజా ఉద్యమాలను అణచివేయడంలో ఇందిరను మించిపోయారు. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ వల్ల కేవల రాజకీయ నాయకులే జైలుకు వెళ్లారు. ఇది తప్పే. ఎమర్జెన్సీ చీకటి రోజులను నిందించాల్సిందే. కేవలం తన పదవిని కాపాడుకునేందుకు ఇందిర ఎమర్జెన్సీ అస్త్రాన్ని ఉపయోగించింది. అయితే ఆనాడు మనమంతా గుర్తించని మరోకోణం కూడా ఒకటి ఉంది. ఎమర్జెన్సీలో వ్యవస్థలన్నీ పక్కాగా నడిచాయి. గ్రామస్థాయిలో కూడా ఆఫీసులు సమయానికి నడిచాయి. ఉద్యోగులు సక్రమంగా పనిచేశారు. లంచం పుచ్చుకోవాలంటేనే వణికిపోయారు. కల్తీల బెడద తొలగింది. నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉన్నాయి. బ్లాక్ మార్కెటీర్ల భరతం పట్టారు. వేళకు బస్సులు, ట్రైన్‌లు నడిచాయి. ఇన్ని మంచి పనులు జరిగినా ఇవన్నీ ఎప్పుడూ ప్రచారంలోకి రాలేదు. ఎందుకంటే ప్రచారకర్తలు రాజకీయ నాయకులే కనుక వీటి గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. ఈనాడు అలాంటి పరిస్థితి ఎందకు లేదో ప్రజలు చర్చించాలి. అందుకే ఆనాటి ఎమర్జెన్సీని తలదన్నేలా నేటి పాలకులు తమ విధానాలను కొనసాగిస్తున్నారు. యాభై సంవత్సరాల క్రితం 1975లో అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 21 నెలల పాటు దేశంలో అత్యాయికస్థితిని విధించారు. తనను వ్యతిరేకించిన నేతలను జైళ్లల్లో తోసారు. అడగడానికి వీలు లేకుండా చేశారు. ఇదంతా కేవలం పదవిని కాపాడుకునే ప్రయత్నం తప్ప మరోటి కాదు. నిజంగానే ఇందిర తీసుకున్న ఈ నిరంకుశ నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమించి జనతా పార్టీకి అంకురార్పణ చేశారు.ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి మహామహులంతా ఒక్కటిగా చేరి జనతా పార్టీగా అధికారం చేపట్టారు. మంచి నిర్ణయాలు తీసుకున్నారు. కానీ అది ఎంతో కాలం నిలవలేదు. ప్రధాని పదవికి పోటీ పడిన వారంతా జనతాపార్టీని విచ్ఛిన్నం చేశారు. ఇలా జనతా సమయం లోనూ, తరవాత ఎన్టీఆర్ హయాంలోనూ ఇలాగే జరిరగింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్‌ను స్థాపించి,దానిని అధికారంలోకి తీసుకుని వచ్చేందుకు ప్రయత్నించినా, అదికూడా ఎక్కువ కాలం నిలవలేదు. మనదేశంలో ప్రజాస్వామ్యం వల్ల రాజకీయ నేతలు బాగుపడ్డారే తప్ప ప్రజ లు బాగుపడలేదని 78 స్వాతంత్ర్యం వల్ల తెలిసింది. కొన్ని కుటుంబాలే బాగుప డుతున్నాయి. ప్రతి ఎన్నికల్లో నూ ప్రజలు ఓడిపోతున్నారు. రాజకీయ నాయకులు గెలు స్తున్నారు. నిరంకుశం పైకి కనపించకుండా అప్రకటిత ఎమర్జెన్సీ విధానాలు కొనసా గిస్తున్నారు. ప్రధానంగా వారసత్వ రాజకీయాలదే పెత్తనంగా మారింది. మళ్లీమళ్లీ తామే గెలవాలన్న కుటిల వ్యూహంతో చేస్తున్న విన్యాసాలు, పథకాలు, ప్రయత్నాలు దేశాన్ని పురోగమించడానికి అడ్డుపడుతున్నాయి. భారతదేశం బ్రిటిష్ వలస పాలన సంకెళ్లను తెంచుకున్న తర్వాత, మన ప్రజాస్వామ్యానికి ఎమర్జెన్సీ రూపంలో తీవ్రమైన ముప్పు ఎదురైందన్నది ముమ్మాటికీ నిజం. అంతకు ముందు అంటే బ్రిటిషర్ల కన్నా ముందు కూడా మొఘలులు, ఖల్జీలు, నిజాంలు ఇలా ఎందరో దేశాన్ని పాలించి భారత దేశాన్ని దోచుకున్నారు. బ్రిటిషర్లు కూడా దోచుకున్నారు. వీరంతా నిరంకుశంగానే దోచుకున్నారు. ఆ తరవాత స్వాతంత్రం ఉద్యమం జరిగి, దేశం ముక్కలుగా విభజిం చబడిన తరవాత దోపిడీ కొత్త రూపంలో ప్రవేశించింది. ఆనాడు రాజులు రాజ్యమేలితే ఇప్పుడు కుటుంబాలు రాజ్యమేలుతున్నాయి. నెహ్రూ వారసత్వం ఇంకా కొనసాగుతూనే ఉంది. రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని కాంగ్రెస్ నేతలు నిత్యం స్మరిస్తూనే ఉంటారు. వందలాది ప్రతిపక్ష నేతలను, వేలమంది కార్యకర్తలను కారాగారాల్లో నిర్బం ధించింది. పౌరహక్కులకు, ప్రాథమిక హక్కులకు ఎమర్జెన్సీ పాతరేసింది. భావప్రకటన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని హరించివేసింది. శాంతియుతంగా నిరసనలు తెలియ జేయడానికి కూడా ఎక్కడా ఎవరూ గుమిగూడడానికి వీల్లేకుండా చేసింది. పత్రికా స్వేచ్ఛకు సంకెళు వేసింది. సెన్సార్‌షిప్ విధించింది. ఆఖరుకు న్యాయవ్యవస్థ స్వతంత్ర తకు కూడా క్లళెం వేయడానికి ప్రయత్నించింది. ఎమర్జెన్సీ ప్రకటించి ఇవన్నీ చేసిన ఇందిరనే మళ్లీ ప్రజలు ఎన్నుకున్నారు. ఆమె తనయుడినే మళ్లీ ప్రధానిగా ఎన్నుకున్నారు. ఇప్పుడు ఆయన తనయుడు రాహుల్ ప్రధాని కావాలంటూ కోసం శపథం తీసుకున్నారు. ప్రజలకు విద్య, వైద్యం అందించకుండా, కనీస వసతులు కల్పించకుండా చేస్తున్న పాలన కారణంగా ప్రజలు చైతన్యం కావడం లేదు. ఓటు బ్యాంక్ రాజకీయాల్లో ప్రజలు ఓడిపోతున్నారు. ప్రజాస్వామ్యం ముసుగులో నిరంకుశ నేతలు రాజ్యమేలు తున్నారు. యాభై సంవత్సరాల క్రితం మన ప్రజాస్వామ్య వ్యవస్థ పునాదులను కదిలించిన అత్యయిక స్థితి నేటి తరానికి చరిత్ర. దీనిగురించి తెలుసుకోవాల్సిందే. నేడు జరుగుతున్న పాలనా తీరును కూడా చర్చించాలి. నిజానికి ఆనాడు జనతా పార్టీ విజయం అత్యయిక స్థితికి ముగింపు పలికింది. ప్రజాస్వామ్య విలువలు గెలిచాయి. ఆ చీకటి కాలం నుంచి మనం నేర్చుకున్న పాఠాలను భారతదేశ ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలి. ఇది రాజకీయ నాయకుల వల్ల కాదని తేలిపోయింది. ప్రజాస్వామ్య సూత్రాలను కాపాడ టానికి, పౌర స్వేచ్ఛను రక్షించడానికి, అధికార సమతౌల్యం ఉండేలా పటిష్ఠమైన వ్యవస్థ మనగలగడానికి ప్రజలు గట్టిగా నిలబడాలి. అప్పుడే మనమంతా స్వేచ్ఛగా బతకగలం. పాలకులు కూడా ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేయగలరు. ఎమర్జీన్సీని వ్యతిరేకిస్తూనే, రాజకీయ నేతల అప్రకటిత ఎమెర్జెన్సీ కార్యక్రమాలను నిదీయాలి. అప్పుడే దేశానికి మంచిరోజులు వస్తాయని గుర్తించాలి.

## ఎమర్జెన్సీ బాధలు అనుభవాలపై పుస్తకం
### ఎక్స్ వేదికగా వెల్లడించిన ప్రధాని మోడీ



దేశంలో ఎమర్జెన్సీ విధించి జూన్ 25తో 50 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఆనాడు ఎదురైన పరిస్థితులు, ఇబ్బందులపై 'ది ఎమర్జెన్సీ డైరీస్' పేరుతో ప్రత్యేక పుస్తకాన్ని తీసుకొస్తున్నట్లు ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ ద్వారా మోడీ వెల్లడించారు. అత్యవసర పరిస్థితి అమల్లో ఉన్నప్పుడు తాను ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా ఉన్నట్లు తెలిపారు. ఆ సమయంలో తన ప్రయాణం ఎలా సాగిందో డైరీలో ఉందని చెప్పుకొచ్చారు. ఎమర్జెన్సీ కాలంలో చాలామందికి అనుభవాలు ఉన్నాయని.. ఎన్నో కుటుంబాలు బాధపడ్డాయని గుర్తుచేశారు. ఆనాటి పరిస్థితుల్ని యువతకు అవగాహన కల్పించాలని కోరారు. చీకటి రోజులను సోషల్ మీడియా ద్వారా పంచుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశ చరిత్రలో 1975 నుంచి 1977 వరకు చీకటి రోజులుగా మోడీ అభివర్ణించారు. ఆనాటి పరిస్థితులపై మోడీ తొలి రాజకీయ జీవితంపై బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ 'ది ఎమర్జెన్సీ డైరీస్-ఇయర్స్ దట్ ఫోర్జ్డ్ ఎ లీడర్' పేరుతో కొత్త పుస్తకాన్ని ఆవిష్కరించింది. మోడీ వ్యక్తిగత జీవితం..రాజకీయ ప్రస్థానం..రాజకీయ నిరంకుశత్వాన్ని ప్రతిఘటించడం లో.. ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో మోడీ పాత్ర ఏంటన్న విషయాలు ఈ పుస్తకంలో పొందిపరిచారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయంలో ఎమర్జెన్సీని ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా మోడీ ఎలా ఎదుర్కొన్నారో.. వాటి గురించి వివరణాత్మకంగా పుస్తకంలో ఉన్నాయని బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ వెల్లడించింది. ఇక మోడీతో సన్నిహితంగా మెలిగిన వ్యక్తుల అభిప్రాయాలను కూడా ఇందులో పొందిపరిచారు. దేశంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తి గురించి ఇలా పుస్తకం ముద్రించడం మొదటి ప్రయత్నంగా పేర్కొంది.

## స్వతంత్ర భారత చరిత్రలో
# ఎమర్జెన్సీ చీకటి అధ్యాయం

**అప్పటి కాంగ్రెస్ అధికార దాహానికి నిదర్శనం- జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**



**అమరావతి, (నినాదం న్యూస్) :** 1975 జూన్ 25న విధించిన ఎమర్జెన్సీ స్వతంత్ర భారతదేశ చరిత్రలో అత్యంత చీకటి అధ్యాయాలలో ఒకటని.. ఇది కేవలం ఒక రాజకీయ సంఘటన కాదు.. ఇది రాజ్యాంగానికి ప్రత్యక్ష ద్రోహమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం.. అప్పటి కాంగ్రెస్ నాయకత్వం అధికార దాహానికి చిహ్నామని అన్నారు. పత్రికలను అణచివేశారని, ప్రతిపక్షాల గొంతు నొక్కివేశారని, ప్రాథమిక హక్కులను నిలిపివేశారని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్, అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్.కె.అద్వానీ, జార్జ్ ఫెర్నాండెజ్, మొరార్జీ దేశాయ్ వంటి గొప్ప నాయకులు అనేక మంది ప్రజాస్వామ్య రక్షణ కోసం నిలబడి జైలు పాలయ్యా రని పవన్ కల్యాణ అన్నారు. ఈ రాజ్యాంగ ద్రోహానికి 50 సంవ త్సరాలు పూర్తయిన సందర్భంగా నియంతృత్వానికి వ్యతిరేకంగా నిర్భయంగా నిలబడి మన ప్రజాస్వామ్య గౌరవాన్ని నిలబెట్టిన వారి త్యాగాలను గుర్తు చేసుకోవడానికి 'సంవిధాన్ హత్య దివస్'ను పాటిస్తామని అన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా నిలబడిన నాయ కుడు చేసిన త్యాగాలను, వారి గొంతులను అణచివేసిన లక్షలాది మంది వేదనను గుర్తుచేసుకుం దామన్నారు. నేటికీ, రాజకీయాల పేరుతో మన రాజ్యాంగాన్ని రాజీ చేసే ఏ ప్రయత్నానికైనా దూరంగా ఉండాలని పవన్ కల్యాణ్ అన్నారు. యాభై సంవత్సరాల క్రితం 1975లో అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 21 నెలల పాటు దేశంలో అత్యాయికస్థితిని విధించారు. ఆమె తీసుకున్న ఈ నిరంకుశ నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళనలు రేకెత్తించింది. భారతదేశం వలస పాలన సంకెళ్లను తెంచుకున్న తర్వాత, మన ప్రజాస్వామ్యానికి ఎమర్జెన్సీ రూపంలో తీవ్రమైన ముప్పు ఎదురైంది. రాజకీయ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలందరి జీవితాలలో అది చేదు సమయం. ప్రతిపక్ష నాయకులను అణచివేయడమే లక్ష్యంగా ఇందిరాగాంధీ యంత్రాంగం పనిచేసింది. వందలాది ప్రతిపక్ష నేతలను, వేల మంది కార్యకర్తలను కారాగారాల్లో నిర్బంధించింది. పౌరహక్కులకు, ప్రాథమిక హక్కులకు పాతరేసింది. భావప్రకటన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని హరించివేసింది. శాంతియుతంగా నిరసనలు తెలియజేయడానికి కూడా ఎక్కడా ఎవరూ గుమిగూడడానికి వీల్లేకుండా చేసింది. పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేసింది. సెన్సార్‌షిప్ విధించింది. ఆఖరుకు న్యాయవ్యవస్థ స్వతంత్రతకు కూడా క్లళెం వేయడానికి ప్రయత్నించింది. చెప్పినట్లు నడచుకునే న్యాయమూర్తులను, సీనియారిటీని కాదని ఎంచుకుంది. ఇవన్నీ మునుపెన్నడూ లేని నిరంకుశ చర్యలు. ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా పరిణమించే ఒక ప్రమాదకర ధోరణికి ఇందిరాగాంధీ మార్గం వేశారని గుర్తు చేశారు.

## ఇరాన్ న్యూక్లియర్ వ్యవస్థను దెబ్బతీసాం

**కావాలనే కొందరు దీనిని తక్కువ చేసే యత్నం - అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెల్లడి**




వాషింగ్టన్:ఇరాన్‌పై జరిగిన అమెరికా వైమానిక దాడులు ఆ దేశ న్యూక్లియర్ సౌకర్యాలను పూర్తిగా ధ్వంసం చేశాయని డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నారు. కానీ పలు మీడియా నివేదికల నేపథ్యంలో ఇరాన్.. న్యూక్లియర్ కార్యక్రమాన్ని కొన్ని నెలలు మాత్రమే వాయిదా వేశాయని చెబుతున్నాయి. ఈ నివేదికలను ట్రంప్ నకిలీ వార్తలని తోసిపుచ్చారు. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఎ÷-లాట్‌ఫామ్‌లో ఒక పోస్ట్‌లో ఇలా పేర్కొన్నారు. ఈ వార్తలు ప్రచురించే సీఎన్ఎన్, న్యూయార్క్ టైమ్స్‌లు కలిసి ఈ చారిత్రక విజయవంతమైన సైనిక దాడిని చిన్నబుచ్చే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఇరాన్‌లోని న్యూక్లియర్ సౌకర్యాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ మీడియా సంస్థలు ప్రజల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నాయని ట్రంప్ తెలిపారు. వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ కూడా ఈ నివేదికలను పూర్తిగా తప్పు అని తిరస్కరించారు. ఈ నివేదికలు ట్రంప్‌ను అవమానించేందుకు చేసిన ప్రయత్నమని ఆమె అన్నారు. 14 లక్షల కిలోల బాంబులను ఖచ్చితంగా లక్ష్యంపై వేస్తే ఏమవుతుందో అందరికీ తెలుసని అన్నారు. డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (ఆఎం) నివేదిక ప్రకారం, జూన్ 22న అమెరికా ఇరాన్‌లోని మూడు న్యూక్లియర్ కేంద్రాలైన ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌లపై దాడులు జరిపింది. అయితే ఈ దాడుల్లో ఇరాన్ న్యూక్లియర్ ప్రధాన భాగాలను ధ్వంసం కాలేదని , కేవలం కొన్ని నెలల తర్వాత వాయిదా వేశారని ఈ నివేదిక చెబుతోంది. ఈ సౌకర్యాలకు నష్టం జరిగినప్పటికీ, ఇరాన్ న్యూక్లియర్ మౌలిక సౌకర్యాలు చాలా వరకు సురక్షితంగా ఉన్నాయని తెలుస్తోంది. ఈ షయంపై సమాచారం ఇచ్చిన ఇద్దరు వ్యక్తులు, గుర్తింపు వెల్లడించకుండా, ఈ దాడులు ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్ సౌకర్యాలకు నష్టం కలిగించినప్పటికీ, వాటిని పూర్తిగా ధ్వంసం చేయలేకపోయాయని చెప్పారు. ఇరాన్‌లోని అత్యంత సుసంపన్నమైన యురేనియం కొన్ని స్థలాల నుంచి దాడులకు ముందే తరలించబడి సురక్షితంగా ఉందని, సెంట్రిఫ్యూజ్‌లు కూడా చాలా వరకు సురక్షితంగా ఉన్నాయని వారు తెలిపారు. ఫోర్డోలోని లోతైన భూగర్భ యురేనియం శుద్ధి కర్మాగారం వద్ద ప్రవేశ ద్వారం కూలిపోయింది. మౌలిక సౌకర్యాలకు నష్టం జరిగింది. అయితే, భూగర్భంలోని ప్రధాన నిర్మాణాలు ధ్వంసం కాలేదని ఒక వ్యక్తి తెలిపారు. గతంలో జరిగిన అంచనాలు కూడా ఈ ఫలితాన్ని హెచ్చరించాయని ఆ వ్యక్తి చెప్పారు. ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఈ దాడులు పూర్తి విజయవంతమయ్యాయని చెప్పినప్పటికీ, డిఐఏ నివేదిక వారి వాదనలను ఖండిస్తోంది. ఈ దాడులు ఇరాన్ న్యూక్లియర్ కార్యక్రమాన్ని గణనీయంగా దెబ్బతీసినప్పటికీ, దానిని పూర్తిగా నాశనం చేయలేకపోయాయని నివేదిక స్పష్టం చేస్తోంది. ఇది అమెరికా, ఇజ్రాయెల్ నాయకుల వాదనలకు విరుద్ధంగా ఉంది. ఈ వివాదం ప్రస్తుతం అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది.

### మారక ద్రవ్యాల వినియోగానికి
# అడ్డుకట్ట అనివార్యం

**అంతర్జాతీయ మారక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం**




ప్రపంచాన్ని మాదక ద్రవ్యాల ముక్తం చేయాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు సహకారాన్ని, చర్యలను బలోపేతం చేసేందుకు ప్రతి ఏడాది 26 జూన్‌న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమరవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ డిసెంబర్ 7, 1987న చేసిన తీర్మానం 42/112 ద్వారా ప్రతి సంవత్సరం జూన్ 26వ తేదీని అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవంగా జరపాలని నిర్ణయించింది. ఈ తీర్మానం 1987 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ డ్రగ్ అబ్యూస్ అండ్ ఇల్లిసిట్ ట్రాఫికింగ్ నివేదిక ఇతర అంశాలపై మరికొన్ని చర్యల కోసం సిఫార్సు చేసింది. ప్రపంచ వ్యాప్తంగా ది యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ (యూఎన్ఓడిసి) ఈ రోజున మత్తు పదార్థాల వల్ల ఏర్పడే సమస్యల పట్ల చైతన్యం కోసం అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. ప్రతి ఏటా జూన్26న ప్రపంచ వ్యాప్తంగా మాదక ద్రవ్యాలను స్వాధీన పర్చుకుని దేశ దేశాల్లో బహిరంగంగా వాటిని తగులబెట్టడం, బహిరంగ సభలు, ప్రదర్శనల ద్వారా ప్రజలను చైతన్యపర్చడం మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడం వంటి చర్యలను పెద్ద ఎత్తున ఐరాస ప్రోత్సహిస్తోంది. మాదకద్రవ్యాలు మానసికస్థితిపై ప్రభావం చూపడమే కాకుండా శరీరంలోని అన్ని అవయవాలను అస్తవ్యస్తం చేస్తాయి. వాటికి బానిసలై ఒక్కసారిగా దూరమైన వారి ప్రవర్తన చాలా భిన్నంగా ఉంటుంది. వీటికి అలవాటు పడి ప్రాణాలు కోల్పోతున్న వారెందరో. ఇంతకుముందు ఇరవై అయిదేళ్ల వయస్సులో వ్యసనాలకు లోనైన వారు ఇప్పుడు పదహారేళ్లకే ఈ పదార్థాలను వాడుతున్నారని నివేదికలు చెబుతున్నాయి. మత్తు పదార్థాల వాడకం వల్ల మెదడులో కొన్ని రసాయనాలు విడుదలవుతాయి. వాటిని ఎండార్ఫిన్స్ అంటారు. 'మత్తు' ఉంటేనే ఎండార్ఫిన్స్ విడుదలవుతాయి. అవి దొరకని సమయంలో వారు నీరసంగా కనిపిస్తారు. కుటుంబ విలువలు విచ్ఛిన్నం కావడం, కుతూహలం, పిచ్చెక్కిస్తున్న పోటీ, భావోద్వేగ సమస్యలు, నిత్య జీవిత సమస్యల ఒత్తిడులు, చేతిలో డబ్బు బాగా ఆడడం యువకులలో, పెద్దలలో, వృత్తి నిపుణులలో మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుతుండడానికి మరికొన్ని కారణాలు. మహిళలు చాలా మంది కోక్‌కు అలవాటు పడిపోతున్నారు. దానిని ఒకసారి వాసన చూస్తే ఆకలి నశిస్తుంది. చాలా గంటల పాటు శక్తివంతంగా వుండేటట్లుగా చేస్తుంది. మహిళలు అనేక సమస్యల నుంచి తప్పించు కోవడానికి కూడా ఒక మార్గంగా మాదక ద్రవ్యాలను ఆశ్రయిస్తున్నారు. మాదక ద్రవ్యాల మీద ఆధారపడటం వల్ల జీవ రసాయనికంగా, మానసికంగా, సామాజికంగా దెబ్బతినడం, మందులలోని రసాయనిక పదార్థాలు నాడీ వ్యవస్థ మీద దాడి చేయడం, తీవ్రమైన ప్రవర్తనలు, కాలక్రమంలో ఆత్మీయులతో సంబంధాలు విచ్ఛిన్నం కావడం జరుగుతాయి. భారతదేశంలో కొకైన్‌పై వ్యసనపడుతున్న వారి సంఖ్య రానురానూ పెరుగుతోందని అధికారులు నిర్ధారిస్తున్నారు. వరల్డ్ డ్రగ్ రిపోర్ట్ ప్రకారం, 2020లో 275 మిలియన్ల మంది డ్రగ్స్ వాడారు. 36 మిలియన్ల మంది డ్రగ్స్ వినియోగ రుగ్మతలతో బాధపడుతున్నారు. డ్రగ్స్ ఆరోగ్యాన్ని నాశనం చేస్తున్నాయి భవిష్యత్తును దొంగిలిస్తున్నాయి, డ్రగ్స్ వాడకం మాత్రమే 2019లో దాదాపు అర మిలియన్ల మందిని చంపింది. గంజాయి చౌకగా దొరకడంతో చాలా మంది దీనికి బానిసలవుతున్నారు. మహారాష్ట్రకు చెందినవారే ఎక్కువగా ఈ పంట సాగుచేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో అమాయక గిరిజనులకు మాయమాటలు చెప్పి వారి భూములను తక్కువధరకు కౌలుకు తీసుకుని అందులో నిషేధిత గంజాయి పండించి దొడ్డిదారిన రూ. లక్షలు గడిస్తున్నారనే ఆరోపణలున్నాయి. రసాయనిక పరమైన మందులతో భారతదేశానికి వచ్చి గంజాయి లాంటి వాటిని తిరిగి తీసుకువెళ్లే విదేశీ పర్యా టకుల నుంచి వీటికి ఎక్కువ గిరాకీ లభిస్తోంది. 25 శాతం మంది శారీరక సమస్యలకు గురవుతారు. 42 శాతం ఒత్తిడికి, మానసిక సమస్యలతో బాధపడతారు. 25 శాతం మంది భార్యల నుండి విడాకులు కోరుతున్నారు. 40 శాతం నేరపూరిత ఆలోచనలతో గడుపుతున్నారు. యువత 45 శాతానికి పైగా సెక్స్‌లో విఫలమవుతున్నారు. 24 శాతం మంది స్థూలకాయంలాంటి సమస్యలతో బాధపడు తుంటారు. మద్యం మత్తులోనే 90 శాతం నేరాలు. ఘోరా లు జరుగుతున్నాయి. మాదక ద్రవ్యాలు నల్ల బజారులో అందుబాటులో ఉంటున్నాయి. వివిధ ప్రాంతాలలో సంకేత నామాలతో చెలామణిలో ఉన్నాయి, నల్లమందు, మార్ఫిన్, హెరాయిన్, చరస్, గంజాయి, మారిజువానా, కొకైన్, ఎల్ ఎస్‌డీ ఇందులో ముఖ్యమైనవి. వీటిని కొందరు అక్రమ వ్యాపారాలతో దొంగ రవాణాకు పాల్పడుతూ కోట్లాది రూపా యలను గడిస్తుంటే, యువత వానిని వినియోగిస్తూ చెడిపోతున్నారు.

## అమ్మ పూజకు
# అనువైన మాసం ఆషాఢం
### విశిష్ట పండగలకు నెలవు ఆషాడం

జ్యోతిష శాస్త్ర ప్రకారం ప్రతి మాసం నిర్ణయం ఆ మాసంలో పౌర్ణమి రోజున వచ్చే నక్షత్రం ఆధారంగా చేయబడుతుంది. చైత్ర పౌర్ణమి రోజున చంద్ర సంచారము చిత్తా నక్షత్రం అవుతుంది. కనుక ఆ మాసానికి చైత్ర మాసమని, విశాఖ నక్షత్రమందు సంచరించుట వల్ల వైశాఖ మాసం అని, ఇలా పన్నెండు మాసాలు పౌర్ణమిలలో చంద్రుని సంచారం ఆధారంగా పేర్లను నిర్ణయిం చారు. చంద్రుడు పౌర్ణమి రోజున పూర్వాషాఢ /ఉత్తరాషాఢ నక్షత్ర సమీపాన సంచరించే మాసం ఆషాఢ మాసం. దీనిని శూన్య మాసం అంటారు. వైశాఖ, జ్యేష్ట మాసాలు వివాహాలు, గృహ ప్రవేశాలు, ఉపనయనాలు వంటి శుభకార్యాలతో కళకళలాడితే అషాఢమాసం వాటన్నింటికీ విరామం ప్రకటిం చే మాసం. ఆషాఢ మాసము తెలుగు సంవత్సరంలో నాలుగవ నెల. ఈ నెలలో పౌర్ణమి నాడు చంద్రుడు ఉత్తరాషాఢ/పూర్వాషాఢ నక్షత్రాల సమీపం లోనికి వచ్చే నెల, ఉత్తరాయణ పుణ్యకాలం పూర్తయి సూర్యుడు మిథునరాశి నుంచి కర్కాటకరాశి లోనికి ప్రవేశిస్తాడు. దాంతో దక్షిణాయనం మొదలవుతుంది. ఆషాఢ శుద్ధ ఏకాదశి నాడు విష్ణువు పాలకడలిపై యోగనిద్రలోకి వెళ్ళే సందర్భాన్ని "తొలి ఏకాదశి"గా పరిగణిస్తారు. ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజున "గురు పౌర్ణమి"గా వ్యవహరిస్తారు. మహా భాగవతాన్ని రచించిన వేద వ్యాసుడు జన్మించిన రోజును "వ్యాస పౌర్ణమి" అని కూడా అంటారు. వ్యాసుడు వేదాల్ని నాలుగు భాగాలుగా విభజించిన రోజు కూడా ఇదేనం టారు. ఆషాడం నుండే దక్షిణాయనం, వర్షరుతువు ప్రారంభం అవుతాయి. సూర్యుడు కర్కాటక రాశి లోనికి ప్రవేశించడంతో ప్రారంభమయ్యే దక్షిణా యనం, తిరిగి మకర రాశి గతుడు కావడం వరకు, ఆరు మాసాలు ఉంటుం ది. సూర్యుడు భూమధ్య రేఖకు దక్షిణంగా సంచరిస్తారు. దక్షిణాయనం ప్రీతి కరం. ఉత్తరాయణం కన్నా దక్షిణాయణం లోనే పండుగలు, పబ్బాలు అధికం. ఆషాడంలో ప్రధానంగా, శుక్ల పక్ష విదియ నాడు జగన్నాథ, బలభద్ర, సుభద్ర, రథయాత్రలో నిర్వహిస్తారు. "ఆషాఢ శుద్ధ పంచమ్యాం, వచ్చెనే వృద్ధ గౌతమి... అధవా తప్పి దారేణా, ద్వాదశ్యామది తప్పదు". అని లోకోక్తి ఉంది. గోదావరి తీర వాసుల్లో పంచమి తప్పితే ద్వాదశి గోదావరి వరద రాగలరని భావన, స్కంద పంచమి నాడు సుబ్రమణ్య స్వామిని ఆరాధించే దినంగా "కుమార షష్ఠి"గా, "భాను సప్తమి" పర్వదినాలను ఆచరిస్తారు. దశమి నాడు మహాలక్ష్మి ఆరాధిస్తారు. ప్రధానంగా శుక్ల ఏకాదశి "తొలి ఏకాదశి" అంటారు. "మహా ఏకాదశి"గా "ప్రథమైకాదశి" గా "శయన ఏకాదశి"గా పిలువబడే ఈ దినం నాడు చాతుర్మాస దీక్షలు ప్రారంభిస్తారు. ఉత్తరాయణంలో పండగలు పబ్బాలు అధికం. అయితే దక్షిణాయనంలో ఆరోగ్య పరిరక్షణార్థం, నియమాలు ఎక్కువగా పాటించాల్సిన సమయంలో, పూర్వీకులైన పెద్దలు, వ్రతాలు ఉత్సవాలు ఎక్కువ పెట్టారు. వాటికి బోణీ వంటిది తొలి ఏకాదశి. త్రైమూర్త్య స్వరూపుడైన గురువును పూజించే దినం "గురు పూర్ణిమ" లేదా "వ్యాస పూర్ణిమ". తెలంగాణలో ఆషాడంలో "బోనాల పండుగ" జరుపు కోవడం, అనాది నుండి వస్తున్నది. భోజనానికి వికృతి అయిన బోనాన్ని అమ్మవారికి నివేదించడం గ్రామీణ ఆచారం. హైదరాబాదు, సికింద్రాబాదు, తెలంగాణ, రాయలసీమలోని కొన్ని ప్రాంతాలలో ఆషాఢ మాసంలో బోనాలు పండుగ జరుపుకోబడుతుంది. మార్పు వల్ల, ఆరోగ్యానికి హాని చేకూర్చే వ్యాధుల నుండి కాపాడే, అన్నం, బెల్లం, పెరుగు, పసుపు నీళ్ళు, వేపాకులు, బోనాల్లో చేరుస్తారు. రైతులు వ్యవసాయ పనులలో నిమగ్నమయ్యే కాలమిది. గ్రామీణులు వ్యవసాయ పనులకు వెళుతూ, తీరిక లేకుండా పని చేయాల్సి ఉన్నందున, విత్తడానికి అనువైన కాలం అయినందున, వైవాహిక జీవితం ధ్యాస నుండి మళ్ళించేందుకు, అత్తవారింటికి అల్లుడు వెళ్లకూడదనే నియమం పెట్టారు. పూర్వకాలంలో వ్యవసాయమే జీవనాధారం. సంపాదన మాట అటు నుంచి తినడానికైనా కొన్ని గింజలు ఉండాలని, కొత్త వలపు మోజులో పడి జీవనాధారమైన వ్యవసాయాన్ని ఎక్కడ నిర్లక్ష్యం చేస్తారో. అనీ ఈ నిబంధన పెట్టారు. అంతే కాదు ఈ మాసంలోని వాతావరణంలో చాలా మార్పులు చోటు చేసుకుటాయి. చల్లని వాతావరణం వల్ల బ్యాక్టీరియా, వైరస్లు అంటువ్యాధులుగా బాగా ప్రబలుతాయి. ఇలాంటి సమయంలో కొత్త పెళ్ళి కూతురు గర్భం దాల్చితే, పుట్టబోయే బిడ్డమీద వాటి ప్రభావం ఉంటుందనేది శాస్త్రీయ నమ్మకం. పిండానికి తొలి మూడు నెలలు చాలా ముఖ్యం. ఆ సమయంలోనే అవయవాలు ఏర్పడతాయి. జన్మించిన సమయం కన్నా, గర్భధారణ సమయం ముఖ్యమని పూర్వకాలంలో భావించేవారు. ఆషాఢంలో గర్భం దాల్చితే తొమ్మిది నెలలకి అంటే చైత్రం పూర్తవుతుంది. ఆ సమయంలో ఎండకు పుట్టిన పిల్లలు, బాలింతలు తట్టుకోలేదని ఈ నియమం పెట్టారు. అలాగే ఒక నెల వియోగం తర్వాత కలుసుకుంటే అన్యోన్యత దాంపత్యాన్ని పొందుతారని అని కూడా అంటారు. కావున ఈ నెలలో వధువు పుట్టింట్లో ఉండడమే క్షేమమని, పెద్దలు ఆధారంగా పెట్టారు. దీన్ని అనారోగ్య మానంగా పేర్కొంటారు. అందుకే కొత్తగా వివాహం అయిన నవ వధువులు, అత్త వారిళ్ళలో కాకుండా, తల్లిగారిళ్ళలో నెల రోజులు ఉండే సంప్రదాయం, ఇంకా కొనసాగుతూనే ఉంది. ఆషాఢ మాసంలో నవదంపతులు కలవ కూడదనే ఆచారాన్ని మనదేశం లోని హైందవేతర మతస్తులు కూడా కొన్ని చోట్ల పాటిస్తుంటారు. ఈ మాసంలో పాదరక్షలు, గొడుగు, ఉప్పు, దానం చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయి. స్నానం, దానం జపం సత్కర్మల ఆచరణకు ముఖ్యమైన మాసం. గృహ నిర్మాణ ఆరంభాలకు శుభ సూచకమైన మాసంగా చెప్పబడింది. ఆషాఢంలో గృహ నిర్మాణం ప్రారంభిస్తే భృత్య, రత్న, పశు ప్రాప్తి కలుగుతుందని మత్స్యపురాణం వివరిస్తున్నది. ఆషాడంలో ఒక్కసారైనా గోరింటాకు పెట్టుకోవడం, ములగ కూర తినడం, అనప పప్పు వాడకాలు, ఆచారాలు ఉన్నాయి.

# విశిష్ట రాజ్యాంగంతో విశ్వగురుగా అఖండ భారత్

- ప్రజాస్వామ్య స్ఫూర్తితో యువత ముందడుగు వేయాలి
- రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిదీ
- సంవిధాన్ హత్యా దివస్ ర్యాలీలో కలెక్టర్ డా. జీ.లక్ష్మీశ




**విజయవాడ, జూన్ 25 (నినాదం న్యూస్) :** విశిష్ట రాజ్యాంగంతో బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థతో భారత్‌కు విశ్వగురుగా ఎదిగే సత్తా ఉందని.. ఇందుకు ప్రతిఒక్కరూ ముఖ్యంగా యువత మద్దతుతో ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. దేశంలో అత్యవసర పరిస్థితి విధించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం సంవిధాన్ హత్యా దివస్ నేపథ్యంలో విజయవాడ పాత జీజీహెచ్ వద్ద జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రత్యేక ర్యాలీని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు. .సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లి కార్జునరావు,అధికారులతో కలిసి ప్రారంభించారు. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి.. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేద్దాం.. చీకటి రోజులు రానివ్వం.. రానివ్వం, చేయిచేయి కలుపుతాం.. ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిచెబుతాం.. అంటూ ప్రజాస్వామ్య వాదులు, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది చేసిన నినాదాలతో ఆసుపత్రి దారిపొడుగునా ర్యాలీ హోరెత్తింది. ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిచెప్పేలా, నాటి పరిస్థితులపై అవగాహన కల్పించేలా కళాకారుల ప్రదర్శనలు దేశభక్తిని, రాజ్యాంగ విలువల గొప్పదనాన్ని ప్రతిబింబింపజేశాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతలు బలమైన, అత్యున్నత రాజ్యాంగాన్ని మనకు గొప్ప బహుమతిని ఇచ్చారని.. రాజ్యాంగ ఔన్నత్యంపై ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు, రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్న విషయాన్ని తెలియజేసేందుకు సంవిధాన్ హత్యా దివస్.. ప్రజాస్వామ్య యాత్రను నిర్వహించినట్లు తెలిపారు. ఎమ్జ్గ÷న్సీ పరిస్థితులు భావప్రకటనా స్వేచ్ఛకు, ప్రాథమిక హక్కులకు ఎలా భంగం కలిగించాయో, మానవ హక్కుల ఉల్లంఘనకు ఏ విధంగా కారణమయ్యాయనే విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. ఎన్నో ప్రాణ త్యాగాల ఫలితమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ఎమర్జెన్సీ వంటి చీకటి రోజులు మరెప్పుడూ రాకూడదని గొంతెత్తుదామని.. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకునేందుకు చేయీచేయీ కలుపుతూ ముందడుగు వేద్దామని పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు. ఎంతో శ్రమ, పరిశోధన చేసి బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ ఎంతో ఘనమైన రాజ్యాంగాన్ని అందించారని, దురదృష్టవశాత్తు ఎమ్జ్గ÷న్సీ విధించడం ప్రజలను కలచివేసిందని పేర్కొన్నారు. ఎందరో ప్రజాస్వామ్య వాదులు జైల్లో మగ్గాల్సిన పరిస్థితి ఎదురైందని.. ఇలాంటి సందర్భాలు మరెప్పుడూ రాకూడదని పేర్కొన్నారు. సహనశీల దేశంలో మానవ హక్కుల ఉల్లంఘన పరిస్థితి ఎదురుకాకూడదని సీపీ రాజశేఖర బాబు అన్నారు. ఏడాదిపాటు ప్రత్యేక కార్యక్రమాలు: రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు

రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు మాట్లాడుతూ 1975, జూన్ 25న దేశంలో అత్యవసర పరిస్థితి విధించారని.. దీంతో పౌర హక్కులు, పత్రికాస్వేచ్ఛ హరించబడిందని పేర్కొన్నారు. మన దేశం ప్రజాస్వామ్యానికి పెట్టని కోట అని, ప్రజాస్వామ్య పరిరక్షణకు అహర్నిశలు కృషిచేద్దామని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పరిఢవిల్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషిలో భాగంగా ఈ రోజు నుంచి ఏడాదిపాటు ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో

కావూరి చైతన్య, జిల్లా యువజన సంక్షేమ అధికారి యు.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, పర్యాటక అధికారి ఎ.శిల్ప, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, క్రీడల అభివృద్ధి అధికారి ఎస్ఏ అజీజ్, డీసీపీ కేజీవీ సరిత, వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

## జర్నలిస్ట్ కృష్ణంరాజు బెయిల్ పిటీషన్‌పై విచారణ

- వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలు అందించాలని ఆదేశం
- విచారణ శుక్రవారానికి వాయిదా



**అమరావతి, జూన్25 (నినాదం న్యూస్) :** జర్నలిస్టు కృష్ణంరాజు బెయిల్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. కృష్ణంరాజు మాట్లాడిన వీడియోలు తమ ముందు ఉంచాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బెయిల్ పిటిషన్‌పై విచారణను శుక్రవారానికి న్యాయస్థానం వాయిదా వేసింది. అయితే.. అమరావతిపై సాక్షి ఛానల్ డిబేట్‌లో కృష్ణంరాజు అనుచిత వ్యాఖ్యలు చేశారు. అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడంతో ఆయనను తుళ్లూరు పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించారు. ఈ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కృష్ణంరాజు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ సమయంలో పిటిషనర్ తరఫు న్యాయవాది డీఎస్-ఎన్వీ ప్రసాద్ బాబు వాదనలు వినిపించారు. పిటిషనర్‌పై నమోదైన సెక్షన్లు అన్నీ ఏడేళ్లలోపు శిక్షకు వీలున్నవేనని న్యాయస్థానానికి తెలిపారు. అయినప్పటికీ మేజిస్ట్రేట్ జ్యుడీషియల్ కస్టడీ విధించారని గుర్తుచేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండ లక్ష్మీనారాయణ వాదనలు వినిపించారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే మేజిస్ట్రేట్ రిమాండ్ ఉత్తర్వులు ఇచ్చారని అన్నారు. మహిళలను అవమానపరిచేలా పిటిషనర్ వ్యాఖ్యలు ఉన్నాయని వివరించారు. ఏ2గా ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్ట్ చేసిన అనంతరం తన వ్యాఖ్యలను సమర్థించుకుంటూ జర్నలిస్టు కృష్ణంరాజు ప్రజలను రెచ్చగొట్టేలా మరో వీడియో విడుదల చేశారని మెండ లక్ష్మీనారాయణ వెల్లడించారు.

మరోవైపు.. సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుపై తుళ్లూరు పోలీసులు పెట్టిన కేసును ప్రధాన కేసుగా పరిగణిం చాలని ఏపీ పోలీసులకు ఏపీ హైకోర్టు ఆదేశించింది. అనుచిత వ్యాఖ్యలపై ఏపీ వ్యాప్తంగా నమోదైన ఇతర కేసులను స్టేట్‌మెంట్లుగా నమోదు చేయాలని సూచించింది. సాక్షి ఛానల్ డిబేట్‌లో అమరావతి ప్రాంత మహిళలపై అనుచిత వ్యాఖ్యల వ్యవహారంలో కొమ్మినేనిపై తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదే వ్యవహారంపై రాష్ట్రవ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఆ కేసులు అన్నింటికీ ఒకే ఎఫ్ఐఆర్‌గా పరిగణించేలా పోలీసులను ఆదేశించాలని కోరుతూ కొమ్మినేని శ్రీనివాసరావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తుళ్లూరు పోలీసులు నమోదు చేసిన మొదటి ఎఫ్ఐఆర్ మిన హా ఇదే విషయంపై రాష్ట్ర వాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్‌లలో నమోదు చేసిన కేసులను కొట్టివేయాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. సీఆర్పీసీ సెక్షన్ 162 కింద స్టేట్‌మెంట్లుగా పరిగణించాలని పోలీసులను హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తుళ్లూరు పోలీస్ స్టేషన్ మినహా ఇతర ఠాణాల్లో పోలీసులు నమోదు చేసిన కేసులు ఆధారంగా తదుపరి చర్యలు అన్నింటినీ హైకోర్టు నిలుపుదల చేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. హరినాథ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## నేడు గుంటూరులో సీఎం చంద్రబాబు పర్యటన

- ఏర్పాట్లను పరిశీలించిన హోంమంత్రి అనిత
- గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నామని వెల్లడి



**గుంటూరు, జూన్25 (నినాదం న్యూస్) :** గంజాయిపై తమ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఈగల్ టీం ఏర్పాటు చేసి గంజాయి రవాణా, కొనుగోలుని అడ్డుకుంటున్నామని తెలిపారు. గుంటూరులో రెండు రోజుల పాటు సీఎం చంద్రబాబు పర్యటిస్తారని చెప్పారు. సీఎం పర్యటన ఏర్పాట్లను హోం మంత్రి అనిత, ఎమ్మెల్యేలు నసీర్, మాధవి బుధవారం పరిశీలించారు. ఇన్నర్ రింగ్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్‌లో హెలీప్యాడ్ వద్ద ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 26, 27వ తేదీల్లో గుంటూరులో సీఎం చంద్రబాబు పర్యటిస్తారని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. 26వ తేదీన యాంటీ నార్కోటిక్ డే కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని వెల్లడించారు. శ్రీ కన్వెన్షన్‌లో యువత, విద్యార్థులతో మాదక ద్రవ్యాల వినియోగంపై జరిగే నష్టాల గురించి సమావేశం జరుగుతుందని తెలిపారు. రేపు (గురువారం) ఫీవర్ ఆస్పత్రి నుంచి చిల్లీస్ సెంటర్ వరకు యాంటీ నార్కోటిక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు గుంటూరు పర్యటన సందర్భంగా అధికారులు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేపట్టారు. సీఎం పర్యటన నేపథ్యంలో నగరంలో పోలీసులు పలు ఆంక్షలు విధించారు.

## 2019 నుంచి ఏపీలో ఎమర్జెన్సీ పాలనే నడిచింది : హోం మంత్రి అనిత

**అమరావతి, జూన్25 (నినాదం న్యూస్) :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ మూకలు ఇంకోసారి రప్పా రప్పా అంటే ప్రజలు ఎదురు తిరిగి కొడతారని హెచ్చరించారు. జగన్ అతని బ్యాచ్ ఆటలు ఇకపై సాగవని వార్నింగ్ ఇచ్చారు. ఇవాళ(బుధవారం) ఏపీ సచివాలయంలో హోం మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. జగన్ పల్నాడు జిల్లా పర్యటనతో ముగ్గురు ప్రాణాలను తీశారని ఫైర్ అయ్యారు. అంబులెన్స్ సైరన్ వినిపిస్తే చిన్న పిల్లలు కూడా పక్కకు తప్పుకుంటారని.. కానీ జగన్ తన కాన్వాయ్‌ని రోడ్డు మీదనే ఉంచడంతో అన్యాయంగా ఓ యువకుడు ప్రాణం కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ప్రచార పిచ్చితో మధు అనే యువకుడి ప్రాణం పోయిందని అన్నారు. ఆ రోజు అంబులెన్స్‌కు దారి ఇచ్చి ఉంటే మధు బతికేవారని తెలిపారు హోం మంత్రి అనిత. పోలీసుల సూచనలు సైతం పెడచెవిన పెట్టి మరీ మనుషుల ప్రాణాలు తీస్తుంటే ఊరుకోవాలా అని



హోం మంత్రి అనిత ప్రశ్నించారు. మైండ్ గేమ్‌లతో వైసీపీ మూకలు చేస్తున్న కుట్రలపై ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత తమపై ఉందని చెప్పారు. జగన్ తాలూకా సైకో నైజాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. విధ్వంసం, విద్వేషానికి బ్రా%శీ%డ్ అంబాసిడర్ జగన్ అని ఆరోపించారు. ఎక్కడ ఎవరూ చనిపోతారా అని ఎదురు చూస్తున్న ఆయన స్వభావం అందరికీ అర్థమవుతోందని చెప్పుకొచ్చారు హోం మంత్రి అనిత.

# కార్యకర్తలతో మాట్లాడుతాం.. ఫీడ్‌బ్యాక్ తీసుకుంటాం: మంత్రి లోకేష్

**అమరావతి, జూన్25 (నినాదం న్యూస్) :** ఇకపై ప్రతిరోజూ ప్రజలు, కార్యకర్తలతో మాట్లాడి ఫీడ్ బ్యాక్ తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ అన్నారు. మచిలీపట్నంలో నిర్వహించిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ విజయాలను జులై 2 నుంచి ఇంటింటికీ తీసుకెళ్లాలని సూచించారు. కూటమిలో మనది పెద్దన్న పాత్ర అని.. సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఓర్పు, సహనంతో ప్రజల్లోకి వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కార్యకర్తలకు తెలిపారు. ఇకపై పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, తాను ప్రతీ రోజు ఐదుగురు ప్రజలు, ఐదుగురు కార్యకర్తలతో మాట్లాడి ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరు, పార్టీ అంతర్గత సమస్యలపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటామని అన్నారు. కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని.. పార్టీ కోసం కష్టపడిన ఏ ఒక్క కార్యకర్తను విస్మరించేది లేదని స్పష్టం చేశారు.



**అదే పార్టీ విధానం..**

గత ఎన్నికలకు ముందు బాబు సూపర్ సిక్స్, బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ, ఎన్నికల తర్వాత మన టీడీపీ, సభ్యత్వం కార్యక్రమాల్లో కార్యకర్తలంతా చురుగ్గా పాల్గొన్నారన్నారు. పార్టీ కార్యకలాపాలను డిజిటల్ విధానంలో అధునాతన సాంకే తిక పరిజ్ఞానంతో అనుసంధానించి పని చేసిన వారిని గుర్తించాలన్నదే పార్టీ విధానమని చెప్పుకొచ్చారు. అధికారంలోకి వచ్చాక కేడర్‌ను మరువకుండా చంద్ర బాబు, తాను ప్రతీ జిల్లాకు వెళ్లినపు డల్లా కార్యకర్తలను కలుస్తున్నామన్నారు. పార్టీ అధినేత నుంచి కార్యకర్త వరకు పార్టీ ఆదేశాలను అమలు చేస్తామని మంత్రి వెల్లడించారు.

**ప్రజల్లోకి తీసుకెళ్లండి..**

తెలుగుదేశం పార్టీ ఒక కుటుంబమని.. పార్టీ సంస్థాగత విషయాలు, సమస్యలపై చంద్రబాబుతో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నట్లు తెలిపారు. 10 నిర్ణయాల్లో ఒక తప్పు జరగొచ్చని.. తప్పులున్నప్పుడు వివిధ స్థాయిల్లో నాయకుల ద్వారా తమ దృష్టికి తెస్తే సరిదిద్దుకుంటామని చెప్పారు. జులై 2 నుంచి ప్రతిఒక్కరూ గడపగడపకు వెళ్లి గత ఏడాది కాలంలో మనం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. బాబు సూపర్ సిక్స్ కార్యక్రమాలన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వృద్ధులకు నాలుగు వేల పెన్షన్ అందజేస్తున్నామని తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతున్నామని లోకేష్ ప్రకటించారు.

**అలాంటి వాటిని ప్రజలు హర్షించరు..**

అహంకారం, ఇగోలను ప్రజలు హర్షించరన్నారు. గత పాలకులు అహంకారంతో వ్యవహరించడం వల్లే 151 కాస్తా 11కు పడిపోయిందన్నారు. ఎవరైనా నాయకులు తప్పుగా ప్రవర్తిస్తే ఆ ప్రభావం పార్టీపై పడుతుందని అన్నారు. ప్రజల్లోకి వెళ్లి ఓర్పు, సహనంతో వారు చెప్పే సమస్యలను వింటూ పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గత ప్రభుత్వం కక్షసాధింపుతో నిలిపివేసిన ఉపాధి హామీ, నీరు – చెట్టు బిల్లులను 90 శాతం వరకు క్లియర్ చేశామని.. మిగిలినవి కూడా జులైలోగా అందజేసే ఏర్పాటు చేస్తామన్నారు. కార్యకర్తలపై గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు, పెండింగ్ బిల్లులు వంటి సమస్యలుంటే మంగళగిరి కేంద్ర కార్యాలయానికి వచ్చి పరిష్కరించుకోవాలని మంత్రి లోకేష్ తెలిపారు.

**రెడ్‌బుక్‌పై అనుమానాలు వద్దు**

'యువగళం పాదయాత్ర, శంఖారావం కార్యక్రమంలో మీ ప్రాంతానికి రాలేకపోయాను. ఆ తర్వాత నా అవసరం లేకుండా మీరు భారీ మెజారిటీతో పార్టీని గెలిపించారు. పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ బలం, బలహీనతలను నేను క్షేత్రస్థాయిలో తెలుసుకున్నా. చట్టపరిధిలో రెడ్ బుక్ తన పని తాను చేసుకుపోతుంది. ఈ విషయంలో ఎవరికీ ఎటువంటి అనుమానాలు అవసరం లేదు' అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.


**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

HINDUJA HOUSING FINANCE

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com.

ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015.

అనుబంధం-4 స్వాధీనత నోటీస్ (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1) శ్రీ దేవిడ్ నెమలికంటి (రుణగ్రహీత), 2). శ్రీమతి వెంకట లక్ష్మి దేవి నెమలికంటి (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం: 30-3-12/బి, జయోహన్ నిలయం, మసీద్ రోడ్, అన్నూ బుక్ సెంటర్ దగ్గర, మారుతీ నగర్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా- 520004. LAN NO. AP/VWD/IBPT/A000000072. | 03/02/2025 & Rs. 8,84,750/- | 23-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ దుగ్గిరాల, దుగ్గిరాల మండలం, చిలువూరు గ్రామం, చిలువూరు గ్రామ పంచాయతీ ఏరియా, అస్సెస్‌మెంట్ నెం. 1593, డోర్ నెం. 8-260, డి.నెం. 516-ఎ/2బిలో ఉన్న 182 చ.గ.లు లేదా 152.17 చ.మీ.ల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మిస్తున్న ఆర్.సి.సి. భవనముతో భూమి మరియు అన్ని అనుభోగ హక్కులతో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్రహరీ గోడ కట్టుపల్లి ఆనంద్‌కు చెందినది - 29 అడుగులు, దక్షిణం: ఎ షెడ్యూల్‌లోని ఆస్తి నెమలికంటి యేసురత్నంకు చెందినది- 56 అడుగులు, పశ్చిమం: పంచాయతీ రోడ్డు- 29 అడుగులు, ఉత్తరం: కొంకనీలాంబరంకి చెందని ఆస్తి- 57 అడుగులు. | | |
| 2 | 1) శ్రీ రవి తేజ రామినేని (రుణగ్రహీత), 2). శ్రీ శ్రీకాంత్ రామినేని. (1వ సహ-రుణగ్రహీత). 3) శ్రీ రవి తేజ రామినేని (2వ సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డోర్ నెం: 4-12/1, వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర, నరకోడూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522212. 4). శ్రీ శ్రీకాంత్ రామినేని. (3వ సహ-రుణగ్రహీత) నివాసం: డి.నెం. 4-12/1, నరకోడూరు గ్రామం, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 522212. LAN NO. AP/VWD/VJDA/A000000591. | 26-11-2024 & Rs. 21,50,089/- | 23-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: గుంటూరు జిల్లా, చేబ్రోలు ఉప జిల్లా, చేబ్రోలు మండలం, నారాకోడూరు గ్రామ పంచాయతీ ప్రాంతం, నారాకోడూరు గ్రామం, డి. నెం. 56/4, 166 చదరపు గజాల విస్తీర్ణంలో ఆర్‌సిసి భవనంతో కూడిన గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగిన అస్సెస్‌మెంట్ నెం. 1811 డోర్ నంబర్ 4-12/1 యావదాస్తి. సరిహద్దులు:- తూర్పు: పంచాయతీ బజార్- 19 అడుగులు, దక్షిణం: కొల్లా కోటయ్య ఇల్లు- 79.6 అడుగులు, పశ్చిమం: నలజల సుబ్బారావు ఆస్తి- 19 అడుగులు, ఉత్తరం: మలయవంతం నరసింహ చార్యులు ఆస్తి- 78 అడుగులు. జి+1 ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా 1089 చ.అ.లు (గ్రౌండ్ ఫ్లోర్ 544.5 + మొదటి అంతస్తు 544.5) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం. 1202/1962 తేదీ: 11.06.1962 ఎస్ఆర్ఓ చేబ్రోలు రిజిస్టర్డ్ విల్ డీడ్ నం. 53/BKIII/1988 తేదీ. 19.02.1988 ఎస్ఆర్ఓ గుంటూరు. | | |
| 3 | 1) శ్రీ దుర్గారావు దేవరకొండ (రుణగ్రహీత), 2). శ్రీమతి తిరుపతమ్మ దేవరకొండ (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం: 11-41, పస్సుమారు, చిలకలూరిపేట మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 522616. LAN NO. AP/VWD/VJDA/A000000521. | 03/02/2025 & Rs. 6,71,246/- | 23-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, ఎస్ఆర్ఓ. చిలకలూరిపేట, చిలకలూరిపేట మండలం, పాసుమర్రు గ్రామం, సర్వే నెం. 22/సి1లో ఉన్న అస్సెస్‌మెంట్ నెం. 2120, ఆస్తి డోర్ నెం. 9-74/1, డోర్ నెం. 11-41 సమీపాన ఉన్న 100 చ.గ.లు లేదా 83.61 చ.మీ.ల విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మిస్తున్న సగం పూర్తి అయిన భవనంతో కూడిన భూమి మరియు అన్ని అనుభోగ హక్కులతో యావదాస్తి. సరిహద్దులు:- తూర్పు: ఆస్తి దేవరకొండ శ్రీనుకి చెందినది, దక్షిణం: స్థలం పాలపర్తి గెట్టా దేవికి చెందినది, పశ్చిమం: పంచాయతీ బజార్, ఉత్తరం: స్థలం దేవరకొండ పోతు రాజుకి చెందినది. | | |
| 4 | 1) శ్రీ ఇనుకొల్లు శ్రీనివాసులు (రుణగ్రహీత), 2). శ్రీ వెంకటేశ్వర్లు ఇనుకొల్లు (1వ సహ-రుణగ్రహీత). 3) శ్రీమతి ఇనుకోలు ధనలక్ష్మి (2వ సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డి.నెం. 4-2ఎ, నిడమనూరు, కృష్ణా, నిడమనూరు, అర్బన్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 521104. LAN NO. AP/VWD/BENZ/A000000011 & CO/CPC/CPOF/A000000594. | 26/09/2024 & Rs. 9,76,277/- | 23-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: కృష్ణా జిల్లా, విజయవాడలోని ఎస్ఆర్ఓ గుణదల పరిధిలోని ఆర్.ఎస్. నెం. 150/1, నిడమనూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీలో ఉన్న ఆస్తి కృష్ణా జిల్లా ఎస్ఆర్ఓ గుణదల పరిధిలో 121.45 చ.గ.లు లేదా 101.55 చ.మీ.లు, డి.నెం. 4-2 గల యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సరిహద్దు గోడ కోనేరు వెంకటేశ్వరరావుకు చెందినది, దక్షిణం: మొగిలిశెట్టి సుబ్బయ్య మరియు ఇతరుల ఆస్తి, పశ్చిమం: భూమి అంకం సత్యనారాయణ మరియు ఇతరులకు చెందినది, ఉత్తరం: రోడ్డు. | | |
| 5 | 1) శ్రీ మణి కంఠ తన్నీరు, (రుణగ్రహీత), 2). శ్రీమతి శ్రీమతి రాజ్య లక్ష్మి గుంజి, (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డి.నెం. 1-59 కోప్పిదేన, ప్రకాశం, అర్బన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 523301. LAN NO. AP/VWD/VJDA/A000000794. | 21/03/2025 & Rs. 7,95,030/- | 23-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: బాపట్ల జిల్లా, మార్టూరు ఉప జిల్లా, బల్లికురవ మండలం, కొణిదెన గ్రామపంచాయతీ ప్రాంతం, కొణిదెన గ్రామం, సర్వే నెం. 517లో, 120 చ.గజాల స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: తన్నీరు మోహనరావు స్థలం, దక్షిణం: తన్నీరు గోపి కృష్ణ స్థలం, దక్షిణం: తన్నీరు మోహనరావు ఇల్లు, ఉత్తరం: బజార్. | | |
| 6 | 1) శ్రీ నాగరాజు గోగుల, (రుణగ్రహీత), 2) శ్రీ నాగ జ్యోతి గోగుల, (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం. 5-670, వెంగళ రెడ్డి నగర్, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522616. LAN NO. AP/VWD/VJDA/A000000196. | 18/03/2025 & Rs. 7,38,319/- | 23-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: గుంటూరు జిల్లా, సబ్ రిజిస్ట్రీ, చిలకలూరిపేట, పురుషోత్తంపట్నం గ్రామం, డోర్ నెం. 5-670లో ఉన్న అసెస్‌మెంట్ నంబర్. 1020016512, డి.నెం. 102/1 గల ఆర్‌సిసి దామా మరియు 48.4 చ.గ.లు లేదా 40.46 చ.మీ.ల విస్తీర్ణము గల స్థలం మరియు అన్ని అనుభోగ హక్కులతో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గోగుల గణపతి ఆస్తి, దక్షిణం: మున్సిపల్ బజార్, పశ్చిమం: గోగుల సీతారావమ్మ ఆస్తి, ఉత్తరం: టి రామస్వామి రెడ్డి ఆస్తి. | | |
| 7 | 1) శ్రీ సునీత గూడూరు, (రుణగ్రహీత), 2) శ్రీ శ్రీనివాసులు గూడూరు, (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నం. 1-18, గంగన్నగూడెం, దెందులూరు, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.- 534450. LAN NO. AP/VWD/IBPT/A000000116. | 27/02/2025 & Rs. 32,54,365/- | 23-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: కృష్ణా జిల్లా, విజయవాడ తూర్పు ఉప జిల్లా, గుణదల ఉప జిల్లా, ప్రసాదంపాడు గ్రామ పంచాయతీ ప్రాంతం, ప్రసాదంపాడు గ్రామం, ఆర్ఎస్.నం. 58/7, 484 చదరపు గజాల విస్తీర్ణం లేదా గ్రూప్ హౌస్ ఉన్న 403.7 స్థలం దీని పరిధిలో సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నంబర్ 28.29 -106.6 అడుగులు, దక్షిణం: ప్లాట్ నంబర్ 33 స్థలం సింగరాచార్యులకు చెందినది - 75 అడుగులు, పశ్చిమం: 30 అడుగుల వెడల్పు పంచాయతీ రోడ్డు - 106.6 అడుగులు, ఉత్తరం: ప్లాట్ నంబర్ 36 స్థలం విజయ సాయి ప్లాజాకు చెందినది -75 అడుగులు. ఈ సరిహద్దులలో 484 చదరపు గజాల విస్తీర్ణం లేదా గ్రూప్ హౌస్ ఉన్న 403.7 చదరపు మీటర్ల స్థలం. షెడ్యూల్ -బి: 44 చదరపు గజాలు లేదా 36.78 చదరపు గజాల విస్తీర్ణంలో అవిభాజ్య మరియు అనిర్దేశిత స్థలం వాటా. 484 చదరపు గజాల స్థలంలో మీటర్ల స్థలం, శ్రీ వెంకట సాయి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో 800 చదరపు అడుగుల ఫ్లింత్ ఏరియా మరియు 50 చదరపు అడుగుల కామన్ ఏరియా మరియు 150 చదరపు అడుగుల బాల్కనీ ఏరియాతో కూడిన ఒక ఫ్లాట్ నంబర్ 1తో పాటు, 70 చదరపు అడుగుల కార్ పార్కింగ్ ప్రాంతం మరియు అన్ని అనుబంధాలు డోర్ నంబర్ 5-114తో కేటాయించబడ్డాయి, అస్సెస్‌మెంట్ నంబర్ 1308తో ఉన్నది. సరిహద్దులు: తూర్పు: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, పశ్చిమం: కామన్ కారిడార్ మరియు మెట్లు, ఉత్తరం: కామన్ కారిడార్ మరియు ఖాళీ ప్రదేశం. | | |
| 8 | 1) శ్రీ బోడేపూడి వెంకట రమణ, (రుణగ్రహీత), 2) శ్రీ దారపనేని శైలజ, (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం. 7-16-272 7/5, లైన్ శ్రీ నగర్, జె జి ఎఫ్ పబ్లిక్ స్కూల్ దగ్గర, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522002. LAN NO. AP/VWD/IBPT/A000000108. | 25-02-2025 & Rs. 34,19,121/- | 21-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: గుంటూరు జిల్లా, పెదకాకాని ఉప జిల్లా, పెదకాకాని మండలం కొప్పురావూరు పంచాయతీ ప్రాంతం, కొప్పురావూరు గ్రామం, డి. నం. 26, 27, 28/1, 30/1, 26 మొత్తం విస్తీర్ణంలో VGTM UDA ఫైల్ నం. E2/120/2014, L.P No. 19/2014/GNT ప్లాన్, ప్లాట్ నం. 65,66,67,68,69,70,71,72,73,74,75,76 ప్రకారం ఎ. 12.35 1/2 సెంట్లు మొత్తం 2764.16 చదరపు గజాల విస్తీర్ణంలో "క్యాపిటల్ స్క్వేర్" బి బ్లాక్ అపార్ట్‌మెంట్‌తో కూడిన స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 40 వెడల్పు రోడ్డు -218 అడుగులు, దక్షిణం: శ్యామలా కిషోర్ రెడ్డికి సంబంధించిన స్థలం - 115 అడుగులు, పశ్చిమం: 40 అడుగుల వెడల్పు రోడ్డు -214.6 అడుగులు, ఉత్తరం: ప్లాట్ నం. 64, 77- 115 అడుగులు. ఈ సరిహద్దుల్లో 2764.16 చదరపు గజాలు లేదా "క్యాపిటల్ స్క్వేర్" అపార్ట్‌మెంట్‌తో కూడిన స్థలం 2311.11 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది. షెడ్యూల్: బి: 2764.16 చదరపు గజాలలో 46 చదరపు గజాలు లేదా 38.46 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఒక అవిభాజ్య మరియు అనిర్దేశిత వాటా సైట్, దానితో పాటు ఒక ఫ్లాట్ నెం. 508 క్యాపిటల్ స్క్వేర్ అపార్ట్‌మెంట్‌లోని బి బ్లాక్‌లోని నాల్గవ అంతస్తులో 1250 చదరపు అడుగుల ఫ్లింత్ ఏరియాతో మరియు కామన్ ఏరియా మరియు ఒక కార్ పార్కింగ్ ఏరియా మరియు అన్ని ఉపకరణాలతో సహా ఉన్నది. సరిహద్దులు: తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం మరియు కామన్ స్టెయిర్‌కేసు, పశ్చిమం: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ఖాళీ ప్రదేశం. | | |

ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్, తేది: 26-06-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


## వైసీపీ పేరు తీసేసి రప్పా రప్పా అని పెట్టుకోవాలి..

**- మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి**



**అమరావతి, జూన్25 (నినాదం న్యూస్) :** చంద్రమోహన్ రెడ్డి వైసీపీ అధ్య క్షుడు మాజీ సీఎం జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన నెల్లూరులో మీడియాతో మాట్లాడారు. దళిత సోదరుడు సింగయ్యది, జగన్ చేసిన హత్యలేనని అన్నారు. ర్యాలీలో కాన్వాయ్ కింద పడితే తొక్కేసి వెళ్లిపోయారని విమర్శించారు. కనీసం దిగి బాధితుడిని ఆస్పత్రికి కూడా తరలించలేదని, సింగయ్యది ముమ్మాటికీ హత్యని సోమిరెడ్డి ఆరోపించారు.

**ముళ్లకంపల్లో పడేసి వెళ్ళిపోతారా..** తీవ్రంగా గాయపడిన సింగయ్యను ముళ్లకంపల్లో పడేసి వెళ్ళిపోతారా.. అంటూ జగన్‌పై సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ఇచ్చిన అనుమతికి మించి 9 గంటలు ర్యాలీ చేశారని, సీఎంగా జగన్ ఉన్నప్పుడు, బెట్టింగ్‌ల్లో డబ్బులు పోగొట్టుకుని ఆత్మహత్య చేసుకుంటే, విగ్రహాలు పెడతారా.. అని ప్రశ్నించారు. వైఎస్ఆర్ పార్టీ పేరు తీసేసి రప్పా రప్పా పార్టీ అని పెట్టుకోవాలని సూచించారు. అలాగే గొడ్డలిని పార్టీ సింబల్‌గా పెట్టుకోవాలన్నారు. ఈ ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్ సీరియస్‌గా తీసుకోవాలని కోరారు. జగన్ లాంటి వారి వల్ల దళితులు, గిరిజనుల ప్రాణాలకు హానీ కలుగుతోందన్నారు. ఈ దేశ చరిత్రలో రూ. 43 వేల కోట్ల కుంభకోణంలో జగన్ నిందితుడని సోమిరెడ్డి అన్నారు.

**90 కిలోమీటర్ల రోప్ పార్టీని పెట్టాలా..**

జగన్ పర్యటనలో 679 మంది పోలీసులను పెడితే ఇంకా బందోబస్తు సరిపోలేదని విమర్శలు చేస్తున్నారని, 90 కిలోమీటర్ల రోప్ పార్టీని పెట్టాలా అని సోమిరెడ్డి ప్రశ్నించారు. జగన్‌కు సిగ్గూ శరం ఉండాలన్నారు. జగన్ కోసం వచ్చిన అభిమానిని నిలువునా ప్రాణాలు తీశారని దుయ్యబట్టారు. ఆయన కారులో ఉన్న పెద్దిరెడ్డి కారు కింద పడితే అలాగే వదిలేసి వెళుతారా అని ప్రశ్నించారు. జగన్ పర్యటనలో ముగ్గురు చనిపోయారని, జగన్ తీసుకున్న అనుమతి ఒకటి.. చేసింది మరొకటని విమర్శించారు. జగన్ హయాంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్‌లను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని, ఒక సీఎం అనుకుంటే ఎంత అవినీతి చేయొచ్చో.. మద్యం కుంభకోణాన్ని చూస్తే అర్థమవుతోందన్నారు.

**సిట్ అధికారులు మొత్తం బయటకు తీస్తారు..**

జగన్ మద్యం కుంభకోణం రూ.3,200 కోట్లు అని, సిట్ అధికారులు మొత్తం బయటకు తీస్తారని సోమిరెడ్డి అన్నారు. ఈ కేసును పక్కదోవ పట్టించాలని చూస్తున్నారని, చనిపోయిన ఓ వ్యక్తిని పరామర్శించడానికి 96 కిలోమీటర్ల ర్యాలీనా అని ప్రశ్నించారు. షర్మిలా రెడ్డి తన సోదరుడు జగన్‌పై బాగానే పోరాడుతున్నారని, అభినందనీయమని అన్నారు. అయితే.. యాభై ఏళ్ల వెనక్కి వెళితే... కాంగ్రెస్ తెచ్చిన ఎమర్జెన్సీ చరిత్ర తెలుసుకోవాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచించారు.

## సిట్ విచారణకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గైర్హాజరు



**విజయవాడ జూన్25 (నినాదం న్యూస్) :** ఏపీ మద్యం కుంభకోణం కేసులో సిట్ అధికారులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఇప్పటికే ఈ కేసులో తొమ్మిది మందిని అరెస్ట్ చేసి.. వారిని విచారిస్తున్నారు. తాజాగా ఈ కేసుకు సంబంధించి మాజీ మంత్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. లిక్కర్ స్కామ్ కేసులో బుధవారం సిట్ ఎదుట విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే సిట్ విచారణకు మోహిత్ రెడ్డి గైర్హాజరయ్యారు. విచారణకు హాజరు కావటానికి మూడు రోజుల సమయం కావాలని కోరారు. ఈ కేసులో ఆయన ఏ-39గా ఉన్నారు. కాగా ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఇప్పటికే ఏసీబీ కోర్టులో మోహిత్ రెడ్డి పిటిషన్ వేశారు. ఈరోజు ఈ పిటిషన్‌పై న్యాయస్థానం విచారణ చేయనుంది.

**ఈ కేసులో తండ్రీ కొడుకుల పాత్ర...**

మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, మాజీ మంత్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, అతని బినామీగా చెప్పుకుంటున్న వెంకటేశ్ నాయుడును సిట్ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో వారి పాత్ర ఉన్నట్లు రిమాండ్ రిపోర్టులో అధికారులు నిర్ధారిస్తూ కోర్టుకు నివేదికను సమర్పించారు. చెవిరెడ్డిని అరెస్ట్ చేసిన సమయంలోనే అతడి కుమారుడు మోహిత్ రెడ్డిని కూడా ఏ39గా ఇందులో చేర్చారు. మద్యం కుంభకోణం కేసులో తండ్రీ కొడుకుల పాత్ర ఉన్నట్లు నిర్ధారించారు. అయితే ముందస్తు బెయిల్ కోసం గత శుక్రవారం విజయవాడ ఏసీబీ కోర్టులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పిటిషన్ వేశారు.

### అభివృద్ధి పనులకు అవసరమైన
# ఇసుక అందుబాటులో ఉంచాలి..

**-మైనింగ్ శాఖ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్.**



**ఖమ్మం, జూన్25(నినాదం న్యూస్):** జిల్లాలో అభివృద్ధి పనులకు అవసరమైన ఇసుక అందుబాటులో ఉంచాలని, ఎక్కడా కొరత రావడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో బుధవారం మైనింగ్, వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జరిగే ప్రభుత్వ అభివృద్ధి, ప్రాధాన్యత కార్యక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లో ఇసుక కొరతరాకుండా టిజిఎండిసి చూసుకోవాలని అన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి అవసరమైన ఇసుక వివరాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు టి.జి.ఎం.డి.సి. కు అందించాలని, నేరుగా వర్క్ సైట్ వద్ద అవసరమైన మేర ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. టి.జి.ఎం.డి.సి. ఖమ్మం క్రొత్త బస్టాండ్ దగ్గర డిగ్రీ కళాశాల ఎదురుగా సాండ్ బజార్ ఏర్పాటు చేసిందని, అదే రీతిలో డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు మధిర మార్కెట్ యార్డు, పాలేరు తహసిల్దార్, కూసుమంచి ఎంపిడిఓ కార్యాలయం, సత్తుపల్లి మార్కెట్ యార్డు వద్ద సాండ్ బజార్ల ఏర్పాటు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సాండ్ బజార్ ల నిర్వహణ స్వయం సహాయక మహిళా సంఘాలకు అప్పగించడం వల్ల, నెలలో ఇసుక అమ్మకం ఎంత, నెలకు ఎంత ఆదాయం వారికి సమకూరుతుందో నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో జరిగే ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు నిబంధనల ప్రకారం జీరో పర్మిట్ విధానం పటిష్ఠంగా అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మైన్స్ ఏడి సాయినాథ్, టిజిఎడిసి పీవో జి. శంకర్ నాయక్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు..

- నగరంలో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
- సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి.
- సీసీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల.



**ఖమ్మం, జూన్25 (నినాదం న్యూస్):** అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 4వ డివిజన్ రాజీవ్ నగర్ గుట్ట ప్రాంతంలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ 4వ డివిజన్ రాజీవ్ నగర్ గుట్ట ప్రాంతంలో అవసరమైన విద్యుత్ లైన్లు వేసేందుకు నిధులు చెల్లించామని, స్థానిక అధికారులు దగ్గరుండి సరిగ్గా పని చేయించుకోవాలని అన్నారు. నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. 6వ డివిజన్ లో ప్రజలందరి భాగస్వామ్యంతో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పనులు వానలు రాకముందే పూర్తి చేయాలని, డ్రెయిన్ నిర్మాణ పనులు ప్రాధాన్యతగా చేపట్టాలని అన్నారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ అన్ని డివిజన్ లలో అమలు చేయాలని, వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పేదలు నివసించే ప్రాంతాల్లో అధిక శ్రద్ధతో ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేయాలని అన్నారు. నగరంలో పెండింగ్ అంతర్గత రోడ్లు, డ్రెయిన్ నిర్మాణ పనులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వర్షాకాలం ముగిసిన తర్వాత వాటిని మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. డివిజన్ ను పరిశుభ్రంగా ఉంచుకోవడం, పెద్ద ఎత్తున మొక్కలు నాటి పచ్చదనం పెంచడం బాధ్యతగా చేయాలని, ఖాళీ స్థలంలో నీరు నిల్వ ఉండకుండా, చెత్త పేరుకొని పోకుండా చూడాలని, ప్రైవేట్ ఖాళీ స్థలాలకు ఫెన్సింగ్, గ్రౌండ్ లెవెలింగ్ వంటి పనులు చేపట్టాలని భూ యజమానులకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ డివిజన్ లో అంతర్గత రోడ్లు, డ్రెయిన్ నాణ్యతతో నిర్మించుకోవాలని అన్నారు. మన ఇంటి ముందు చెత్త వేయవద్దని, కార్పొరేషన్ అధికారులకు సహకరించాలని అన్నారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, ప్రజలు తమ వంతు బాధ్యత నెరవేర్చాలని అన్నారు. నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూలి 580 మీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులకు 50 లక్షల రూపాయలతో నేడు శంకుస్థాపన చేశామని అన్నారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు రోడ్డు విస్తరణ పనులు, పేయింటింగ్ పనులు, పారిశుధ్య నిర్వహణ కోసం నూతన వాహనాలను కొనుగోలు చేశామని అన్నారు. నగరంలో ప్రజలకు ప్రాథమిక వసతుల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, పబ్లిక్ హెల్త్ ఇఇ వి.రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం. ఆర్డీఓ నరసింహారావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### మాదక ద్రవ్యం రహిత సమాజమే
# విద్యార్థుల లక్ష్యం కావాలి
## టౌన్ ఏసీపీ రమణమూర్తి



**ఖమ్మం,జూన్ 25(నినాదం న్యూస్):** అంతర్జాతీయ మాదక ద్రవ్యం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కారించుకొని బుధవారం ఖానాపురం హవేలీ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు పెయింటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ముఖ్యతిదిగా కార్యక్రమంలో పాల్గొన్న టౌన్ ఏసీపీ రమణమూర్తి మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వాడకంతో కలిగే నష్టాలపై వివరించారు. మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని సూచించారు. మత్తు పదార్థాలు అలవాటుపడి యువత మేధాశక్తిని వృథా చేసుకోవద్దని, డ్రగ్స్ ఒకసారి వాడినా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని, డ్రగ్స్ వినియోగాన్ని యూత్ సోషల్ స్టేటస్, ఫ్యాషన్గా ఎంచుకోవడం దురదృష్టకారమని అన్నారు. దీనిద్వారా విలువైన జీవితాలు నష్టపోతారని గ్రహించాలని ఆయన అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్ భానుప్రకాశ్ ,స్కూల్ ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో ఆరు నెలల లక్ష్యాలను నిర్ధేశించుకుని పని చేయాలి
## నిజామాబాద్ సిపి సాయి చైతన్య



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 25 (నినాదం న్యూస్) :** ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాబోయే ఆరు నెలల కాలానికి నేరాల నియంత్రణకు ప్రణాళికల ప్రకారం పని చేయాలని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి సాయి చైతన్య పిలుపు నిచ్చారు. నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కార్యాలయంలో బోదన్ డివిజన్ పోలీస్ అధికారులతో నెరాల నియంత్రణపై నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ నేరాల నియంత్రణకు ప్రతి పిఎస్ పరిధిలో బందోబస్తును సమర్థవంతంగా నిర్వహించి, సిబ్బందికి సంబంధించి వెల్పేర్ కోసం యాక్షన్ ప్లాన్ నిర్వహించాలని కోరారు. చోరీల విషయంలో ట్రేండ్ ను అర్థం చేసుకోని పెట్రోలింగ్ చేయాలని సుచించారు. రోడ్డు ప్రమాధాల నివారణకు గుర్తించిన బ్లాక్ స్పాట్ పై శ్రద్ధ చూపాలని కోరారు. పెండింగ్ కేసుల పరిశోధన పూర్తి చేయాలని, కోర్టు కేసుల పరిష్కారం దిశగా పనిచేస్తు, మహిళల భధ్రతకు చర్యలు గైకోనాలని సూచించారు. సైబర్ మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తు గేమింగ్ యాప్ లతో పాటు మట్కా, గ్యాంబ్లింగ్, గంజాయి లాంటి చట్ట వ్యతిరేక కార్యాకలపాలపై తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. డయల్ 100 పిర్యాదులపై సత్వరం స్పందించాలని అన్నరు. ఈ సమావేశంలో నిజామాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి తో పాటు ఎ.సి.పిలు, సి.ఐలు, ఎస్.ఐలు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ శ్రీ శ్రీశైలం పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన సేవలు అందించాలి

- కిచెన్‌లో మెనూ ప్రకారం భోజనం రుచికరంగా తయారు చేయాలి
- డ్రగ్స్ (మందులు) కొరత ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలి.
- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్





**ఖమ్మం, జూన్25(నినాదం న్యూస్):** మెరుగైన సేవలతో ప్రజల్లో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, బుధవారం ఉదయం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న టాయిలెట్స్, దయాలసిస్ వార్డు, ఫార్మసీ స్టోర్, జనరల్ వార్డు, కిచెన్ లను తనిఖీ చేసి, ఆసుపత్రిలోని రోగులతో కలెక్టర్ మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పురుషుల మెడికల్ వార్డు లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు, ఏ ఇబ్బందితో ఆసుపత్రికి వచ్చింది, డాక్టర్లు చూశారా, మందులు ఇచ్చారా, పరీక్షలు చేస్తున్నారా, నర్సులు, సిబ్బంది సేవలపై రోగులను అడిగి కలెక్టర్ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మనం మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రి ప్రాంగణం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుద్ధ్యం అంశంలో ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలు లేదని, అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఫార్మసీ స్టోర్ లో అన్ని రకాల డ్రగ్స్ ( మందులు) అందుబాటులో ఉండాలని, ఏ డ్రగ్ స్టాక్ చివరికి వచ్చినా లేఖ రాసి వదిలేయ కుండా వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని, వైద్య శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు ఫాలో అప్ అవుతూ ఆసుపత్రిలో మందుల స్టాక్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆసుపత్రిలో కిచెన్ విభాగంపై ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం రుచి, శుచికరమైన ఆహారం అందించాలని, ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆసుపత్రిలో ఉన్న ల్యాబ్ ద్వారా అవసరమైన రోగులకు రెగ్యులర్ గా నిర్ధారణ పరీక్షలు జరపాలని, పరీక్ష ఫలితాలను సకాలంలో అందించాలని అన్నారు. పరీక్షల రిజిష్టరు ను పరిశీలించి, ఏ ఏ పరీక్షలు చేపడుతున్నది, ఫలితాలు ఇస్తున్న వివరాలు పరిశీలించారు. పరీక్షల కిట్ల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ఎటువంటి పరీక్షల నిమిత్తం రాయవద్దని కలెక్టర్ తెలిపారు. సమయపాలన పాటించాలని, అనుమతి లేకుండా గైర్హాజరు కారాదని అన్నారు. ఈ ఆకస్మిక తనిఖీ సమయంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. బి. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ డా. రాంప్రసాద్, డా. రాంబాబు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

### ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన
# జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య



**ఖమ్మం,జూన్ 25(నినాదం న్యూస్):** రఘునాధపాలెం మండలం లోని పలు గ్రామాలలో ఉన్నటువంటి ఎరువుల దుకాణాల్లో జిల్లా వ్యవసాయ అధికారి బుధవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఎరువుల డీలర్ యూరియా మరియు డిఏపి స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ పిఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని సూచించారు. రైతులకు అవసరానికి తగినట్లు మాత్రమే యూరియా అమ్మకాలు జరపాలని యూరియా ఫార్మర్స్ రిజిస్టర్ నిర్వహించాలని సూచించడం జరిగింది.

# కేసీఆర్ నియంత... రేవంత్ ప్రజల మనిషి.: మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య



**ఖమ్మం,జూన్ 25(నినాదం న్యూస్):** ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటికీ.. సామాన్యుడిలా జీవితం గడుపుతున్న కమ్యూనిస్ట్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య తాజా, మాజీ సీఎంలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ అన్నీ నేనే అనే పద్ధతిలో, ఒక నియంతలా వ్యవహరించారని ఆరోపించారు. ఆయన మంత్రులను, ఎమ్మెల్యే లను, పార్టీ నేతలను ఎవ్వరినీ దగ్గరకు కూడా రానివ్వడని తెలిపారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి జనాలతో మమేకం అవుతున్నారని, రేవంత్ ప్రజల మనిషి అంటూ కొనియాడారు. తమ జిల్లాకు చెందిన పలు సమస్యలను ఆయనకు వివరించేందుకు తగిన సమయం ఇచ్చారని హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని.. వందల ఎకరాలు ఉన్నవారికి కూడా రైతుబంధు ఇచ్చారని, లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని ఏళ్లు గడిపారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుబంధు పదుల ఎకరాలు ఉన్నవాళ్లకు ఇవ్వకుండా ఆపేశారని.. ఆది మంచి నిర్ణయం అని, పేద ప్రజలకు మాత్రమే సంక్షేమ పథకాలు అందించడం మంచి విషయం అని గుమ్మడి నర్సయ్య తెలియజేశారు. మాజీ సీఎం కేసీఆర్ అన్నీ నేనే అనే పద్ధతిలో, ఒక నియంతలా వ్యవహరించారని ఆరోపించారు. ఆయన మంత్రులను, ఎమ్మెల్యే లను, పార్టీ నేతలను ఎవ్వరినీ దగ్గరకు కూడా రానివ్వడని తెలిపారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి జనాలతో మమేకం అవుతున్నారని, రేవంత్ ప్రజల మనిషి అంటూ కొనియాడారు. తమ జిల్లాకు చెందిన పలు సమస్య లను ఆయనకు వివరించేందుకు తగిన సమయం ఇచ్చారని హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని.. వందల ఎకరాలు ఉన్నవారికి కూడా రైతుబంధు ఇచ్చారని, లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని ఏళ్లు గడిపారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుబంధు పదుల ఎకరాలు ఉన్నవాళ్లకు ఇవ్వకుండా ఆపేశారని.. ఆది మంచి నిర్ణయం అని, పేద ప్రజలకు మాత్రమే సంక్షేమ పథకాలు అందించడం మంచి విషయం అని గుమ్మడి నర్సయ్య తెలియజేశారు..

### మహిళలు ఆర్థికంగా ఎదగడానికి
# డ్వాక్రా సంఘాలు తోడ్పడుతాయి
## మెప్మా అధికారులు



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 25 (నినాదం న్యూస్) :** మహిళలందరూ ఆర్థికంగా ఎదగడానికి డ్వాక్రా సంఘా లు ఎంతగానో తోడ్పడుతా యని మెప్మ అధికారులు సూచించారు. ఇందిరా శక్తి వంటి పథకాలను సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా మహిళలందరు ఎదగాలని సభ్యులందరికీ తెలిపారు. నగరంలోనీ ఇందిరా క్రాంతి భవనం 41వ డివిజన్ లో రాజీవ్ ఇంద్ర ప్రియదర్శిని సమైక్య 14వ మహాజన సభ నిర్వహించారు. సర్వ సభ్య సమావేశానికి హాజరయినా సభ్యులందరీ చే ప్రార్ధన గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమానికి డిఎంసీ మాధురిలత, టిఎంసీ శోభారాణి, సిఓ అర్చన ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అతిథులను సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆర్పీ స్వర్ణలత 2024-2025 ఆర్థిక సంవత్సరం సమైక్య ఆదాయ వ్యయాలు లాభాల గురించి 20 గ్రూపుల సభ్యులకు వివరించారు. నూతన ఓబీలను సంఘ సభ్యులు ఎన్నుకన్నారు. అధ్యక్షురాలుగా డి సుశీల, కార్యదర్శిగా గౌసియా బేగం, కోశాధికారిగా రేఖ, ఉపాధ్యక్షురాలుగా నర్సు బై, సహాయ కార్యదర్శిగా ప్రమీలను సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఓబీ లను సన్మానించారు. నూతనంగా ఎన్నుకోబడిన ఓబీ లచే ప్రమాణ స్వీకారం చేయించారు. సమైక్యని లాభాల బాటలో ఎదగాడినికి కృషి చేస్తామని ఓబీలు ప్రమాణ స్వీకారం చేసారు. ఈ సందర్భంగా మెప్మా సిబ్బంది మాట్లాడుతూ మహిళలందరూ ఆర్థికంగా ఎదగడానికి డ్వాక్రా సంఘాలు ఎంతగానో తోడ్పడుతాయని ఇందిరా శక్తి వంటి పథకాలను సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా మహిళలందరు ఎదగాలని సభ్యులందరికీ సూచించడం జరిగింది రాజీవ్ ఇందిరా ప్రియా దర్శిని సమైక్య లాభాల బాటలో ఉండడాన్ని గమనించి సభ్యులందరినీ ప్రోత్సహించి శుభాకాంక్షలు తెలిపారు .14 వసంతాలు విజయవంతగా పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘ సభ్యులందరికి టిఫిన్ బాక్సలను బహుకరించారు.

# బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన ఎంపి అరవింద్



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 25 (నినాదం న్యూస్) :** ఈ నెల 29న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ మైదానంలో జరిగే పసుపు రైతుల బహిరంగ సభ స్థలాన్ని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ పరిశీలించారు. నగరం లో పాలిటెక్నిక్ మైదానంలో సభ ఏర్పాట్లను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, జాతీయ పసుపు బోర్డు చైర్మెన్ పల్లె గంగారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు కులచారి దినేష్ లతో కలిసి బుదవారం సాయంత్రం పరిశీలించారు. అదివారం జిల్లా కేంద్రంలో జాతీయ పసుపు బోర్డు కార్యాల యం ప్రారంభం సందర్భంగా రైతుల సమ్మేళనం ( బహిరంగ సభ) జరుగనుంది. ముఖ్య అతిధిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గోనే సభ ప్రాంగణంతో పాటు భధ్రత ఎర్పాట్లను సమీక్షించారు. వారి వేంట నిజామాబాద్ ఎసిపి రాజా వేంకట్ రెడ్డి, ఇతర అధికారులు, పార్టి నాయకులు ఉన్నారు.

# చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం

**-ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య.**

**విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ.**

**-పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**



**ఖమ్మం, జూన్25 (నినాదం న్యూస్):** చదువు తోనే సమా జంలో ఉన్నత స్థానం సాధిం చవచ్చని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం చింతకాని మం డలం వందనం గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ స్కూల్ పరిసరాలు, పిల్లల టాయిలెట్స్, వంటగది, పాఠశాల నందు తరగతి గదులు తిరు గుతూ, విద్యా బోధన ప్రక్రియను పరిశీలించారు. పాఠశాలలో మొ దటి తరగతి, ఐదవ తరగతి క్లాస్ రూంలోకి వెళ్లి ఉపాధ్యాయురాలు ఇంగ్లీష్ బోధిస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులతో కలెక్టర్ ఇంగ్లీష్ లో మాట్లాడారు. పూర్తి స్థాయిలో పాఠ్య పుస్తకాలు వచ్చాయా అని అడిగి తెలుసు కున్నారు. విద్యార్థు లకు కొత్త వర్క్ బుక్స్ లను కలెక్టర్ పంపిణీ చేశారు. నాణ్యమైన విద్యా బోధనతో పాటు విద్యార్థులకు మెరుగైన వస తులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జీవితంలో నిరే ్దశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగు దల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికా హారం తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అందిస్తున్నామని తెలిపారు. విద్యతోనే భవిష్యత్ బాగుంటుందని, తల్లిదం డ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని తమ పిల్లలు బాగా చదవాలని పాఠ శాలలకు పంపుతుం టారని, విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశ యాలను నెరవేర్చే విధంగా బాగా చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాల న్నారు. కష్టపడి చదివే విద్యతోనే భవిష్య త్తులో గొప్ప ఉద్యో గాలు సాధించుకోవచ్చు అని అన్నారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిల్లలకు వడ్డించే మధ్యాహ్న భోజనం అన్నం, కూరలు, కోడిగుడ్డు నాణ్యతను పరిశీలించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారా యణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

### కాంగ్రెస్ పార్టీలో
# కష్టపడ్డ వారికే పదవులు
**రాంభూపాల్,రామకృష్ణ లకు సన్మానం**



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్25(నినాదం న్యూస్):** పార్టీలో కష్టప డ్డ వారిని గుర్తించి పదవులు ఇస్తుంది అనడానికి నిజామాబాద్ నగరానికి చెందిన ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా రాంభూపాల్ కు, క్రమశిక్షణ కమిటీ సభ్యుడిగా రామకృష్ణకు పదవులు దక్కడం నిదర్శనమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో నూతనంగా పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమింపబడిన రాంభూపాల్ కు, క్రమశిక్షణ కమిటీ సభ్యుడు రామకృష్ణను ఘనంగా సన్మానిం చారు. వారు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో వివిధ పదవులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ధన్యవా దాలు తెలిపారు. రామ్ భూపాల్,రామకృష్ణ మాట్లాడుతూ కాం గ్రెస్ పార్టీ అధిష్టానం మాపై నమ్మకంతో ఈపదవులు ఇచ్చి నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేస్తూ వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం సాధించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, నవాజ్,ప్రీతం,మాజీ ఫ్లోర్ లీడర్ రాజేంద్ర ప్రసాద్,మాజీ కార్పొరేటర్ విజయ,కొండపాక రాజేష్,లవంగ ప్రమోద్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
## వైద్యాధికారి సంఘమిత్ర



**ఆళ్లపల్లి జూన్ 25 నినాదం న్యూస్ ) :** ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ వైద్యాధికారి సంఘమిత్ర అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని మర్కోడు సబ్ సెంటర్ పరిధిలోని పాతూరు గ్రామంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. సిబ్బంది ఇంటింటి జ్వర సర్వే చేసి 54 మంది వ్యాధిగ్రస్తుల నుంచి రక్త నమూనాలను సేకరించారు. నీటితోట్లలో నీటి నిలువ లేకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. తదనంతరం వ్యాధిగ్రస్తులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, హెల్త్ అసిస్టెంట్ నరేష్, శ్రీధర్ బాబు, ఆశాలు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా బంజారా సేవ నూతన కమిటీని సన్మానించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 25 (నినాదం న్యూస్) :** సిరికొండ మం డలం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నూతన కమిటీ నిజామా బాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డిని బుధవారం మర్యా దపూర్వకంగా కలిసారు. అనంతరం నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ, నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డెలికేట్ శేఖర్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రన్న, జిల్లా ఎస్టీ సెల్ కాంగ్రెస్ నాయకులు మాలావత్ సంతోష్ నాయక్, శివాజీ నాయక్ ,చందర్ నాయక్, రవి నాయక్, మోజీరా నాయక్, రవి నాయక్, జీవన్ నాయక్, మోహన్ నాయక్, రూప్ సింగ్ మోహన్లాల్ ,బాలసింగ్, రాంరెడ్డి, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘము సిరికొండ మండలం నుతన కమిటీ అధ్యక్షుడు బాధవత్ రూప్ సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి మాలవత్ రవి నాయక్, ఉపాధ్యక్షులు గుగ్లోత్ బాలరాజ్ నాయక్,గణేష్ నాయక్, కార్యదర్శి పిపావత్ రమేష్ నాయక్, కోశాధికారిగా కేతావత్ బధ్య నాయక్, సిరికొండ మండల బంజార సేవా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు పెంచడంలో ఖమ్మం జిల్లాని ఆదర్శంగా నిలుపాలి

**వన మహొత్సవానికి నర్సరీలలో మొక్కలు సిద్ధం చేయండి.**

**మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకుప్రత్యేక కార్యచరణ.**

**చింతకాని మండలం వందనం గ్రామంలోని నర్సరీని సందర్శించి మొక్కలను పరిశీలించిన కలెక్టర్**



**ఖమ్మం, జూన్25(నినాదం న్యూస్):** పచ్చ దనం పెంపొందించేందుకు నిర్వహించే వన మహొత్సవం కార్యక్రమంలో విస్తృ తంగా మొక్కలు నాటేందుకు సంబంధిత శాఖల అధికారులు మొక్కలు సిద్ధం చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్ చింతకాని మండలంలో బుధవారం పర్యటించారు. వందనం గ్రామంలోని నర్సరిని సందర్శించి, నర్సరీ అంతా కలియతిరిగి మొక్కలను పరిశీలిం చారు. జిల్లాలో వన మహొత్సవంలో భాగంగా నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు ప్రతి గ్రామంలో వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేయాలని, మొక్కల సంరక్షణకు చేయాల్సిన కార్య చరణ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మొక్కలు పెంచడంలో ఖమ్మం జిల్లాకు ఆదర్శంగా నిలపాల న్నారు. గతం కంటే స్పష్టమైన మార్పు కనిపించాల న్నారు. వన మహొత్సవం కార్యక్రమం క్రింద జిల్లాలో ప్రతి శాఖ, వారికి కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సం రక్షణకు అవసరమైన ట్రీ గార్గ్ మొదలైన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ప్రతి శాఖ ఏ మొక్కలు నాటుతున్నామో స్పష్టమైన రికార్డు నిర్వహించాలన్నారు. 2 మీటర్ల ఎత్తు కంటే చిన్న మొక్కలు పెట్టడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు. మొక్కలు నాటే స్థలం ట్యాగ్ చేసి పెట్టుకో వాలని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధి. లో లక్ష్యం చేరుకునేందుకు అవసరమైన మేర గుంతల తవ్వకం పనులు ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వన మహొత్సవం కార్యక్రమం క్రింద సర్వైవల్ రేట్ అధికంగా ఉండే మొక్కలు నాటడానికి ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ తెలి పారు. పట్టణ ప్రాంతాల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని అన్నారు. వార్డు అధికారులు తమ వార్డు పరిధిలో మొక్కలునాటడం వాటి సంరక్షణకు బాధ్యతలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వన మహొత్సవం కార్యక్రమం క్రింద ఇళ్లకు పంపిణి చేసే మొక్కల పెంపకం సైతం అధికారులు పరిశీలించాలని మొక్కలు నాట డంతో పాటు వాటి సంరక్ష ణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం కలెక్టర్, వందనం గ్రామం లోని స్వయంభు శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంను దర్శించుకున్నారు. ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిం చారు. ఆలయ పండితులు ఆశ్వీరాదం ఇచ్చి స్వామివారి శేషవస్త్రం, తీర్థాప్రసాదాలు కలెక్టర్ కు అందించారు. కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, చింతకాని ఎంపిడివో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చెల్లని చెక్కు ఇచ్చిన కేసులో ఒకరికి జైలు

**కోదాడ, జూన్ 25(నినాదం న్యూస్):** తాను తీసుకున్న అప్పు కింద చెల్లని చెక్కు ఇచ్చిన కేసులో ఒకరికి 6 నెలల జైలు శిక్ష విధిస్తూ కోదాడ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ తీర్పు వెలువరించారు. ఈ సంఘటన కు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కోదాడ కు చెందిన శ్రీరామ్ కృష్ణ అనే వ్యక్తి నుండి ఉల్లెందుల శంకర్ అనే వ్యక్తి తన అవసరాల నిమిత్తం డబ్బు అప్పుగా తీసుకున్నాడు. ఆ అప్పు తిరిగి చెల్లించాలని కృష్ణ కోరగా పట్టించుకొని శంకర్ చివరకు 3లక్షల 50 వేల రూపాయలకు చెక్కు ఇచ్చాడు. ఆ చెక్కు బ్యాంక్ లో చెల్లకకపోవడం తో కృష్ణ కోర్టు ను ఆశ్రయించాడు. ఈ కేసును విచారించిన ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. భవ్య బుధవారం తీర్పు వెలువరించారు. ఇచ్చిన చెక్కు తాలూకా 3లక్షల 50 వేలు కృష్ణ కు ఇవ్వాలని, చెల్లని చెక్కు ఇచ్చినందుకు 6 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో కృష్ణ తరుపున సీనియర్ న్యాయవాది దేవబత్తిని నాగార్జున రావు తన వాదనలు వినిపించారు.

# అక్రమ కిడ్నీ మార్పిడీల ముఠా అరెస్ట్

- ఫోర్జరీ సంతకాలతో తప్పుడు రిపోర్టు
- పదిమందికి పైగా కిడ్నీల మార్పిడి
- ఆరుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, నలుగురు పరారీ
- వివరాలు వెల్లడించిన డిఎస్పి శ్రీధర్ రెడ్డి

**కోదాడ జూన్ 25: (నినాదం న్యూస్):** మనిషిలో అత్యంత విలువైన అవయవం కిడ్నీ. ఇదే అదునుగా భావించిన కొందరు కిడ్నీ మార్పిడి దందాకు తెర లేపారు. కిడ్నీ మార్పిడి చేస్తామని లక్షల్లో డబ్బులు వసూలు చేసి మోసం చేసిన సంఘటన ఇటీవల కోదాడ పట్టణంలో చోటుచేసుకుంది. కేసును చాలెంజ్ గా తీసుకున్న కోదాడ పోలీసులు కిడ్నీ మార్పిడి ముఠా గుట్టురట్టు చేశారు. ఫోర్జరీ సంతకాలతో బ్లడ్ శాంపిల్, డిఎన్ఏ టెస్ట్ తప్పుడు రిపోర్టు సృష్టించి లక్షల్లో డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్న పదిమంది వ్యక్తుల్లో ఆరుగురును పోలీసులు పట్టుకున్నారు. బుధవారం డిఎస్పి శ్రీధర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...గత సంవత్సరం డిసెంబర్ నెలలో కోదాడ పట్టణములోని శ్రీరంగాపురంకు చెందిన సత్తూరి నరేష్ కు విజయవాడలో కిడ్నీ మార్పిడి చికిత్స చేస్తామని చెప్పి అధికారులతో ఫోర్జరీ సంతకాలు, తప్పుడు స్టాంపులను సృష్టించి క్లియరెన్స్ సర్టిఫికెట్ల పై 22 లక్షల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకొని కిడ్నీ డయాలసిస్ సెంటర్ లో



ఆపరేషన్ చేసే సమయంలో డాక్టర్ కు డబ్బులు ఇవ్వకుండా వెళ్ళిపోయారని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం పదిమందికి కిడ్నీ మార్పిడి చికిత్స చట్ట విరుద్ధంగా చేశారని తెలిపారు. కడుపూరి తాతారావు, కొండం రమాదేవి, బొందిలి పృధ్వి రాజు, కొడాలి బాబురావు, కందుకూరి విష్ణువర్ధన్, మహమ్మద్ సర్దార్ లను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. మిగతా నలుగురు పరారీలో ఉన్నారని అన్నారు. ఈ ఆరుగురిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించడం జరిగిందని పేర్కొన్నారు. వీరి దగ్గర నుండి ఏడు సెల్ ఫోన్లు, అధికారులకు సంబంధించిన ఆరు రబ్బర్ స్టాంపు లు, ఒక ఇంకుప్యాడ్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇట్టి కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సి సి ఎస్ శివకుమార్, కోదాడ పట్టణ సిఐ శివ శంకర్, ఎస్సై సుధీర్ కుమార్, సిబ్బందిని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అభినందించారు.

## మాదకద్రవ్యాలను పకడ్బందీగా అరికట్టాలి

- ఖానాపురం ఎస్ఐ రఘుపతి




**వరంగల్. జూన్ 25 (నినాదం న్యూస్):** దేశభవిష్యత్తును కుంగదీసే మాదకద్రవ్యాలను పకడ్బందీగా అరికట్టాలని వరంగల్ జిల్లా ఖానాపురం ఎస్ఐ సి హెచ్. రఘుపతి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఖానాపురం మంధలం బుధరావుపేట మోడల్ స్కూల్ విద్యార్థులకు డ్రగ్స్ దుర్వినియోగం వలన కలిగే అనర్థాలపై అవగాహన కలిగించారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి పోస్టర్స్ ను అవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ యువతపై దేశ భవిష్యత్ ఆధారపడి ఉందనే విషయం ప్రతి విద్యార్థి అర్థం చేసుకోవాలన్నారు. యువత చేడు వ్యసనాలకు అలవాటు పడకుండా సన్మార్గంలో పయనించి సమాజానికి ఉపయోగపడే విదంగా ఆదర్శంగా నిలువాలని వివరించారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడటం సమాజానికి చాలా నష్టం కలిగిస్తుందన్నారు. యుక్త వయసు పిల్లల్లో విపరీతమైన ఉత్సాహం ఉంటుంది. పలు రకాల సాహసాలు చేయాలని వారి మనసుఆరాటపడుతుందన్నారు. అది వారిని మత్తు పదార్థాల వైపు నడిపించే ప్రమాదం ఉందని అది పిల్లల తల్లిదండ్రులు గమనించి తగు సూచనలు చేయాలన్నారు. ఈసమావేశంలో బుధరావుపేట మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు ,పోలీసు సిబ్బంది వీరస్వామి,రమేష్ , సురేష్ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి సన్నిధిలో మహామృత్యుంజయ హెూమం



**కోదాడ (అనంతగిరి), జూన్ 25 (నినాదం న్యూస్):** తెలంగాణ శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిదిన అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో బుధవారం అమావాస్య సందర్బంగా మహా మృత్యుంజయ హెూమం నిర్వహించారు,. సమస్త ప్రజల అప మృత్యు భయ దోశాలు తొలగి, ఆరోగ్యముగా జీవించాలని హెూమం నిర్వహించినట్లుగా ఆలయ నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు పందిరి వీరయ్య, కొండపల్లి కిషన్ రావు, ట్రస్ట్ సభ్యులు యరసాని కుమార్, కక్కిరేణి ప్రభాకర్, ఐతనబోయిన వెంకటేశ్వర్లు, కత్రం సుధాకర్ రెడ్డి, గరిడేపల్లి ఉపేందర్, దాతలు నరసింహారావు, రమేష్ దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



**మల్హర్, జూన్ 25 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండల కేంద్రం మల్లారం గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీ చేలక రాజు తండ్రి చేలక కాంతయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిగా వారి ఆత్మ శాంతించాలని మల్లారం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిటిసి అవేర్నేని ప్రకాశరావు, సురునేని రవి, బలరాం ,సంపత్, కోరారు. మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి చేలక రాజును పరామర్శించారు.

## మోడీ పాలనలో అప్రకటిత ఎమర్జెన్సీ



**నర్సంపేట, జూన్ 25 (నినాదం):** మోడీ పాలనలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతున్నదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి అన్నారు. 1975 సంవత్సరాల క్రితం ఇందిరాగాంధీ దేశంలో విధించిన ఎమర్జెన్సీ 50 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా వ్యతిరేక దీనంగా సిపిఎం పట్టణ కమిటి సభ్యులు కామ్రేడ్ గడ్డమిది బాలకృష్ణ అధ్యక్షతన సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కుమార స్వామి మాట్లాడుతూ 1975జూన్ 25న నాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రజల ప్రజాస్వామ్య హక్కులను తుంగలో తొక్కి దేశంలో ఎమర్జెన్సీ విధించి ప్రతిపక్ష పార్టీల నేతలను, కార్యకర్తలను నిర్బంధించి నెలల తరబడి జైల్లో పెట్టారన్నారు. ప్రధానంగా సిపిఎం నాయకులపై తీవ్ర నిర్బందం ప్రయోగించారన్నారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు దేశంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేశాయన్నారు. పోరాటాలకు తలొగ్గి 21నెలల అమలులో ఉన్న ఎమర్జెన్సీనీ ఎత్తివేశారన్నారు. గత 10సంవత్సరాలుగా దేశంలో అధికారం లో ఉన్న మోడి ప్రభుత్వము ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కాలరాశి, ప్రతిపక్ష పార్టీల నేతలను, కార్యకర్తలను జైల్లో పెడుతూ నిర్భందన్ని ప్రయోగిస్తున్నారు. అప్రకటిత ఎమర్జెన్సీ నీ దేశంలో అమలు చేస్తూ, దొంగే దొంగా దొంగా అన్నట్లు నాటి ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా ప్రకటనలు ఇవ్వడం మోడి దివాలాకోరుతనానికి నిదర్శనమన్నారు. నాటి ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా మాట్లాడే నైతిక అర్హత మోడీకి లేదన్నారు .మన నాయకులు ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రస్తుతం దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వము అమలుచేస్తున్న అప్రకటిత ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా ప్రజలను పోరటాల్లోకి తీసుకురావాలని కుమారస్వామి పిలుపునిచ్చారు . ఈ సమావేశంలో పార్టీ నాయకులు బుర్రి ఆంజనేయులు,అన్వర్, కందికొండ రాజు, కార్తీక్, అనీల్, ఫరీద, విజయ, స్వప్న, నాగమణి, రుద్రప్రు లక్ష్మి కె. శ్రీనివసరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు భరోసా పేద ప్రజలకు వరం

- కాప్రా కార్పొరేటర్ స్వర్ణ రాజ్



**కాప్రా జూన్ 25 (నినాదం న్యూస్):** రైతు భరోసా పేద రైతులకు వరమని కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి అన్నారు . కాప్రా ఎమ్మార్వో కార్యాలయం ముందు రైతు నేస్తం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వ్యవసాయం దండగ కాదు పండుగని దేశానికి అన్నం పెట్టే రైతే రాజని అందుకు ప్రభుత్వం రైతులకు మంచి పథకాలు అందిస్తుందన్న రు. రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ చేస్తూ పేదింటి బిడ్డ ఆకలితో పస్తులు ఉండకుండా సన్నబియ్యంతో పేదోడి ఆకలి తీరుస్తున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగ శేషు, విటల్ నాయక్ ,పత్తి కుమార్, తోటకూర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎకరాకు 19వేలు రైతు భరోసా ఇవ్వాలి

**నర్సంపేట, జూన్ 25(నినాదం):** ఒక ఎకరా రైతు కు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ 19 వేల రూపాయలు ఇవ్వాలనిబీఆర్ఎస్ నర్సంపేట రూరల్ మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ అన్నారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశం నర్సంపేటలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత రైతు భరోసా ఎకరాకు రూ 15 వేలు ఇస్తాం అని చెప్పి ఇవ్వలేదన్నారు. రైతులకు ఎకరాకు రూ 19 వేలు బాకీ ఉన్నదని అట్టి రూపాయలు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత 2023-24 రబీ లో ఒక్కో ఎకరాకు 2500 ఇవ్వకుండా ఎగ్గోట్టారాన్నారు. మొత్తం నాలుగు సీజన్లకు కలిపి ఒక ఎకరా ఉన్న రైతుకు రైతు భరోసా 19 వేల రూపాయలు ప్రభుత్వం బాకీ ఉన్నదన్నారు. బాకీ ఉన్న రైతు భరోసా రూపాయలు రైతులకు వెంటనే రైతులకు ఇవ్వాలని మండల పార్టీ తరుపున ప్రభుత్వాన్ని సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహారాములు, క్లస్టర్ ఇన్చార్జి లు మోతే జై పాల్ రెడ్డి,మోతే పద్మ నాభా రెడ్డి,కోడారి రవి,మోటురి రవి,కందుల రాజి రెడ్డి,సంగెం శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



## ఏడాదిలో మూడు దఫాలుగా వరి పంట సాగు

- కౌలు రైతు బోళ్ళ భిక్షపతి ఆదర్శనీయం

**వరంగల్, జూన్ 25 (నినాదం న్యూస్):** ఏడాదిలో మూడు దపాలుగా (ఖరీఫ్ ,రబీ ,జైద్ కాలంలో ) వరి పంట సాగు చేసిన కౌలు రైతు బోళ్ళ భిక్షపతి రైతాంగానికి ఆదర్శంగా నిలిచాడు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన బోళ్ళ భిక్షపతి అనే కౌలు రైతు సంవత్సరంలో మూడు పంటలు అందులోను వరి పంట సాగు చేసి అందరినోట శభాష్ అనిపించుకున్నాడు. ఏడాది పంటకాలంలో వాతావరణానికి అనుకూలంగా వివిద రకాల పంటలు సాగు చేయడం సాధరణంగా చూస్తూంటాం. ఏడాదిలో మూడు పంటలు అందులోనూ వరి పంట సాగు చేయడం ఆరుదైన విషమయం. ఖరీఫ్ ,రబీ ,జైద్ మూడు సీజన్ లలో వరిపంట సాగు చేసి చూపడం రైతులు ఒకింత ఆశ్చర్యం వెలిబుచ్చారు. కాగా కొత్తూరు గ్రామానికి చెందిన బోళ్ళ భిక్షపతి ఖరీఫ్ లో వరిపంట సాగు చేశాడు. రబీలో 100రోజుల పంట వరి విత్తనాన్ని వేసి సాగు చేశాడు. రబీ వరి పంట ఏప్రిల్ మాసంలో కోత దశకు ముందే మూడవ పంట సాగుకు 1638రకం వరి విత్తనాన్ని వరి నారు పోసి సిద్ధం చేసుకున్నాడు. 20గుంటలలో మూడవ పంటగా 1638రకం వరి నాటు వేయడం జరిగిందన్నారు. ప్రస్థుతం వరి పంట బిర్రు పొట్ట దశలో ఉందని ,జులైలో మాసంలో వరి కొత దశకు చేరుకుని పంట నూర్పిడి చేయడం జరుగుతుందన్నారు. మూడవ పంట నూర్పిడి సమయానికి ఖరీఫ్ పంట సాగుకు గాను వరి నారు పోసుకునికి అందరి రైతులతో ఖరీఫ్ నాటు వేయడానికి సిద్ధంగా ఉండడం జరుగుతుందన్నారు. ఏడాదిలో వరిపంట మూడు పంటలు సాగు చేసి చూపిన కౌలు రైతు భిక్షపతి ఆదర్శంగా నిలిచాడు. మూడవ



పంటగా సాగు చేసిన వరి పంట పొలాన్ని గ్రామంలోని పలువురు రైతులు సందర్శించి భిక్షపతిని వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా కౌలు రైతు బోళ్ళ భిక్షపతి మాట్లాడుతూ గతంలో మూడు పంటలు పండించే వాడినని ప్రస్తుతం అదే విధానాన్ని అవలంబిస్తున్నట్లు తెలిపారు. మూడో పంట తీయడంలో వాతావరణం చాలా అనుకూలంగా ఉందని వరి పంట పొలానికి ఒకసారి డిఏపి, ఒకసారి పురుగు మందు పిచికారి చేయడం జరిగిందన్నారు. వర్షాకాలం పంట , యాసంగి పంట సాగు కంటే మూడవ పంట సాగు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతులు హర్షం వెలిబుచ్చారు. ప్రస్తుత పరిస్థితులలో కాలానికి అనుగుణంగా పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకొని ప్రతి రైతు రెండు పంటలతో పాటు మరో పంట తీస్తేనే రైతులు ఆర్థికంగా కోలుకునే పరిస్థితి ఉందని పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అబ్బరబోయిన లింగమ్మ, నర్సింహా ,కోరే రాములు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్

- అదనపు ఎస్పి రమేష్

**నల్లగొండ ప్రతినిధి, జూన్25(నినాదం నూస్) :** జిల్లా స్థాయి విద్యార్థులు క్రీడల్లో మంచి ప్రావీణ్యం సంపాదించి రాష్ట్రస్థాయి క్రీడలలో గెలుపొంది భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలని అదనపు ఎస్పీ రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం 2025- 26 సంవత్సరానికి గాను తెలంగాణ క్రీడా పాఠశాలలో నాలుగవ తరగతిలో ప్రవేశానికై మండల, జిల్లా,రాష్ట్ర స్థాయిలలో నిర్వహిస్తున్న విద్యార్థుల ఎంపిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 24, 25 న రెండు రోజులపాటు నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ స్టేడియంలో క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ ఎంపిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 24 న బాలికలకు, 25 న బాలురకు ఎంపికలు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి అదనపు ఎస్పీ రమేష్ హాజరై మాట్లాడుతూ జిల్లా




విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు ఎంపికై మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ పోటీలలో సుమారు 20 మంది బాలికలు ,మండల స్థాయి నుంచి ఎంపికైన 45 మంది విద్యార్థులు హాజరయ్యారు . ఈ కార్యక్రమానికి సాట్స్ అబ్జర్వర్ గా రామకృష్ణ వ్యవహరించగా, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి మహ్మద్ అక్బర్ అలీ, విద్య, తదితర శాఖల సిబ్బంది హాజరయ్యారు.

# విలువలతో కూడిన విద్య అందించాలి

- శాసనసభ్యులు కాలే యాదయ్య

**చేవెళ్ల, జూన్ 25(నినాదం న్యూస్):** విద్యతో పాటు జీవన నైపుణ్యం, నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలని స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య పేర్కొన్నారు. బుధవారం చేవెళ్ల పట్టణ సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ప్రభుత్వ కళాశాలలో నిర్మాణంలో నూతన తరగతి గదులను పరిశీలించారు. అతి తొందరగా నిర్మాణా పనులు పూర్తి చేయాలనీ సూచించారు. పరిసరా, పర్యావరణం,పరిశు భ్రత ప్రమాణలను పాటించాలని సూచించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ,విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించాలని,విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా



విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దావచ్చని అని అన్నారు. విద్యార్థులను ఉత్తమైన పౌరులుగా తీర్చదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థికి కాంస్య పతకం




**కొడంగల్, జూన్ 25 (నినాదం న్యూస్):** ఉత్తరప్రదేశ్, ప్రయాగ్ రాజ్ లో నిర్వహించిన 23 వ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ విభాగంలో కొడంగల్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ తృతీయ సంవత్సరం చవుతున్న అల్వాల్ సాయి కిరణ్ కు షాట్ పూట్ విభాగంలో కాంస్య పతకం లభించినట్లు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి శ్రీనివాస్ రెడ్డి,తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థికి జాతీయ స్థాయిలో పథకం రావడం గర్వకారణమని, క్రీడలు విద్యార్థులలో శారీరక, మానసిక వికాసానికే గాక సామాజిక గుర్తింపుకు కూడా దోహదం చేస్తాయని, మిగతా విద్యార్థులు కూడా సాయి కిరణ్ ను ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో రాణించి దేశానికి,ప్రాంతానికి మంచిపేరు తేవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం తదితరులు పాల్గొన్నారు

## జల్సాలకు అలవాటు పడి దొంగలుగా మారిన యువకులు

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** జల్సాలకు అలవాటు పడి ద్విచక్ర వాహనాలు తస్కరించి తప్పించుకుని తిరుగుతున్న నలుగురు యువకులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.30 లక్షల విలువ చేసే 15 దొంగిలించిన బైకులను స్వాధీనం చేసుకున్న సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బుధవారం మాదాపూర్ జోన్ అడిషనల్ డీసీపీ ఉదయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 10న ఆర్టీసీ కాలనీలో జరిగిన బైక్ చోరీపై దర్యాప్తు చేపట్టి ఈ అరెస్టులు చేశామన్నారు. అరెస్టయిన నిందితులు ఎంకు శ్రీకాంత్, కుంభ వెంకటేశ్వర్లు, నల్లగొండ వేణు, ఎరువా గంగాధర్ లు చదువు మానేసి, మద్యపానానికి బానిసై చోరీలకు పాల్పడుతున్నారు. హ్యాండిల్ లాక్ లేని బైకులను లక్ష్యంగా చేసుకుని దొంగిలించిన బైకులను ఆంధ్రప్రదేశ్‌కు తరలించి విక్రయించడం లేదా వాటి విడిభాగాలు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని పోలీసులు తెలిపారు. వీరిపై బేగంపేట్, కెపిహెచ్బి, చందానగర్, మాదాపూర్, మియాపూర్ పోలీస్ స్టేషన్లలో ఇప్పటికే కేసులు నమోదై ఉన్నాయని తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



## మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి విద్యార్థి కృషి చేయాలి

- సిఐ రాజు



**చింతపల్లి, జూన్ 25 (నినాదం న్యూస్):** మాదగద్రవ్యాల నిర్మూలన కోసం ప్రతి విద్యార్థి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో యాంటీ నార్కోటిక్స్ డ్రగ్స్ వారోత్సవాల్లో భాగంగా బుధవారం విద్యార్థులకు స్థానిక ఎస్సై ఎం. రామ్మూర్తితో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని, ఉత్తమ ప్రతిభతో గురువులు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానానికి ఎదగాలన్న లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. యువత గంజాయి, డ్రగ్స్ ల వినియోగంతో జీవితాలను నాశనం చేసుకోరాదని అన్నారు. డ్రగ్స్ వినియోగదారులకు దూరంగా ఉండాలని ఆయన చెప్పారు. ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్గా మారి డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖలపై పోటీలు నిర్వహించారు. ఎవరైనా మత్తు పదార్థాలను వినియోగించినట్లు గాని, విక్రయిస్తున్నట్లు గాని తెలిసిన యెడల పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. అత్యవసర సేవల కోసం 112 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాట ఉపాధ్యాయులే..




**కాప్రా, జూన్ 25 (నినాదం న్యూస్):** విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేది ఉపాధ్యాయులేనని ప్రముఖ డాక్టర్ కృష్ణారావు, ఏఎస్ రావు నగర్ అసోసియేషన్ కార్యదర్శి శంకర్రావు అన్నారు. వరల్డ్ చారిటీ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రతిష్టాత్మక పురస్కారాన్ని డాక్టర్ ఏఎస్ రావు నగర్ కమ్యూనిటీ హాల్లో భాస్కర్ మదరాజు కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు ఒక మార్గదర్శి విలువల బాటలతో సమాజాన్ని కి దారులు చూపే వ్యక్తి అని అన్నారు. ఇలాంటి విశిష్ట ఉపాధ్యాయునిగా విద్యారంగంలో తనదైన ముద్ర వేసిన భాస్కర్ మాదరాజు కు జాతీయ ఉత్తమ అవార్డు లభించడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీవాసులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వామివారిని భక్తి శ్రద్ధలతో పూజించాలి



**మహేశ్వరం, జూన్ 25 (నినాదం న్యూస్):** భక్తులందరూ స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజించాలని ఆర్యవైశ్య సంఘం కులాల దర్వాజా గౌలిపురా అధ్యక్షులు శ్రీరామ్ కోటయ్య అన్నారు. బుధవారం అమావాస్య అన్న వితరణ ఆర్యవైశ్య సంఘం లాల్ దర్వాజా గౌలిపురా డివిజన్ పరిధిలోని వాసవి అన్నపూర్ణ సేవా సంస్థ వారు ప్రతి నెల నిర్వహించే అమావాస్య అన్న వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలన్న పూజలు జ్యేష్ఠ అమావాస్యను పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని బతుకమ్మ బావి వద్ద గల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో పరమశివునికి ప్రత్యేక పూజలు రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం అన్నిధానాలలో కెల్ల అన్నదానం ముఖ్యం అందులో అమావాస్య రోజు శివునికి చాలా ప్రీతికరమైన రోజు ఇలాంటిపుణ్యకర్యం గత 64 నెలలు గా దాతల సహకారంతోనిర్విఘ్నంగా నిర్వహిస్తున్నామన్నారు అనంతరం ఛత్రీనాక పాత పోలీస్ స్టేషన్ వద్ద అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఐపిపి శ్రీధర మల్లికార్జున్ గుప్త ప్రధాన కార్యదర్శి గుబ్బ శ్రీనివాస్ గుప్త, కోశాధికారి పడకండి వెంకటేశం గుప్త అడ్మిన్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల బిక్షపతి గుప్త ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్క శేఖర్ సభ్యులు వేముల నాగరాజు సంబశివ రావు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నిర్మాణానికి అనుమతులేవి.?

- అసలే ఇరుకురోడ్లు..
- ఇష్టానుసార నిర్మాణాలపై మండిపడుతున్న జనాలు

**మేడ్చల్ మల్కాజిగిరి, జూన్25(నినాదం న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ ఓల్డ్ సఫిల్ గుడ ప్రధాన రహదారి పై నిబంధనలు ఉల్లంఘిస్తూ కమర్షిల్ బిల్డింగ్ నిర్మాణం.. టౌన్ ప్లాన్ అధికారులు దీనికి ఏ రకమైన అనుమతులు ఇచ్చారో చెప్పాలని స్థానికులు అడుగుతున్నారు. ప్రధాన రహదారి వెంట ఇష్టానుసారంగా చేపట్టే ఇష్టానుసార నిర్మాణాలతో రోడ్లు ఇరుకుగా మారి వాహన దారులకు ప్రయాణికులకు అవస్థగా మారుతుందని వాపోతున్నారు. అనుమతులపై బిల్డింగ్ యజమాని అడిగితే అది నా ఇష్టం దీనికి ఎవరి అనుమతులు అవసరం లేదు అంటూ నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారు. దీనిపై మల్కాజిగిరి జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు తీయనుకోవాలని లేదంటే ఇదే పద్దతిలో ఇక్కడ నిర్మాణాలు జరిగే ప్రమాదం ఉన్నది.



## కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..



**నాచారం, జూన్ 25 (నినాదం న్యూస్):** కాలనీ సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని జి ఐ కాలనీ, విద్యా మారుతి నగర్ లో పర్యటించారు. కాలనీ లో ప్రధాన సమస్యలు డ్రైనేజీ మరియు రోడ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పార్కుల అభివృద్ధికి అలాగే విద్యా మారుతి నగర్ లో వాటర్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొడంగల్‌లో రేవంత్ రెడ్డి రాజ్యాంగం నడుస్తోంది

- మాజీ ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి

**కొడంగల్, జూన్ 25 (నినాదం న్యూస్):** కొడంగల్‌లో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలు కావడం లేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారనీ కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం బొంరాస్ పేట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొడంగల్ లో ప్రజలకు న్యాయం జరగడం లేదని, అధికారులు కాంగ్రెస్ నాయకులు కలిసి బిఆర్ ఎస్ కార్యకర్తలను అడుగడుగునా భయభ్రాంతులకు గురిచేస్తున్నారనీ మండిపడ్డారు. బిఆర్ ఎస్ యువకుడు రవీంద్ర చారీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినందుకు బొంరాస్ పేట్ ఎస్సై రవీంద్ర చారీ ని పోలీసు స్టేషన్ కి తీసుకెళ్లి, బండబూతులు తిడుతూ, కొట్టడం సరికాదని, ఇలాంటి ఘటనకు పాల్పడిన ఎస్సై ని వెంటనే ఇక్కడి నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మూడు రోజుల్లో ఎస్సై ని సస్పెండ్ చేయకపోతే భారీఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు బిఆర్ ఎస్ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేయడం సరికాదని పోలీసు అధికారులు అందరినీ సమానంగా చూడాలని అన్నారు. ఎలాంటి పదవులు లేని తిరుపతి రెడ్డికి ప్రోటోకాల్ కల్పిస్తూ, అధికారిక కార్యక్రమాల్లో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన లు చేయిండమంటే ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడమే అన్నారు. అధికారులు తమ బాధ్యత మరిచి ప్రభుత్వ కార్యాలయాల్లో కాంగ్రెస్ నాయకుల జన్మదిన వేడుకలు వేడుకలు చేసుకుంటున్న పరిస్థితి నెలకొందనీ, అసలు కొడంగల్ లో భారత రాజ్యాంగం కొనసాగుతుందా? లేకా రేవంత్ రెడ్డి సొంత రాజ్యాంగం నడుస్తుందా అర్థం కావడం లేదన్నారు. శాసనసభ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఆరు గ్యారెంటీలు అమలులో ఆలస్యం ఎందుకని, నిలదీశారు గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసి ఏడాదిన్నర గడుస్తున్నా నేటికీ స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదని, ఆరుగ్యారంటీల అమలులో విఫలమైనందుకే స్థానిక ఎన్నికలు నిర్వహించడానికి ముఖ్యమంత్రి భయపడుతున్నారనీఘాటుగా విమర్శించారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు కోట్ల యాదగిరి, కోట్ల మైపాల్, మధుసూదన్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శేరి నారాయణరెడ్డి, సుదర్శన్ రెడ్డి, హీరునాయక్, లక్ష్మణ్ నాయక్, గుండుగారి తిరుపతయ్య, మడిగె శ్రీనివాస్, బండశ్రీనివాస్, ఎర్రన్ పల్లి శ్రీనివాస్, నరేష్, రవిగౌడ్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన మున్నూరు కాపు సంఘం నేతలు

**కుత్బుల్లాపూర్, జూన్ 25 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మున్నూరు కాపు సంఘం రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బోరుబావి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి కుంట సిద్దిరాములు, జంగిటి రవి, మీడియా సెక్రెటరీ - సాయిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పందిరి యాదగిరి, రాష్ట్ర కార్యదర్శి అప్పాల శేఖర్, రాష్ట్ర కమిటీ మెంబర్ సీహెచ్. శ్రీనివాస్, ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనారాయణ, కమిటీ సభ్యులు నాగరాజు, గ్రామ ప్రెసిడెంట్ మంత్రి రఘు, గ్రామ కమిటీ సభ్యులు హనుమంతు జనార్ధన్, గ్రామ ప్రధాన కార్యదర్శి చర్మ శ్రీకాంత్, షాపూర్ ప్రధాన కార్యదర్శి బాలరాజు, సూరారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు చంద్రగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళ అదృశ్యం

**మహేశ్వరం, జూన్ 25 (నినాదం న్యూస్):** మహిళ అదృశ్యమైన సంఘటన బుధవారం పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కు గూడ గ్రామానికి చెందిన జె. దేశ్యా కూతురు జె. రజిత (26) వృత్తి ప్రైవేట్ ఎంప్లాయ్ గా పనిచేస్తుండగా రోజులాగే ఇంటి నుండి పని నిమిత్త బయటికి వెళ్ళింది. ఈనెల 25న ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదు. కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం చుట్టుపక్కల ఈ ప్రాంతాల్లో వేతికించడంతో పాటు తెలిసిన వారికి ఫోన్ లో ఆరా తీసిన ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్ కు ఆశ్రయించారు. బాధితుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## బస్తీ దవఖానను సందర్శించిన కార్పొరేటర్



**అల్వాల్, జూన్ 25( నినాదం న్యూస్):** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బి జె ఆర్ నగర్ బస్తీ దవాఖాన లో వాక్సినేషనన్ సెంటర్ ను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కషప్, బస్తీ దవాఖాన సిబ్బంది స్వప్న, జ్యోతి, భావిక, చంద్రకాంతా, శైలజా, మంగమ్మ, భవాని పాల్గొన్నారు

## ఏడుపాయల వనదుర్గ భవానీని దర్శించుకున్న ఎమ్మెల్సీ

**కుత్బుల్లాపూర్, జూన్ 25 (నినాదం న్యూస్):** ఏడుపాయల దుర్గాభవాని అమ్మవారిని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు ఆలయ మర్యాదలతో గౌరవించి ఎమ్మెల్సీకి ఆశీర్వచనం అందజేశారు . ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, పోలీస్ గోవింద్ రెడ్డి పాల్గొన్నారు.



# యువతతోనే సమాజాభివృద్ధి




**మహేశ్వరం జూన్ 25 (నినాదం న్యూస్):** హ్యూమన్ ర్యాలీ అండ్ హ్యూమన్ చైన్ అగైన్ ఎస్టర్ డ్రగ్స్ అబ్యూస్ మరియు మాదకద్రవ్యాల నిరోధక చట్టం ఆధారంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి అవగాహన కార్యక్రమము జలవిహార్ నెక్లెస్ రోడ్ లో జరగనిది దీనికి ముఖ్య అతిథులుగా వివిధ శాఖల మంత్రులు మరియు ఉన్నత విద్యకు సంబంధించినటువంటి అధికారులు క్రీడాకారులు సినిమా సంబంధించినటువంటి ముఖ్య వ్యక్తులు హాజరవడం జరిగింది. దీనికి దీనిలో భాగంగా సిటీ కళాశాలకు సిటీ కళాశాలలో ఎన్సిసి ఎన్ఎస్ఎస్ విభాగాలు పాల్గొనడం జరిగింది. దీనిలో ఎన్సీసీ తరఫున లెఫ్టినెంట్ డాక్టర్ ఎస్.పి.కృష్ణవేణి ఏఎన్ఓ మరియు ఎన్సిసి క్యాటెట్స్ తో 100 మంది క్యారెట్స్ తో అటెండ్ కావడం జరిగింది అంతేకాకుండా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసరు అయినటువంటి డాక్టర్ ఎల్. తిరుపతి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు 60 మంది అటెండ్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరితోపాటు మరియు వివిధ పాఠశాలలు మరియు కళాశాల నుండి విచ్చేసినటువంటి విద్యార్థులు అధ్యాపకులు ఇందులో భాగస్వాములు కావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థులందరికీ అందుబాటులో ఉంచేటట్టు కల్పించినటువంటి డాక్టర్ సందీప్ శాండిల్య సిబ్బంది విద్యార్థులు దత్తులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన బీసి కులాల అసోసియేషన్ సభ్యులు



**కుత్బుల్లాపూర్, జూన్ 25 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద బుధవారం 26౦1 ఉపకులాల అసోసియేషన్ సభ్యులు కలిశారు. తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ జాబితా నుండి తొలగించిన 26౦1 ఉప కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి బీసీ జాబితాలో చేర్చేలా కృషి చేయాలని ఆ ఉపకులాల అసోసియేషన్ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ను కోరారు. అనంతరం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు సైతం ఈ సమావేశంలో పాల్గొని గత బీఆర్ఎస్ పార్టీ చేసిన తప్పిదాన్ని కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి ఈ సమస్యలు పట్ల వివరిస్తాం అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 26౦1 ఉప కులాలను బీసీ జాబితా నుండి తొలగించి తీవ్ర అన్యాయం చేసిందాన్నారు. 2014 నుండి ఆ కులాల కుటుంబల విద్య, ఉపాధి, రాజకీయ రంగాలలో 11 సంవత్సరాలు కోల్పోయిన రిజర్వేషన్ బాధ్యత వహించాల్సింది ఎవరని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టిన ప్రకారం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారని తెలిపారు. ఈ సమస్య పట్ల ముఖ్యమంత్రి తో కలిసి మాట్లాడి న్యాయం జరుగేలా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. అణగారిన వర్గాల ఆపద్బాంధవుడు, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు.. ఇచ్చిన మాట కోసం బీసీ ప్రజల అభ్యున్నతి కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా కుల, జన గణన చేసిన మొట్టమొదటి నాయకుడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఉపకుల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# పేదలందరికీ ఇళ్ళు అందజేస్తాం

- పైరవీలకు తావులేకుండా అర్హులైన పేదలకే సంక్షేమ ఫలాలు
- మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్



**జవహర్‌నగర్, జూన్ 25 (వినాదం న్యూస్):** ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికి ఇళ్ళు అందజేస్తామని, దేశంలోనే తెలంగాణను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుస్తుందని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. జవహర్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్లోని తహశీల్దార్ మీటింగ్ హాల్లో కమిషనర్ వసంత ఆధ్వర్యంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైన వారిని తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో లబ్దిదారులకు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వజ్రేష్ యాదవ్ హాజరై మాట్లాడుతూ గత 10ఏళ్ళ బీఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్రూమ్ ల పేరుతో పేదలను నయవంచనకు గురిచేసిందని. గ్రామాల్లో ఎక్కడ ఇచ్చిన దాఖాలాలు లేవని, తెలంగాణ సంపదను కేసీఆర్ కుటుంబం పూర్తిగా దోచుకుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తుందని అన్నారు. అనంతరం 62 మందికి ఇందిరమ్మ ఇళ్ళ మంజూరి పత్రాలను పంపిణీ చేశారు. పూర్తిగా పేద ప్రజలు నివసించే జవహర్ నగర్ కు ఇందిరమ్మ ఇళ్ళు మరో విడతలో ఎక్కువగా మంజూరయ్యేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ శాంతికోటేష్ గౌడ్, కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్యాదవ్, మాజీ కార్పొరేటర్లు, నాయకులు మాట్ల వినయకుమార్, భాస్కర్, రాజుయాదవ్, యాదగిరియాదవ్, శ్రీను, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలి

- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహేష్



**చేవెళ్ల, జూన్ 25 (నినాదం న్యూస్):** ప్రైవేట్ పాఠశాలల దోపిడిని అరికట్టాలని మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహేష్, చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల విద్యాధికారికీ, ప్రైవేటు పాఠశాల దోపిడిని అరికట్టాలని వినతి పత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు స్కూల్ యూనిఫామ్ లు పెన్నులను అమ్ముతూ విచ్చలవిడిగా దందాను కొనసాగిస్తున్నారు యదేచ్ఛగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశాలు అధిక ఫీజులు అడ్మిషన్ పేరిట లక్షల రూపాయలు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలల గుర్తింపును రద్దు చేయకుండా విద్యాధికారులు నిర్లక్ష్యం వివరిస్తున్నారు అన్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించకుండా పేద విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారడానికి కారణం విద్య అధికారులే అన్నారు ప్రతి సంవత్సరం అనేక ప్రైవేటు పాఠశాలలో పుట్టగొడుగుల్ల పుట్టుకొస్తున్నాయి అన్నారు ప్రభుత్వాలు మారిన ప్రభుత్వ విద్యధికారుల తీరు మారటం లేదని అన్నారు. ఎన్ని సమస్యలను విద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లిన సరైన సమాధానం చెప్పకుండా కాలయాపన చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించి, ఈ సంవత్సరమైనా ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులందరికీ పాఠశాల యూనిఫామ్ పుస్తకాలు సకాలంలో అందించాలని కోరారు. పౌర సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం ఎవరైనా సమాచారం అడిగినా గడువు లోపల సమాచారం అందించాలని అందించలని అన్నారు . ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యలకు కోసం ఎంఈఓ లో నిరంతరం ప్రభుత్వ పాఠశాల తనిఖీ చేయాలన్నారు విద్యాహక్కు చట్టాన్ని కాలరాస్తున్న ప్రైవేటు పాఠశాలల కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# జిన్నారంలో అంబరాన్నంటిన రైతుల సంబరాలు

- ప్రభుత్వానికి రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపిన కాటా శ్రీనివాస్ గౌడ్
- భారీ ర్యాలీ, సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**జిన్నారం/ పటాన్‌చెరు, జూన్ 25 (నినాదం న్యూస్):** పటాన్‌చెరు నియోజకవర్గంలోని అర్హులైన రైతులకు రైతు భరోసా నిధులు విజయవంతంగా జమ కావడాన్ని పురస్కరించుకుని, జిన్నారం గ్రామంలో రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం, తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసిన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమణి, ఇచ్చిన మాట ప్రకారం పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రతి అర్హులైన రైతుకు రైతు భరోసా నిధులు అందించామని, కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే నిలబెట్టుకుంటుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి కి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కి రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్, శ్రీకాంత్ రెడ్డి, వడ్డే కృష్ణ, రాజు గౌడ్, చంద్రారెడ్డి, నరేందర్ రెడ్డి, నర్సింగరావు, సుధాకర్ గౌడ్, నరేందర్ గౌడ్, ప్రతాపరెడ్డి, పంపాల గణేష్, పెద్ద ఎత్తున రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కె ఎస్ జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.



# సిల్వర్ డెల్ స్కూల్‌లో యూనిఫామ్ దందా!

- పీడీఎస్యూ విద్యార్థి సంఘం నాయకుల ఆధ్వర్యంలో తనిఖీ

**చేవెళ్ల, జూన్ 25( నినాదం న్యూస్):** చేవెళ్ల పట్టణ కేంద్రం లో ఎటువంటి ట్రేడింగ్ లైసెన్స్ లేకుండా , మున్సిపాలిటీ నుండి అనుమతులు లేకుండా షాపును ఓపెన్ చేసి సిల్వర్ డెల్ స్కూల్ స్కూల్ డ్రెస్సెస్ యజమాన్యం అత్యధిక రేట్లకు అమ్ముతూ విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్న విషయం తెలుసుకున్న పిడిఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్, కార్యదర్శి రాజేష్ లు షాపును సందర్శించారు. అనంతరం స్థానిక మున్సిపల్ అధికారులకు అందించగా, అధికారులు వెంటనే స్పందించి షాపును ముయించేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా షాపును నడుపుతూ తమ ఇష్టానుసారంగా అత్యధిక రేట్లకు స్కూల్ డ్రెస్సులను అమ్ముతూ మరియు ఇంటర్ ఇంటర్నేషనల్ స్కూల్ అని పెట్టి విద్యార్థులను, విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని పేర్కొనడం జరిగింది. దానితోపాటు మున్సిపాలిటీ చట్టం 2019 ప్రకారం ట్రేడింగ్ లైసెన్స్ తీసుకోకుండా, నిబంధనలకు వ్యతిరేకంగా స్కూల్ డ్రెస్సులు అత్యధిక రేట్లకు అమ్ముతూ మోసం చేస్తున్న షాపు యజమాన్యంపై దానితోపాటు స్కూల్ యొక్క గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పి డి ఎస్ యు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.






## ధర్మ స్టూడెంట్ యూనియన్ మండల కమిటీ ఎన్నిక



జమ్మికుంట, జూన్ 25 (నినాదం న్యూస్): ధర్మ స్టూడెంట్స్ యూనియన్ జమ్మికుంట మండల కన్వీనర్ గా అంబాల అరుణ్ కో కన్వీనర్ గా అంబాల రాహుల్ ని ధర్మ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ దాసారపు సదానందం ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కన్వీనర్ కో కన్వీనర్ లతోపాటు విద్యార్థి విభాగానికి సంబంధించి మండల కమిటీ సభ్యులను నియమించడం జరిగింది. ధర్మ స్టూడెంట్స్ యూనియన్ గత 4 ఏళ్లుగా విద్యార్థుల అనేక సమస్యల పట్ల వారికి జరుగుతున్న అన్యాయాల పట్ల పోరాటం చేస్తుందని రాష్ట్ర కో కన్వీనర్ సదానందం తెలిపారు. మాపై నమ్మకం ఉంచి ధర్మ స్టూడెంట్ యూనియన్ జమ్మికుంట మండలం కన్వీనర్ కో కన్వీనర్ లుగా మమ్మల్ని నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇకనుండి విద్యార్థుల ఏ సమస్యల పట్లనైనా ధర్మ స్టూడెంట్స్ యూనియన్ నుండి పోరాటం చేస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కై కృషి చేస్తామని తెలిపారు. అలాగే జమ్మికుంట మండలం పరిధిలోని స్కూల్స్, కాలేజీలో ఫీజుల విషయాల్లో హాస్టల్ ఫుడ్ విషయాల్లో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా మండల కన్వీనర్ అంబాల రాహుల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మాదుగుల సందీప్ అరుణ్ రాహుల్ అజయ్ వినయ్ పాల్గొన్నారు..

## ఎమర్జెన్సీ పాలన దేశానికి ఓ మాయని మచ్చ

- చీకటి అధ్యాయానికి 50 ఏళ్లు
- ఇందిరను మించిన దురాలోచన రాహుల్ గాంధీది
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్, జూన్ 25(నినాదం న్యూస్) : దేశంలో ఎమర్జెన్సీ పాలనకు నేటికి 50 ఏళ్లు. 1975 జూన్ 25 నుండి 21 నెలల పాటు ఎమర్జెన్సీ పాలన పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి దేశ ప్రజల గొంతును నొక్కేశారు. కాంగ్రెస్ పార్టీ అధికార దాహానికి ఎమర్జెన్సీ పాలన ఓ నిదర్శనం. అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ విరుద్ధంగా ఎన్ని అడ్డదారులైన తొక్కేందుకు, చివరకు ప్రజల ప్రాణాలను తీసేందుకు, ప్రజ్వాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ వెనుకాడదనే దానికి ఎమర్జెన్సీ పాలనే ఓ ఉదాహరణ. ఎమెర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన ప్రతిపక్ష నాయకులను, ఆర్ఎస్ఎస్, ఏబీవీ పీ, జనసంఘ్ నాయకులను మీసా కింద జైళ్లలో పెట్టారు. పత్రికల పై సెన్సార్ విధించారు. పౌరుల ప్రాథమిక హక్కులను హరించారు. మానవ హక్కులను, స్వేచ్ఛను హరించి వేశారు. ప్రశ్నించిన ఎంపీల సభ్యత్వాన్ని కూడా రద్దు చేసిన నీచమైన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే. తెలుగు రాష్ట్రాల్లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన డీఎస్పీ రెడ్డి గారు, జంగారెడ్డి , వి.రామారావు , జూపూడి యజ్ఞ నారాయణ, పీవీ చలపతి రావు, వెంకయ్య నాయుడు , సీహెచ్ విద్యాసాగర్ రావు, ఇంద్రసేనా రెడ్డి , అశోక్ యాదవ్ తదితర ఏబీవీపీ, జనసంఘ్ కార్యకర్తలతోపాటు చాల మంది సంఘ్ పరి వార్ కార్యకర్తలను అరెస్ట్ చేసిన చరిత్ర కాంగ్రెస్ దే. ఎమెర్జెన్సీ కాలంలో సంజయ్ గాంధీ బృందం చేసిన అరాచకాలకు అంతు లేదు. 1947 నుంచి 2014 వరకు రాష్ట్రాల్లోని ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాన్ని కూలదోసేందుకు కాంగ్రెస్ ఏకంగా 90 సార్లు ఆర్టికల్ 356ను దుర్వినియోగం చేసింది. ఈ విషయంలో రాహుల్ గాంధీ నానమ్మ ఇందిరాగాంధీని మించి పోయారు. భారత దేశాన్ని అస్థిరపరచడంలో, బలహీనపరచడంలో విదేశీ శక్తుల పాత్ర ఉందనే సాకుతో అధికారాన్ని నిలుపుకునేందుకు ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధిస్తే. అధికారం కోసం ఆయన మనవడు రాహుల్ గాంధీ వివిధ దేశాల్లో పర్యటిస్తూ 'ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది' అనే ముసుగులో భారత్ లో పాశ్చాత్య దేశాల జోక్యం అవసరమంటూ నిస్సిగ్గుగా వేడుకుని దేశ ప్రతిష్టను దెబ్బతీసేందుకు యత్నించారు. ఇకనైనా కాంగ్రెస్ కుటిల రాజకీయాలను, చీకటి ఒప్పందాలను వీడి ప్రతిపక్షంగా ప్రజల పక్షాన నిలబడాలి. పార్లమెంట్ సమావేశాల్లో ప్రజాసమస్యలపై అర్థవంతంగా చర్చ జరిగేందుకు సహకరించాలి. వాటికి పరిష్కార మార్గాలను సూచించాలని కోరుతున్నాన్నారు.

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ



జమ్మికుంట, జూన్25 (నినాదం న్యూస్) : వీణవంక మండలంలోని భేతిగల్ గ్రామానికి చెందిన మాసాడి చొక్కా రావు గత మూడు రోజుల క్రితం తిరుపతికి వెళ్లారు. ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత ఇంటిలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి ఏడు గ్రాముల బంగారంతో పాటు 20 తులాల వెండిని దొంగిలించారు. బాధితుడు ఫిర్యాదు మేరకు ఎస్సై ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రత్యేక బృందం దర్యాప్తు చేసింది. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి పేర్కొన్నారు.

## రైతు భరోసాతో రైతుల కళ్ళలో ఆనందం

- ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండేటి మహేష్



జమ్మికుంట, జూన్ 25 (నినాదం న్యూస్) :రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్నారని ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండేటి మహేష్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో రైతు భరోసాను జమ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని ఆయన తెలిపారు. వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో లిల్లీ పువ్వు పంట సాగు చేస్తున్న రైతుల వద్దకు వెళ్లి వారికి రుణమాఫీ పత్రాన్ని అందించడం జరిగిందని మహేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, గత ప్రభుత్వ ఆయాములో రైతుకు సరైన న్యాయం జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రైతులకు మేలు జరుగుతుందని రాబోయే రోజుల్లో కూడా మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే రావాలని వారు తెలిపారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి వారు పాలాభిషేకం చేశారు. ఏకకాలంలో రుణమాఫీ చేసి రైతు భరోసాను అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## సబ్ జూనియర్ జాతీయ హాకీ జట్టుకు ఎంపిక



జమ్మికుంట, జూన్ 25 (నినాదం న్యూస్): సబ్ జూనియర్ జాతీయ హాకీ జట్టుకు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణానికి చెందిన హాకీ క్రీడాకారినిలు తాళ్లపల్లి మేఘన, జంపాల శివ సంతోషిని ఎంపికైనట్లు హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షుడు తోట రాజేంద్రప్రసాద్, సెక్రటరీ బొడిగె తిరుపతి, జిల్లా ఇంచార్జ్ సెక్రెటరీ తారిక్ హైమద్ బుధ వారం తెలిపారు. గత నెల హైదరాబాద్ లోని రైల్వే స్టేడియంలో నిర్వహించిన సబ్ జూనియర్ ఉమెన్ జాతీయ స్థాయి ఎంపిక పోటీలో మంచిప్రతిభ కనపరిచినందుకు ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. వీరి ఎంపిక పట్ల జిల్లా హాకీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, హుజు రాబాద్ హాకీ క్లబ్ మాజీ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, గుడెలుగుల సమ్మయ్య,హాకీ క్లబ్ ఉపాధ్యక్షులు యూసుఫ్, వేముల రవికుమార్, సాదుల శ్యాంసుందర్, రాజేష్ సా యి కృష్ణ, ప్రదీప్, కే రాజేష్, విక్రం కోచ్ విక్రమ్, వినయ్ తోపాటు సీనియర్ క్రీడాకారులు వర్షం వ్యక్తం చేశారు.

## విద్య కుసుమం స్పందన చదువు బాధ్యత కపిల్ సంస్థదే

- కపిల్ విద్య వారధి కి ఎంపికైన స్పందనకు ఘన సన్మానం
- ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య.
- మండల విద్యాధికారి మంతెన హేమలత




జమ్మికుంట, జూన్ 25 (నినాదం న్యూస్) :జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోరపల్లి లో 10వ తరగతి చదివి మండలంలో మొదటి ర్యాంక్ సాధించిన గిరవేన స్పందన ఇటీవల కపిల్ చిట్ ఫండ్ వారి ఆధ్వర్యంలో జరిగిన టాలెంట్ టెస్ట్ రాసి ఉన్నత మార్కులు పొంది "కపిల్ విద్యా వారధి"కి ఎంపిక అయ్యింది. ఈ సందర్భంగా కపిల్ చిట్ ఫండ్ సంస్థ వారు స్పందన ఎంత వరకు చదివితే అంతవరకు ఏ కోర్సు చదివితే ఆ కోర్సులకు సంబంధించిన ఫీజులను మొత్తం చెల్లిస్తుందని ఆమె చదువు బాధ్యత కపిల్ సంస్థ తీసుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా స్పందనను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిడిదొడ్డి సమ్మయ్య మండల విద్యాధికారి మంతెన హేమ లత అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ బండారి రజిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ , తాళ్ళపెల్లి శ్రీనివాస్, గ్రామస్తులు గిరవేన శ్రీని వాస్, కల్లెపెల్లి జంపయ్య పాఠశాల ఉపాధ్యాయిని ఉపా ధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ హేమలత మాట్లాడుతూ కోరపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యా యుల శ్రద్ధ, విద్యార్థుల కృషి వల్ల పదవ తరగతిలో కోరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని అన్నారు. ప్రధానో పాధ్యాయులు సమ్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు స్పందనను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు బాగా చదవాలని అన్నారు. గిరవేన స్పందన మాట్లాడుతూ తన విజయానికి తన తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉపాధ్యాయుల బాధ్యతాయుతమైన బోధనే కారణమని అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపింది.

## అల్ఫోర్స్ స్కూల్‌లో ఎన్నికల కోలాహలం

- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వీ.నరేందర్ రెడ్డి



కరీంనగర్, జూన్ 25(నినాదం న్యూస్):ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమే కాకుండా ప్రజా సంక్షేమంలో ప్రధాన భూమిక పాత్రపోషిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వివిధ విభాగాల కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్ ఎన్నికల నిర్వహణ ప్రారంభానికి ముఖ్యఅతిధిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి ఎన్నికలకు సంబందించి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఎన్నికల నిర్వాహణ ఒక గొప్ప అధ్యాయమని ఎన్నికలను సజావుగా నిర్వహించడానికై ఒక ప్రత్యేక కమీషనను ఏర్పాటు చేయడం జరిగినదని,ఆ కమీషన్ ద్వారానే వివిధ ప్రాంతాలలో ఎన్నికల నియమావలిని రూపొందించి ఎటువంటి ఆటంకం లేకుండా ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించే విధంగా ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా ఎన్నికల ద్వారానే ప్రజలు వారికి కావల్సిన వసతులను నచ్చిన నాయకుని ఎన్నుకొని సమకూర్చుకుంటారని అమూల్యమైన ఓటును వేస్తారని గుర్తు చేశారు.ప్రతి సంలాగే ఈ విద్యా సం కూడా పాఠశాలలోని విద్యార్థులను వివిధ విభాగాలుగా విభజించి ఎన్నికలను నిర్వహించడం జరిగినదని చెప్పారు. పాఠశాలలోని విద్యార్థులను లక్ష్య, తేజస్, ధృవ సరన్ విభాగాలుగా చేయడం జరిగినదని ప్రతీ హౌజ్కు బాలికలకు మరియు బాలురకు క్యాప్టెన్, వైస్ క్యాప్టెన్ ఎన్నికలను వేరువేరుగా నిర్వహించడం జరిగినదని చెప్పారు. విద్యార్థుల్లో ఎన్నికలకు సంబందిచిన విషయాలను తెలియ పర్చడానికై వన్నృత్తంగా అవగాహన కల్పించడానికై ఎన్నికల వాతావర్ణం తలపించే విధంగా ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.పోలింగ్ ప్రారంభానికి ముందు ఔత్సాహికులు వారి గుర్తులతో వివిధ తరగతి గదులను సందర్శించి వారి గుర్తులతో ప్రచారం చేసి తమకే ఓటు వేసి గెలిపించాలని తోటి స్నేహితులను అభ్యర్థించారు. ఈ ఫలితాలను త్వరలో ప్రకటించి గెలుపొందిన విద్యార్థులకు వేడుకగా ప్రమాణ స్వీకార మహొత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## దళారులను నమ్మి రైతులు మోసపోకూడదు

- సమస్యల పరిష్కారం కోసం ఎమ్మార్వో కార్యాలయంలో సంప్రదించండి
- ఆగస్టు 15 లోపు రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారం
- వీణవంక తహసీల్దార్ అంబటి రజిత



జమ్మికుంట, జూన్ 25 (నినాదం న్యూస్) : రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం తాసిల్దార్ కార్యాలయంలో సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలని దళారుల మాటలు నమ్మి మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలని వీణవంక తహసిల్దార్ అంబటి రజిత తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలపై భూభారతి సదస్సులను నిర్వహించిందని అందులో భాగంగా వీణవంక మండలంలో జూన్ 3 నుండి 20వ తేదీ వరకు జరిగిన 14 గ్రామాలలో 2511 దరఖాస్తులు వచ్చాయని ఇందులో 1247 సాదా బైనామా దరఖాస్తులు, 338 నిర్వాసితులకు సంబంధించిన దరఖాస్తులు, 160 మిస్సింగ్ సర్వేలు, 170 చిన్న తప్పిదాలకు సంబంధించిన దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. వీటన్నిటిని ఆగస్టు 15 లోపు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ఇసుక కూపన్లను సైతం ఇవ్వడం జరుగుతుందని ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేవారు నేరుగా తమకు వచ్చి దరఖాస్తులు అందజేయాలని సూచించారు. రేషన్ కార్డులు అప్లై చేసుకునేవాళ్లు ఇంకా సమయం ఉందని మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని ప్రజలు మధ్య దళారుల మాటలు నమ్మి మోసపోకూడదని ఆమె పేర్కొన్నారు.

## ఉపాధి కల్పించాలని ఇసుక లారీల ఎదుట గ్రామస్తుల నిరసన



జమ్మికుంట, జూన్ 25 (నినాదం న్యూస్): వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో ఇసుక లారీలను ఆపి రోడ్డుపై బైఠాయించి గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు.వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్, కొండపాక గ్రామాలలోని ప్రజలు గత మూడు సంవత్సరాలుగా ఇసుక క్వారీలు నడుస్తున్న రోడ్డు ధ్వంసం అవుతున్నప్పటికీ ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు తాము ఎలాంటి నిరసన చేయకుండా ఉండడం జరిగిందన్నారు .గతంలో హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన పలువురికి ఉపాధి కల్పించాలని కోరగా అవకాశం ఇస్తామని చెప్పి మాటలు దాటివేసారని పేర్కొన్నారు. కొండపాక గ్రామం నుండి వందలాది లారీలలో ఇసుక తరలిపోతుందని తమ గ్రామంలో ఉపాధి లేక చాలామంది ఇబ్బందులు పడుతున్నారని తప్పకుండా గ్రామస్తులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ ఇసుక లారీలను ఆపి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

## కేంబ్రిడ్జ్ ప్రైమరీ ఫలితాల్లో పారమిత విద్యార్థుల అద్భుత విజయం



కరీంనగర్, జూన్ 25(నినాదం న్యూస్):స్థానిక నగరం లోని జ్యోతి నగర్ , పారమిత ఎక్స్ ప్లోరిక ఇంటర్నేషనల్ స్కూల్ కి చెందిన 6వ తరగతి విద్యార్థులు ఇటీవల ప్రకటించిన కేంబ్రిడ్జ్ ప్రైమరీ చెక్ పాయింట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభను కనబరిచారు. ప్రైమరీ చెక్ పాయింట్ ఫలితాల్లో అంతర్జాతీయ స్థాయిలో సగటు 33వ స్థానం సాధించారు. విద్యార్థు లందరూ ప్రతి సబ్జెక్టుల్లో 95% కంటే ఎక్కువ స్కోర్ సాధించారు పాఠశాల ప్రిన్సిపా ల్ శర్మిష్ఠ తెలిపారు.పాఠశాల చైర్మన్ డా ఈ ప్రసాద్ రావు మాట్లాడుతూ,ఈ విజయంతో కరీంనగర్ విద్యార్థుల ప్రతిభ అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది. ఇది కేవలం విజయం కాదు చరిత్ర అని విద్యార్థులను ప్రశంసించారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణంలో విజయోత్సవం నిర్వహించారు. విజేత లందరికీ ప్రశంసా పత్రాలు, మెమెంటోలు పంపిణీ చేయబడ్డాయి. తల్లిదం డ్రులు, టీచర్లు, మేనేజ్మెంట్ సభ్యుల సమక్షంలో విద్యార్థుల విజయాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, ప్రాచి, అనూకర్ రావు, వినోద్ రావు, రమణ, వి యు యం.ప్రసాద్, హనుమంత రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మిష్ఠ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## కష్టపడి కొనుక్కున్నాం మా భూమిని కబ్జా చేశారు

- న్యాయం చేయండి కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు



జమ్మికుంట, జూన్ 25 (నినాదం న్యూస్) :పైసా పైసా కూడబెట్టి కష్టపడి జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం రెవెన్యూ పరిధిలో గల రామన్న పల్లె గ్రామంలో సర్వేనెంబర్ 405/2020 భూమిలో 645.60 గజాల విస్తీర్ణం గల స్థలాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసి మమ్మలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని నిరుపేద కుటుంబానికి చెందిన రాచమల్ల నిర్మల మహేందర్ దంపతులు కరీంనగర్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం, జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో నివాసం ఉంటున్న రాచమల్ల నిర్మల మహేందర్ ధర్మారం గ్రామ శివారులో రామన్న పల్లె గ్రామంలో కొంత భూమిని మేడిపల్లి మొగిలి అనే వ్యక్తి మధ్యవర్తిత్వం ద్వారా భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నామని దాని పక్కనే ఉన్న మరికొంత భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తే పట్టణానికి చెందిన అధికార పార్టీ నేతలు కొనుక్కొని మా స్థలాన్ని కూడా కబ్జా చేసి ప్లాట్లుగా విభజించి వ్యాపారం చేస్తున్నారని వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు. రజక కులానికి చెందిన మేము పాచి పనులు చేసి ఒక్కొక్క పైసా కూడా పెట్టి భవిష్యత్తులో ఉపయోగపడుతుందని ఈ స్థలాన్ని కొనుక్కున్నామని కానీ కొంతమంది భూ బకాసురులు అధికార పార్టీ నేతలు ఆ స్థలాన్ని కబ్జా చేసి మాకు మనశ్శాంతి లేకుండా చేస్తున్నారని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ జమ్మికుంట తహసిల్దార్ హుజురాబాద్ సబ్ రిజిస్టార్ కు ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. అధికార పార్టీ నేతల అంగ బలం ఆర్థిక బలం ముందు మా ఆవేదనను ఎవరు పట్టించుకోవడంలేదని అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని వారు పత్రిక ముఖంగా వేడుకున్నారు. మాకు న్యాయం జరగకపోతే చావే శరణ్యమని కష్టపడి కొనుక్కున్న భూమిని రియల్ వ్యాపారులు ఆక్రమించుకోవడం దీనిపై అధికారులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని వారు ప్రాధేయ పడుతున్నారు.

## పోగొట్టుకున్న ఫోన్లను బాధితులకు అందజేసిన సీఐ రామకృష్ణ గౌడ్




జమ్మికుంట, జూన్ 25 (నినాదం న్యూస్) : బుధవారం రోజున ఆకుల సదానందం అనే వ్యక్తి జమ్మికుంట పట్టణంలో పోగొట్టుకున్న తన వన్ ప్లస్ మొబైల్ ఫోన్, కోడిపాక సురేష్ అనే వ్యక్తి జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలో తన రెడ్మీ 9 ప్రో మొబైల్ ఫోన్ లను పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ ను సంప్రదించి ఫిర్యాదు చేయగా జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్ మొబైల్ ఫోన్ల ఐఎంఈఐ నంబర్ ద్వారా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా వారి యొక్క మొబైల్ ఫోన్ లని పట్టుకొని బాధితులకి అందజేశారు.సిఐ రామకృష్ణ గౌడ్ మాట్లా డుతూ ఎవరైనా తన మొబైల్ ఫోన్ లని పోగొట్టుకున్నప్పుడు వెంటనే సిఈఐ ఆర్ పోర్టల్ లో అప్లోడ్ చేయించుకోవాలని జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ సుధగాని రామకృష్ణ గౌడ్ సూచించారు. సీఐ రామకృష్ణ గౌడ్ వెంటనే స్పందించి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను పట్టుకొని బాధి తులకు అందజేయడంతో సీఐ రామకృష్ణ గౌడ్ కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.


## వ్యవసాయానికి రైతు భరోసా ఎంతో ఉపయోగం

- హుజురాబాద్ పట్టణ మహిళా అధ్యక్షురాలు యేముల పుష్పలత
- రైతుల పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు



జమ్మికుంట, జూన్ 25 (నినాదం న్యూస్) :వ్యవసాయం దండగ కాదు పండగ అని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ ఒకే విడతలో రైతు రుణమాఫీ రైతు భరోసా సన్న వడ్లకు బోనస్ అందించి వారికి అండగా నిలిచినది కాంగ్రెస్ ప్రభుత్వం అని హుజురాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వేముల పుష్పలత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పక్షపాతి అని మరోసారి రుజువు చేసుకుంది. గతంలో చూసినట్లయితే వరి వేస్తేనే ఉరి అనే విధంగా ఉండేది. కానీ ఈరోజు దండగ కాదు పండగ అని రైతు కళ్ళల్లో ఆనందం నింపిన పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం సంవత్సరానికి ఎకరానికి 12,000 రూపాయలను అన్ని వర్గాల రైతులకు రైతు భరోసా అందించి వారికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందని తెలిపారు. తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయలను రైతు భరోసాలో భాగంగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని అన్నారు. భరోసాతో రైతులు ఎంతో సంతోషంగా పండగ చేసుకుంటున్నారని రైతుల కళ్ళల్లో ఆనందం నింపిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఇప్పటివరకు ఒక కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె దక్కుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని ఎంతోమంది అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పొందుతూ ఎంతో సంతోషంగా ఉంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు మెచ్చే విధంగా సుపరిపాలన అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులు పొన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబు తో పాటు హుజురాబాద్ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతూ ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై స్పందిస్తూ సేవలందిస్తున్న నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# అవని



మన శరీరానికి రక్తం ఇంధనం లాంటిదన్న విషయం అందరికీ తెలిసిందే. అందులోనే కణాలకు కావల్సిన శక్తి ఉంటుంది. అవయవాల పోషణకు సంబంధించిన పోషకాలు కూడా ఉంటాయి. రక్తాన్ని పరీక్షించే మనకు ఉన్న వ్యాధులను వైద్యులు నిర్ధారిస్తారు. అందువల్ల రక్తం చాలా ముఖ్య పాత్ర పోషిస్తుంది. అయితే ప్రస్తుతం చాలా మందిలో రక్తహీనత సమస్య వస్తోంది. దీన్నే అనీమియా అని కూడా అంటారు. శరీరంలో ముఖ్యంగా ఐరన్ లోపించడం వల్లే రక్తహీనత వస్తుంది. దీంతో తీవ్రమైన నీరసం, అలసట కలుగుతాయి. కనుక ఐరన్ ఉన్న ఆహారాలను రోజూ తినాల్సి ఉంటుంది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చి (ఐసీఎంఆర్) చెబుతున్న ప్రకారం వ్యక్తిని బట్టి రోజుకు తీసుకోవాల్సిన ఐరన్ పరిమాణం మారుతుంది.

# రోజుకు మన శరీరానికి ఐరన్ ఎంత అవసరం..?

## ఐరన్ ఉన్న ఆహారాలు ఏమిటి..?

**ఎవరెవరికి ఎంత..?**
19 ఏళ్లకు పైబడిన పురుషులకి రోజుకు 8 మిల్లీగ్రాముల మేర ఐరన్ అవసరం అవుతుంది. అదే మహిళలకు అయితే 19 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారికి రోజుకు 18 మిల్లీగ్రాముల ఐరన్ అవసరం. అంటే పురుషుల కన్నా స్త్రీలకే ఎక్కువ ఐరన్ అవసరం అవుతుందన్నమాట. అలాగే 51 ఏళ్లు పైబడిన వారికి రోజుకు 8 మిల్లీగ్రాముల మేర ఐరన్ చాలు. గర్భంతో ఉన్న మహిళలకు రోజుకు 27 మిల్లీగ్రాముల మేర ఐరన్ కావాలి. బాలింతలకు రోజుకు 10 మిల్లీగ్రాముల వరకు ఐరన్ అవసరం అవుతుంది. 14 నుంచి 18 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న బాలురకు రోజుకు 11 మిల్లీగ్రాములు, బాలికలకు రోజుకు 15 మిల్లీగ్రాముల మేర ఐరన్ కావల్సి ఉంటుంది. చిన్నారులకు రోజుకు 7 మిల్లీగ్రాముల మేర ఐరన్ అవసరం అవుతుంది.



**మాంసాహారులు అయితే...**
ఐరన్ ఉన్న ఆహారాలను అధికంగా తీసుకోవడం వల్ల ఈ పోషక లోపం లేకుండా జాగ్రత్త పడవచ్చు. దీంతో రక్తం తయారవుతుంది. రక్త హీనత తగ్గుతుంది. ఐరన్ మనకు ఎక్కువగా మటన్, చికెన్, చేపలు, కోడిగుడ్ల ద్వారా లభిస్తుంది. మాంసాహారం తినే వారు అయితే వీటిని తరచూ తింటుంటే కావల్సినంత ఐరన్‌ను పొందవచ్చు. ఇక పప్పు దినుసుల్లోనూ ఐరన్ అధికంగా లభిస్తుంది. ముఖ్యంగా నల్ల శనగల్లో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. అలాగే రాజ్మా, బ్లాక్ బీన్స్, సోయా బీన్స్‌లోనూ మనం ఐరన్‌ను పొందవచ్చు. ఆకుకూరల్లో పాలకూర చాలా ముఖ్యమైందిగా చెప్పబడుతుంది. దీని ద్వారా మనకు కావల్సినంత ఐరన్‌ను పొందవచ్చు. అలాగే మెంతి ఆకులు, మునగాకులు, తోటకూర, కొత్తిమీరలలోనూ ఐరన్ అధికంగానే ఉంటుంది.

**వీటిని కూడా తినవచ్చు...**
గుమ్మడికాయ విత్తనాల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. రోజూ గుప్పెడు విత్తనాలను కాస్త వేయించి తింటే మంచిది. అలాగే నువ్వులను కూడా తినవచ్చు. బాదంపప్పు, జీడిపప్పు, పిస్తాను ఆహారంలో భాగం చేసుకున్నా కూడా ఐరన్‌ను పొందవచ్చు. అవిసె గింజల ద్వారా కూడా మనకు ప్రయోజనం కలుగుతుంది. ఐరన్ కోసం క్వినోవా, ఓట్స్, రాగులు, జొన్నలు, సజ్జలు, బ్రౌన్ రైస్ వంటివి తినవచ్చు. ఇవన్నీ రక్తం తయారయ్యేలా చేస్తాయి. రక్తహీనతను తగ్గిస్తాయి. అలాగే కిస్మిస్‌లు, డ్రై యాప్రికాట్స్, ఖర్జూరాలు, ప్రూన్స్ అనే పండ్లను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. బీట్‌రూట్, బ్రోకలీ, పొట్టుతో ఉన్న ఆలుగడ్డలు, పుట్టగొడుగులను కూడా ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. బెల్లం, పనీర్, డార్క్ చాకొలెట్ వంటి ఆహారాలను కూడా తినవచ్చు. అయితే ఐరన్ ఉన్న ఆహారాలను టీ, కాఫీలతో తీసుకోకూడదు. లేదంటే శరీరం ఐరన్‌ను గ్రహించలేదు. ఐరన్‌ను అధికంగా శోషించుకోవాలంటే విటమిన్ సి ఉన్న ఆహారాలను తినాల్సి ఉంటుంది. దీంతో ఐరన్ లోపం నుంచి బయట పడవచ్చు. రక్తహీనత కూడా తగ్గిపోతుంది.



# సొరకాయ తెప్లా



**కావలసిన పదార్థాలు**
సొరకాయ తురుము: ఒక కప్పు,
గోధుమ పిండి: ముప్పావు కప్పు
జొన్న పిండి: ముప్పావు కప్పు
ధనియాల పొడి: పావు స్పూను
జీలకర్ర పొడి: పావు స్పూను
పసుపు: చిటికెడు, పచ్చిమిర్చి: రెండు
కొత్తిమీర: నాలుగు రెబ్బలు,
కారం: అరస్పూను
ఉప్పు: తగినంత, నెయ్యి: నాలుగు టీ స్పూన్లు

**తయారీ విధానం:**
ముందుగా సొరకాయను చెక్కుతీసి తురమాలి. ఒక కప్పెడు అయ్యాక దాన్ని పక్కకు పెట్టుకోవాలి. పచ్చిమిరపకాయలు, కొత్తిమీరను సన్నగా తరగాలి. ఇప్పుడు ఒక గిన్నె తీసుకుని అందులో గోధుమ పిండి, జొన్న పిండి, ఉప్పు, కారం, పసుపు, జీలకర్ర–ధనియాల పొడులు వేసి కలపాలి. చివర్లో సొరకాయ తురుము, ఇందాక తరిగి పెట్టుకున్న పచ్చిమిర్చి, కొత్తిమీరను కూడా వేసి చపాతీ పిండిలాగా కలుపుకోవాలి. ఆ మిశ్రమాన్ని మోస్తరు ఉండల్లా చేసి రొట్టెల్లాగా నొక్కుకోవాలి. పొయ్యి మీద బాణలి పెట్టి వేడయ్యాక కొద్దిగా నెయ్యి వేసి ఈ రొట్టెల్ని కాల్చుకోవాలి. పచ్చడి, చిన్న ముక్క లుగా తరిగిన మామిడి పండ్ల కాంబినేషన్‌లో తింటే సొరకాయ తెప్లా రుచి వహ్వా అనిపి స్తుంది. సొరకాయ తురుము వేస్తాం కాబట్టి పిండిని ఎక్కువసేపు నిల్వ ఉంచితే నీరుగారి పోతుంది. కాబట్టి కలిపిన అయిదు పది నిమిషాల్లోనే రొట్టెలు చేసుకోవాలి.

## కొత్తిమీర జ్యూస్‌ను రోజూ ఉదయం పరగడుపునే తాగితే కలిగే

# అద్భుతమైన లాభాలు

***కొత్తిమీరను మనం రోజూ చేసే వంటల్లో వేస్తుంటాం. కూరల్లో ఎక్కువగా కొత్తిమీరను చివర్లో అలంకరణ కోసం వేస్తారు. కానీ ఆరోగ్య ప్రయోజనాలను అందించడంలో కొత్తిమీరను మించింది లేదని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. కొత్తిమీర మనకు అనేక లాభాలను అందిస్తుంది. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు కొత్తిమీరలో ఉంటాయి. కొత్తిమీరను రోజూ ఉదయం పరగడుపునే జ్యూస్‌లా తయారు చేసి తాగాలని, దీంతో ఎంతో మేలు కలుగుతుందని చెబుతున్నారు. కొత్తిమీరలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్లు సి, ఎ, ఇలతోపాటు పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవన్నీ శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, వాపులు తగ్గిపోతాయి. దీని వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు.***


**కొలెస్ట్రాల్‌కు చెక్...**
కొత్తిమీర ఆకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తుంది. కొత్తిమీరలో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి పలు రకాల బ్యాక్టీరియా, ఫంగస్ ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాయి. దీంతో ఇన్ ఫెక్షన్లు తగ్గుతాయి. కొత్తిమీర జ్యూస్‌ను తాగితే సీజనల్ వ్యాధులను తగ్గించుకోవచ్చు. దగ్గు, జలుబు నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. కొత్తిమీర జ్యూస్‌ను రోజూ ఉదయం పరగడుపునే సేవిస్తుంటే శరీరంలో ఉండే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. కొత్తిమీరలో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ కంట్రోల్ అవుతుంది. హైబీపీ ఉన్నవారికి కొత్తిమీర జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది.

**డయాబెటిస్ ఉంటే..**
కొత్తిమీర జ్యూస్‌ను సేవించడం వల్ల జీర్ణాశయంలో పలు ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి జీర్ణ శక్తిని మెరుగు పరుస్తాయి. అజీర్తిని తగ్గిస్తాయి. గ్యాస్, కడుపు ఉబ్బరం, పొట్టలో ఉండే అసౌకర్యం తగ్గిపోతాయి. కొత్తిమీర ఆకుల్లో ఉండే యాంటీ మైక్రోబియల్ గుణాలు జీర్ణ వ్యవస్థలో ఉండే చెడు బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తాయి. దీంతో విరేచనాలు తగ్గుతాయి. అలాగే మలబద్దకం నుంచి కూడా బయట పడవచ్చు. షుగర్ ఉన్నవారికి కూడా ఈ జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది. దీన్ని రోజూ తాగితే ఇన్సులిన్ సరిగ్గా ఉత్పత్తి అవడంతోపాటు శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ సమస్య ఉన్నవారు రోజూ కొత్తిమీర జ్యూస్‌ను తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

**చర్మ కాంతికి..**
కొత్తిమీరలో విటమిన్లు ఎ, సి, ఇ, కెరోటినాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి కంటి చూపును మెరుగు పరుస్తాయి. కళ్లు ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. కొత్తిమీర జ్యూస్‌ను సేవించడం వల్ల చర్మం సైతం ఆరోగ్యంగా ఉంటుంది. కణాలు డ్యామేజ్ అవకుండా సురక్షితంగా ఉంటాయి. దీని వల్ల చర్మ కాంతి పెరుగుతుంది. సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. కొత్తిమీర ఆకుల్లో ఉన్న యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు చర్మ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. చర్మంపై ఉండే వాపులను పోయేలా చేస్తాయి. దీంతో మొటిమలు, దద్దుర్లు, ఇతర చర్మ సమస్యలు తగ్గుతాయి. కొత్తిమీర ఆకుల్లో ఉండే క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్ వంటి మినరల్స్ ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇలా కొత్తిమీర జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. కనుక ఈ జ్యూస్‌ను సేవించడం మరిచిపోకండి.



# మార్కెట్




## మరోసారి లేఆఫ్స్‌కు
# సిద్ధమైన మైక్రోసాఫ్ట్.. !

ఆర్థిక అస్థిరత, పెరుగుతున్న కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం వల్ల టెక్ ఇండస్ట్రీలో ఉద్యోగాల కోతలు కొనసాగుతున్నాయి. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ లాంటి దిగ్గజ కంపెనీలు వందల మంది ఉద్యోగులను ఇంటికి పంపుతున్నాయి. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 130కిపైగా కంపెనీలు దాదాపు 61 వేల మందికి పైగా ద్యోగులను తొలగించాయి. ఇక ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఇప్పటికే వేలాది మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. తాజాగా మరో రౌండ్ లేఆఫ్స్‌కు సంస్థ సిద్ధమవుతున్నట్లు తెలిసింది. 2025 ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో మైక్రోసాఫ్ట్ మరోసారి ఉద్యోగుల కోతకు సిద్ధమైనట్లు విశ్వసనీయ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. కంపెనీ పునర్నిర్మాణంలో భాగంగా వేలాది మందిపై వేటు వేయనున్నట్లు తెలిపింది. వచ్చే వారం ప్రారంభంలో లేఆఫ్స్ గురించి సంస్థ ప్రకటించే అవకాశం ఉన్నట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి. వేలాది మందిపై ఈ ప్రభావం ఉండనున్నట్లు సమాచారం. తాజా లేఆఫ్సలు విభాగంలో ఉండనున్నట్లు సమాచారం. గత 18 నెలల కాలంలో మైక్రోసాఫ్ట్ చేపట్టనున్న నాలుగో అతిపెద్ద ఉద్యోగాల కోత ఇదే కావొచ్చని టెక్ వర్గాలు భావిస్తున్నాయి. వరుస లేఆఫ్స్‌తో సంస్థలోని ఉద్యోగులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు ఎలాంటి వార్త వినాల్సొస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. కాగా, మైక్రోసాఫ్ట్ ఈ ఏడాది మే నెల మధ్యలో వేలాది మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. తమ సిబ్బందిలో మూడు శాతం మందికి లేఆఫ్‌లు ఇచ్చింది. అంటే దాదాపు 6వేల మందిని తొలగించింది. 2023లో 10 వేలమందికి ఉద్వాసన పలికిన అనంతరం ఇదే రెండో అతిపెద్ద తొలగింపు. మేనేజ్‌మెంట్ స్థాయిలను తగ్గించడం, సంస్థ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడమే ముఖ్య లక్ష్యమని సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఇక ఈ ఏడాది జనవరిలో కూడా పనితీరు ఆధారంగా కొంతమందిని సంస్థ తొలగించిన విషయం తెలిసిందే. ఈనెల ఆరంభంలో కూడా పలువురిపై సంస్థ వేటు వేసింది. డైనమిక్ మార్కెట్‌లో పోటీదారుగా నిలవడానికి, కంపెనీ పునర్ నిర్మాణ లక్ష్యాన్ని చేరుకోవడానికి కోతలు తప్పడం లేదని మైక్రోసాఫ్ట్ పేర్కొంది. 'మార్కెట్‌లో పైచేయి సాధించేలా సంస్థను ఉత్తమంగా ఉంచేందుకు అవసరమైన సంస్థాగత మార్పులను అమలు చేస్తున్నాం' అని మైక్రోసాఫ్ట్ తెలిపింది.

# సెన్సెక్స్ 530 పాయింట్ల జంప్

## డీఐఐల రికార్డు రూ. 3.56 లక్షల కోట్లు



భారత స్టాక్ మార్కెట్లు బుధవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ, క్రూడ్ ధరల పతనం, స్థిరమైన అమెరికన్ డాలర్ వంటి అనుకూల సంకేతాలతో మార్కెట్లు పుంజుకున్నాయి. ఈ క్రమంలో ఉదయం 10.20 గంటలకు సెన్సెక్స్ 527 పాయింట్లు ఎగిసిపడి 82,582కి చేరింది. నిఫ్టీ కూడా 138 పాయింట్లు పెరిగి 25,441 వద్ద నిలిచింది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 103, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 225 పాయింట్లు లాభపడింది. దీంతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాప్ విలువ రూ. 453.31 లక్షల కోట్లకు చేరింది. గత సెషన్‌లో పోలిస్తే రూ. 3.07 లక్షల కోట్లు కొత్తగా వచ్చాయి.

**డీఐఐల దూకుడు...**
రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ (%ూ‌్ఖూ%) ద్వారా పెరుగుతున్న ఆదరణ డీఐఐలను స్థిరంగా ఉంచిందని నిపుణులు చెబుతున్నారు. మిడ్, స్మాల్ క్యాప్ స్టాక్స్ గ్రోత్ కూడా 2024లో ఈ రికార్డు కొనుగోళ్లకు కారణమన్నారు. అంతర్జాతీయ మార్కెట్లు, ప్రధానంగా నాస్‌డాక్ 100 రికార్డు గరిష్ఠాలకు చేరుకోవడంతో భారత మార్కెట్లకు ఊపునిచ్చింది. ఈ క్రమంలో బీఎస్ఈలో 48 షేర్లు 52 వారాల గరిష్ఠాలను తాకగా, 25 షేర్లు 52 వారాల కనిష్ఠాలకు చేరాయి. మొత్తం 3,225 షేర్లలో 2,467 షేర్లు లాభాల్లో, 623 షేర్లు నష్టాల్లో, 148 షేర్లు మార్పు లేకుండా ట్రేడయ్యాయి.

**టాప్ గెయినర్స్ లూజర్స్...** సెన్సెక్స్‌లో టైటాన్, హెచ్‌సీఎల్ టెక్, హెచ్‌యూఎల్, భారతీ ఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్, రిలయన్స్, ఇన్ఫోసిస్ షేర్లు 1.51% వరకు పెరిగాయి. మరోవైపు భారత్ ఎలక్ట్రిక్, కోటక్ మహీంద్రా, %బాదీ×% లైఫ్ ఇన్సూరెన్స్, ఐచర్ మోటార్స్, యాక్సిస్ బ్యాంక్ కంపెనీల స్టాక్స్ టాప్ 5 నష్టాల్లో ఉన్నాయి. బీఈఎల్, కోటక్ మహీంద్రా బ్యాంక్ మాత్రం 1% వరకు నష్టపోయాయి. కోటక్ సెక్యూరిటీస్ ఈక్విటీ రిసెర్చ్ హెడ్ శ్రీకాంత్ చౌహాన్ మాట్లాడుతూ బ్యాంక్ నిఫ్టీకి 56,100 వద్ద మద్దతు ఉందన్నారు. ఈ స్థాయి పైన ఉంటే 56,850–57,100 వైపు బౌన్స్ బ్యాక్ అవుతుందన్నారు. 56,100 కంటే తక్కువకు పడితే, 55,700–55,500 స్థాయిలకు చేరవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు.

**యూఎస్ మార్కెట్ల ర్యాలీ...** మంగళవారం యూఎస్ మార్కెట్లు 1% కంటే ఎక్కువ ర్యాలీ చేశాయి. డౌ జోన్స్ 507 పాయింట్లు (1.2%), నాస్‌డాక్ కాంపోజిట్ 1.4% పెరిగాయి. ఇరాన్–ఇజ్రాయెల్ కాల్పుల విరమణతో క్రూడ్ ధరలు భారీగా పడిపోయాయి. యూఎస్ క్రూడ్ 6% తగ్గి %వి%64.37 వద్ద, బ్రెంట్ క్రూడ్ కూడా పతనమైంది.

# అద్భుతం చేసిన టాటా స్కీమ్

**నెలకు రూ. 10 వేలు పక్కనబెడితే ఇలా చేతికి రూ. 1.71 కోట్లు!**

మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడం లాభదాయకమని మరోసారి రుజువైంది. టాటా ఈక్విటీ పీ/ఈ ఫండ్ అనే మ్యూచువల్ ఫండ్ పథకం ద్వారా ఇది సాధ్యమైంది. జూన్ 2004 నుంచి.. ఎవరైనా ఇందులో నెలకు రూ. 10 వేల చొప్పున సిప్ ద్వారా పెట్టుబడి పెట్టి ఉంటే, వారి పెట్టుబడి 21 ఏళ్లలో రూ. 1.71 కోట్లు అయ్యేది. ఈ పెట్టుబడి వార్షికంగా 16 శాతం రాబడిని అందించింది. దీర్ఘకాలికంగా పెట్టుబడి పెట్టడం వల్ల లాభాలు వస్తాయని చెప్పేందుకు ఇది చక్కటి ఉదాహరణగా నిలిచింది. దీనికి కారణం కాంపౌండింగ్ అనే సూత్రం. దీనిని కొందరు 'మ్యాజిక్' అని కూడా అంటారు. కాంపౌండింగ్ అంటే పెట్టుబడిపై వచ్చే రాబడిని అసలు మొత్తానికి కలపడం. దీనివల్ల తర్వాతి సంవత్సరాల్లో మరింత రాబడి వస్తుంది. ప్రారంభ పెట్టుబడి చాలా ఎక్కువగా పెరుగుతుంది ఇక్కడ పెట్టుబడిపై ఎంత కాలానికి రిటర్న్ ఎలా ఉన్నాయనేది ఇప్పుడు మనం చూద్దాం. ఒక సంవత్సరం పాటు ప్రతి నెలా రూ. 10 వేల చొప్పున సిప్ పెడితే ఇక్కడ మొత్తం పెట్టుబడి రూ. 1.20 లక్షలవుతుంది. కానీ ఏడాదిలో ఇది రూ. 1.14 లక్షలకు తగ్గింది. ఏడాదిలో ఇక్కడ నష్టం వచ్చిందన్న మాట. మూడు సంవత్సరాల పాటు ఇదే మొత్తాన్ని పెట్టుబడి పెడితే, రూ. 3.60 లక్షల పెట్టుబడి.. రూ. 4,65,579కి పెరిగింది. ఈ సమయంలో 17.47% రాబడి వచ్చింది. అలాగే 5 సంవత్సరాలు పెట్టుబడి పెడితే, రూ. 6 లక్షల పెట్టుబడి కాస్తా రూ. 9,66,059 అయింది. దీని ద్వారా 19.15 శాతం రాబడి వచ్చింది. 2004 జూన్‌లో ఈ స్కీమ్ ప్రారంభమైంది. అప్పటి నుంచి నెలకు రూ. 10 వేలు పెట్టుబడి పెడితే, మొత్తం రూ. 25 లక్షల పెట్టుబడి రూ. 1.71 కోట్లు అయి ఉండేది. అంటే ఇక్కడ వార్షికంగా 16 శాతం రాబడి వచ్చింది.

# మొబైల్‌లో కొత్త మల్వేర్

## క్షణాల్లోనే బ్యాంకు అకౌంట్ ఖాళీ..

ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగించే వినియోగదారులు మాల్వేర్ ముప్పును ఎదుర్కొంటున్నారు. అందుకే ఫోన్‌ను ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని నిపుణులు పదేపదే హెచ్చరిస్తుంటారు. ఎందుకంటే ఒక చిన్న పొరపాటు మీకు చాలా హాని కలిగిస్తుంది. హ్యాకర్లు డేటాను దొంగిలించడానికి, బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేయడానికి మాల్వేర్‌ను ఆశ్రయిస్తున్నారు. ఇప్పుడు కొత్త మాల్వేర్ భయం ఆండ్రాయిడ్ ఫోన్ వినియోగదారులను భయపెడుతోంది. ఇటీవలి మీడియా నివేదికలు.. గాడ్‌ఫాదర్ మాల్వేర్ నెమ్మదిగా దాని సామ్రాజ్యాన్ని వ్యాప్తి చేస్తోందని వెల్లడించాయి.

**గాడ్‌ఫాదర్ మాల్వేర్ లక్ష్యం ఎవరు?...** ఈ కొత్త మాల్వేర్ బ్యాంకింగ్, క్రిప్టోకరెన్సీ, ఇ-కామర్స్ యాప్‌లను లక్ష్యంగా చేసుకుంటోంది. వర్చువల్ ఫైల్ సిస్టమ్, ఇన్‌స్టంట్ స్పూఫింగ్, వర్చువల్ ప్రాసెస్ ఐడి వంటి అనేక విషయాలు ఈ మాల్వేర్ యాప్‌లను లక్ష్యంగా చేసుకోవడానికి సహాయపడుతున్నాయి. 2021లో వచ్చిన ఈ మాల్వేర్ పాత వెర్షన్ అనేక దేశాలలో భీభత్సం సృష్టించింది. అలాగే ఇప్పుడు కొత్త వెర్షన్‌లో తిరిగి వచ్చిన ఈ మాల్వేర్ మునుపటి కంటే ప్రమాదకరంగా మారింది. ఇది మీకు హాని కలిగించవచ్చు. భద్రతా సంస్థ జింపెరియం మాల్వేర్ కొత్త వెర్షన్‌ను కనుగొంది.

**పట్టుకోవడం కష్టం:** ఈ మాల్వేర్ నకిలీ లాగిన్ స్క్రీన్‌ను సృష్టించడమే కాకుండా మీకు తెలియకుండానే డివైజ్‌ను కూడా అధీనంలోకి తీసుకుంటుంది. మాల్వేర్ మీ ఫోన్‌లో హెూస్ట్ ఫైల్‌ను ఇన్‌స్టాల్ చేస్తుంది. మీ ఫోన్‌లో అసలు బ్యాంకింగ్ యాప్ ఖచ్చితమైన కాపీని సృష్టిస్తుంది. దీని వలన అసలు, నకిలీ యాప్ మధ్య తేడాను గుర్తించడం కష్టమవుతుంది. ఈ మాల్వేర్‌ను గుర్తించడం మీకు మాత్రమే కాకుండా, కొన్నిసార్లు యాంటీవైరస్ యాప్ కూడా దానిని పట్టుకోవడం కష్టమవుతుంది. మీరు యాప్‌ను తెరిచిన వెంటనే మాల్వేర్ మిమ్మల్ని వర్చువల్ వెర్షన్‌కు తీసుకెళుతుంది. దీని ఇంటర్‌ఫేస్ నిజమైన యాప్ లాగా కనిపిస్తుంది. మాల్వేర్ మీ ప్రతి పనితీరును పర్యవేక్షిస్తుంది. ఈ ప్రమాదకరమైన మాల్వేర్ మీ పాస్‌వర్డ్, పిన్, బ్యాంకింగ్ సందేశాలను కూడా దొంగిలించడం ద్వారా మీకు హాని కలిగిస్తుంది. మీరు యాప్‌ను ఉపయోగించనప్పుడు, ఈ మాల్వేర్ మీకు తెలియకుండానే డబ్బును బదిలీ చేయడం ద్వారా మీ బ్యాంక్ ఖాతాను కూడా ఖాళీ చేస్తుంది. ఇది కూడా ప్రమాదకరమైనది. మీకు యాప్స్ ఉపయోగిస్తున్నప్పుడు మీకు తెలియకుండానే ఈ ప్రమాదకరమైన మాల్వేర్ బ్యాంక్ రౌండ్‌లో రహస్యంగా దాని పని అది చేసుకుంటూనే ఉంటుంది.

**గాడ్‌ఫాదర్ మాల్‌వేర్ నుండి మీ ఫోన్‌ను ఎలా రక్షించుకోవాలి?**
1. మాల్వేర్‌ను నివారించడానికి వంటి విశ్వసనీయ ప్లాట్‌ఫారమ్‌ల నుండి మాత్రమే యాప్‌లను డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేయండి. 2. ఫోన్ సెట్టింగ్‌లకు వెళ్లి తెలియని మూలాల నుండి యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకునే ఆప్షన్‌ను ఆఫ్ చేయండి. 3. ఫోన్ సాఫ్ట్‌వేర్, భద్రతా పరిష్కారానికి సంబంధించిన అప్‌డేట్ ఉంటే, ఫోన్ ఎల్లప్పుడూ అప్‌డేట్‌గా ఉండేలా వెంటనే దాన్ని ఇన్‌స్టాల్ చేయండి. 4. తెలియని ఇమెయిల్ లేదా సందేశంలోని ఏదైనా లింక్‌పై క్లిక్ చేయడంలో పొరపాటు చేయవద్దు. ఏ దేశంలో దీని ప్రభావం ఎక్కువగా ఉంది? జింపెరియం నివేదిక ప్రకారం.. ఈ ప్రమాదకరమైన మాల్వేర్ టర్కీలోని దాదాపు 500 యాప్‌లను ప్రభావితం చేస్తోంది. కానీ దాని పాత వెర్షన్ లాగానే, ఈ కొత్త వెర్షన్ కూడా ఇతర దేశాలకు వ్యాపించి మీకు హాని కలిగించవచ్చు.

# 29లోగా రేషన్ బియ్యం తీసుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్

**ఆసిఫాబాద్,జూన్ 25(నినాదం న్యూస్) :** రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం అందిస్తున్న 3 నెలల రేషన్ సన్నబియ్యంను ఈ నెల 29వ తేదీలోగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించి రేషన్ కార్డుదారులకు ఉచితంగా రేషన్ సన్న బియ్యం ను అందిస్తుందని, రేషన్ కార్డుదారులు ఈ నెల 29వ తేదీలోగా తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 1 లక్ష 41 వేల 904 రేషన్ కార్డు దారులు ఉన్నారని, వీరికి 3 నెలలకు గాను 9 వేల 100 మెట్రిక్ టన్నుల బియ్యం జిల్లాకు కేటాయించగా ఇప్పటి వరకు 90 శాతంతో 1 లక్ష 21 వేల 85 మంది కార్డుదారులు బియ్యం తీసుకున్నారని తెలిపారు. మిగిలిన రేషన్ కార్డుదారులు ఈ నెల 29వ తేదీలోగా తీసుకోవాలని, పనుల నిమిత్తం ఆయా ప్రాంతాలలో ఉండే వారికి పోర్టబులిటీ సౌకర్యం ఉందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పేద కళాకారుడికి ఆర్థిక చేయూత

- మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్



**సుల్తానాబాద్, జూన్ 25(నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన వడ్లూరి శ్రీనివాస్ అనే పేద కళాకారుడికి సర్పంచుల ఫో రం మాజీ మండలాధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని నిరూపించుకున్నాడు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఆర్థిక సహాయాన్ని అందజేసి, శాలువాతో సన్మా నించారు.

# నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

- వెంకటేష్ దోత్రే, జిల్లా కలెక్టర్



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 25(నినాదం న్యూస్) :** జిల్లాలో నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించి ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో సెర్ప్ ఎ.పి.ఎం.లు, కంప్యూటర్ ఆపరేటర్లకు ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఇస్తున్న ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి మహిళ అక్షరాస్యత కలిగి ఉండాలని, నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. జిల్లాలో 22 వేల 494 మంది అక్షరాస్యత లేని మహిళలను గుర్తించడం జరిగిందని, వీరిని అక్షరాస్యులుగా మార్చడంలో సెర్ప్ సిబ్బంది, ఆపరే టర్లు ప్రతి ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించాల న్నారు. ఇప్పటివరకు 10 వేల 227 మంది అభ్యాసకులు, 1067 మంది వాలంటీలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అక్షర చేత కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, ఉల్లాస్ యాప్ ద్వారా వివరాల నమోదు ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. అనంతరం నేషనల్ స్టూడెంట్ పర్యావరణ కాంపిటీషన్ - 2025 గోడ ప్రతులను ఆవిష్కరించారు. అనంతరం సెర్ప్ ఎ.పి.ఎం. లతో సమీక్ష సమావేశం నిర్వహించి స్వయం సహాయక సంఘాల వారికి స్త్రీ నిధి రుణాలు, బ్యాంకు లింకేజీల ప్రక్రియ బ్యాంకర్ల సహకారంతో త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించిన విధంగా ప్రధానోపాధ్యాయుల సంతకాలు తీర్చుకోవాలని, మహిళ సంఘాలు ఆర్థిక బలోపేతం కొరకు ఆసిఫాబాద్, కాగజ్ నగర్ పట్టణాలలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలని తెలిపారు. గిరిజన మహిళ సంఘాల ఆధ్వర్యంలో సౌర విద్యుత్ ఉత్పాదకత కొరకు నాలుగు ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సమన్వయకర్త కట్కం మధుకర్, అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి వంగల నాగరాజు, రిసోర్స్ పర్సన్స్ కొప్పుల మోహన్, తుకారం తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు బుక్కుల పంపిణీ



**మంథని టౌన్ జూన్ 25 (నినాదం న్యూస్):** మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో తెలుగు అకాడమీ ముద్రించిన పాఠ్య పుస్తకాలతో పాటు శ్రీ సీతా రామ సేవ సదన్ వారు అందించిన నోటు బుక్కులను విద్యార్థులకు బుధవారం ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివే వారికి వేల రూపాయలు విలువైన అకాడమీ పుస్తకాలని అందించామన్నారు. ప్రైవేటు సంస్థలకు ధీటుగా ఫలితాలు సాధిస్తూన్న ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ పొంది తాము అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాలొన్నారు.

# టౌన్ ప్లానింగ్ అధికారిపై తెలంగాణ టౌన్ ప్లానింగ్ డైరెక్టర్‌కు ఫిర్యాదు



**గోదావరిఖని జూన్ 25 (నినాదం న్యూస్):** పెద్దపెల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేష న్‌కు చెందిన టౌన్ ప్లానింగ్ అధికారి (టీపీఓ) నవీన్ తీవ్ర అవినీతి, అధికార దుర్వినియోగ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని. ఈ విషయమై రామగుండానికి చెందిన న్యాయవాది సింగం జనార్ధన్ తెలంగాణ రాష్ట్ర టౌన్ ప్లానింగ్ డైరెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో తెలిపిన వివరాల ప్రకారం, ఎన్టీపీసీ పరిధిలో ఉన్న లక్ష్మీ నరసింహ గార్డెన్స్ ఏ సి ఫంక్షన్ హాల్ యజమాని చింతలపల్లి కిషన్ రావు, మున్సిపల్ అనుమతులు లేకుండానే పార్కింగ్ స్థలంపై అక్రమంగా కాంపౌండ్ వాల్ నిర్మించారని పేర్కొ న్నారు. సంబంధిత ఫంక్షన్ హాల్ పై కూడా అనేక ఫిర్యా దులు చేసినప్పటికీ, అధికారుల నుండి ఎలాంటి చర్యలు తీసుకోబడలేదని వాపోయారు. టీపీఓ నవీన్ గత కొంత కాలంగా కార్యాలయంలో లభ్యం కాకపోవడమే కాకుండా, ఫోన్‌కాల్స్‌కు కూడా స్పందించడం లేదని, బాధితులతో కాకుండా ఫంక్షన్ హాల్ యజమానితో కుమ్మక్కై, ఫిర్యాదులను ఎలాంటి పరిశీలన లేకుండా కాలయాపన చేస్తున్నాడని ఫిర్యాదుదారు ఆరోపించారు. ఈ క్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి నవీన్‌పై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని, అలాగే అనుమతులు లేకుండా నిర్మించిన కాంపౌండ్ వాల్ గదులను తొలగించాలని డైరెక్టర్ టౌన్ ప్లానింగ్‌కి విజ్ఞప్తి చేశారు. ఇకపోతే ఈ వ్యవహారంపై పెద్దపెల్లి జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు లేఖను జతపరిచినట్లు ఆయన తెలిపారు. ఈ ఫిర్యాదుకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ మంత్రికి, మరియు ముఖ్యమంత్రి కార్యాలయానికి ప్రతులు పంపినట్లు వెల్లడించారు.

# కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా



**ఆసిఫాబాద్, జూన్ 25(నినాదం న్యూస్) :** గ్రామ పంచాయితీ కార్మికులకు పెండింగులో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ ఆద్వర్యంలో బుధవారం రెబ్బెన ఎంపిడిఓ కార్యాలయంలో ధర్నా చేపట్టారు. అనంతరం ఎంపీడీవో శంకరమ్మకు పలు డిమాండ్ తో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ..గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.కాగా జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.

# ఫర్టిలైజర్ యజమాని వేధింపులతోనే యువకుడి ఆత్మహత్య

- అతనిపై హత్యనేరం కేసు పెట్టాలి
- మృతుడి కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్
- వ్యాపారి ఇంటి ఎదుట బైఠాయించి ఆందోళనకు దిగిన గ్రామస్తులు నాయకులు



**ఆసిఫాబాద్, జూన్ 25 (నినాదం న్యూస్) :** ఫర్టిలైజర్ యాజమాని రాచకొండ కృష్ణ వేధింపుల కారణంగానే రాజశేఖర్ ఆత్మహత్య చేసుకున్నాడని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. రాజశేఖర్ మృతి కారణమైన యాజమాని రాచకొండ కృష్ణ పై హత్య నేరం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నిందితుడు కృష్ణ ఇంటిముందు బైఠాయించి గ్రామస్తులతో కలిసి ఆందోళనకు చేపట్టారు. తీసుకున్న 10 వేల అప్పు కోసం వేధింపులకు పాల్పడటంతో పాటు దుర్భాషలాడంతో రాజశేఖర్ మనస్థాపానికి లోనై ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. మృతుడి కుటుంబానికి రూ 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ధర్నా పాల్గొన్నారు. యాజమాని వేధింపులు భరించలేక రాజశేఖర్ ఆత్మహత్య చేసుకోవడం భదకరమైన విషయమన్నారు. నిందితుడిన్ని పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేసేవరకు ఆందోళన కొనసాగిస్తామని గ్రామస్తులు చెప్పా రు. రాజశేఖర్ మృతికి కారణమైన రాచకొండ కృష్ణ కేసు నమోదు చేసి. అతన్ని అదుపు తీసుకున్నామని. ఆందోళన విరమించాలని పెంచకలపేట ఎస్సై కొమురయ్య కోరారు. ఆయన వినిపించుకోలేదు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారు.

# డ్రగ్స్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జడ్జి సునిత




**పెద్దపల్లి, జూన్ 25(నినాదం న్యూస్) :** యువత చెడు అలవాట్లు,డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ప్రిన్సిపల్ జిల్లా జడ్జి సునిత అన్నారు.జిల్లా కోర్టులో బుదవారం ఆంటీ డ్రగ్స్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా జిల్లా జడ్జి సునిత మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లి తండ్రుల మీద ఉందని అన్నారు. డ్రగ్స్ అలవాటు తో జీవితాలు పాడవుతాయని అన్నారు.అలాగే డ్రగ్స్ అమ్మినా, సరఫరా చేసిన కఠిన శిక్షలు అమలు అవుతాయని గుర్తు చేశారు.

# పాఠశాల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రాథమిక పాఠశాల పేయింటింగ్, డ్యూల్ డెస్క్ ఏర్పాటు ప్రతిపాదనలు అందించాలి
- జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్



**సుల్తానాబాద్, జూన్ 25(నినాదం న్యూస్):** పాఠశాల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు తీసు కుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నా రు.బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను జి ల్లా కలెక్టర్ కో య శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశా రు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్కోయ శ్రీ హర్ష మా ట్లాడుతూ, 27 లక్షల రూపాయలతో జిల్లా పరిష త్ ఉన్నత పాఠ శాలలో 6 తరగతి గదుల మర మ్మత్తు, రిన్నోవేషన్ పనులు పూర్తి చేశామని అ న్నారు. జ డ్పి పాఠశాలలో ప్రస్తుతం శిధిలావ స్థలో ఉన్న ఒక తరగతి గది,ప్రాథమిక పాఠశాల వద్ద తాత్కాలిక స్ట్రక్చర్ తొలగించి గ్రౌండ్ విస్తరించాల ని కలెక్టర్ ఆదేశించారు.గ్రౌండ్ నుంచి జెడ్పీ పాఠ శాలకు ఇంటర్ లాకింగ్ టైల్స్ తో పాత్ వే తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రాథమిక పా ఠశాలకు అవసరమైన పెయింటింగ్, విద్యార్థులకు డ్యూయల్ డెస్క్ బెంచ్ లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు అందించాలని అవసరమైన నిధులు వెంటనేమంజూరు చేస్తానని కలెక్టర్ పేర్కొన్నా రు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానా బాద్ ఎంపిడిఓ దివ్య దర్శన్ రావు,మండల వి ద్యాశాఖ అధికారి రాజయ్య, డిప్యూటీ ఈఈ పంచాయతీ రాజ్ దేవేందర్, ఏఈ సచిన్, హెడ్ మా స్టర్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొ న్నారు.

## కుమురం భీం జిల్లాలో పులి సంచారం

- పులి పాద ముద్రలు గుర్తించిన అటవీశాఖ అధికారులు



**ఆసిఫాబాద్ ,జూన్ 25 (నినాదం న్యూస్):** కుమురం భీం ఆసిఫా బాద్ జిల్లా పులి సంచారం కలకలం రేపుతోంది. తిర్యాని మండ లంలోని చోపిడి బిట్ పరిధిలో గల కైరిగుడ ఓసిపి, సోనాపూర్, గోలేటి గ్రామాల సమీపంలోని అటవీ ప్రాంతంలో పులి అడుగు లను బుధవారం అటవీ శాఖ అధికారులు గుర్తించారు. తిర్యాని మండలంలోని అడవి ప్రాంతం నుండి రెబ్బెన మండలంలోని రౌట సంకేపల్లి బీట్ పరిధిలోని అటవీ ప్రాంతం గుండా పులి వెళ్లినట్లు ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ తెలిపారు. సమీప ప్రాంతాల రైతులు, గిరిజనులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పులి సంచరించిన, కనపడిన అటవీశాఖ అధికారులకు, సిబ్బందికి సమాచారం ఇవ్వాలని, ఎలాంటి హాని చేయవద్దని ఎఫ్ఆర్ఓ కోరారు

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- చెడు అలవాట్లు,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- యాంటి డ్రగ్ క్యాంపెయిన్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి, జూన్25(నినాదం) :** డ్రగ్స్ మత్తు పదార్థాల వాడకాన్ని యువత తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తూ, దూరంగా ఉండాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృ త జిల్లా కలెక్టరేట్ లో డ్రగ్స్ కు వ్యతిరే కంగా ఏర్పాటు క్యాంపెయిన్ లో చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గోన్నారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడు తూ, యువత చెడు అలవాట్లు, మత్తు పదార్థా లకు దూరంగా ఉండాలని అన్నారు.సరదా కోసం ప్రారంభమయ్యే డ్రగ్స్ లాంటి అల వాట్లు మన జీవితాలను నాశనం చేస్తాయని అన్నారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. డ్రగ్స్ కు బానిసైన వారి కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసిందని,డ్రగ్స్ కు సంబంధించి ఎటువంటి సమాచారం తెలిసినా ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్ 14446 కు వెంటనే అందించాలని కలెక్టర్ సూచించారు.విద్యార్థులు సరైన మార్గంలో నడిచేలా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పిల్లలు చెడు అలవాట్లు చేసుకోకుండా చూడాలని, ఎప్పుడైనా విచిత్రంగా ప్రవర్తిస్తే వెంటనే దానికి గల కారణాలు తెలుసుకోవాలని, ఏదైనా అలవాట్లు ఉంటే మాన్పించేందుకు ప్రభుత్వ యంత్రాంగం, వైద్యశాఖలో ఉన్న నిపుణుల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల రావు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి



**మంచిర్యాలప్రతినిధి, జూన్25 (నినాదం న్యూస్):** జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు సీతారామ య్య పిలుపునిచ్చాడు. బుధవారం రోజున ఆర్కే 7 గనిలో నిర్వహించిన గేట్ మీటింగ్ సమావే శానికి హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, స్వాతంత్ర పూర్వం నుండి కార్మి కులు అనేక పోరాటాలు త్యాగాల ద్వారా సాధిం చుకున్న 44 కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరా యడానికి 4 లేబర్ కోడ్ లుగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాల పిలుపుతో దేశవ్యాప్తంగా జూలై 9 వ తేదీన ఒక్కరోజు దేశవ్యాప్త సమ్మె కు పిలుపునివ్వడం జరిగిందని పేర్కొన్నారు. బిఎంఎస్ మినహా అన్ని కార్మిక సంఘాలు ఈ సమ్మెకు మద్దతు తెలియజేయడం జరిగిందని సింగరేణిలో కూడా కార్మికులంతా కార్మిక సంఘాల భేదం లేకుండా సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కేంద్ర ప్రభుత్వానికి ఈ సమ్మె ఒక చెంపపెట్టు లా ఉండాలని వారు పిలుపునిచ్చారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్క హామీలను అమలు పరుస్తున్నామని, భవిష్యత్తులో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నింటిని అమలు పరుస్తామని వారు అన్నారు. గుర్తింపు కార్మిక సంఘంగా గెలిచిన వెంటనే ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు 1కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని యాజమాన్యంతో మరియు బ్యాంకు లతో మాట్లాడి ఒప్పించడం జరిగిందని, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మినహా అన్ని బ్యాంకులవారు కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించుటకు అంగీకరించారని, అదేవిధంగా కార్మికుడు సాధారణ మరణం చెందిన కూడా 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ఇవ్వడం కొరకు బ్యాంకులతో మాట్లాడతామని పేర్కొన్నారు. ఈనెల 27వ తేదీన కొత్తగూడెంలో డైరెక్టర్ పా తో గుర్తింపు కార్మిక సంఘంతో జరిగే స్ట్రక్చర్ సమావేశంలో కార్మికుల సమస్యలు పైన చర్చించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా, బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్రావు, ఏరియా కార్యదర్శులు ప్రసాద్ రెడ్డి, సంపత్, అడ్డు శ్రీనివాస్, గండి సతీష్,మైనింగ్ స్టాప్ నాయకులు శేఖర్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ఫిట్ కార్యదర్శి మారపల్లి సారయ్య, ఆకుల లక్ష్మణ్, సహాయ కార్యదర్శి సామిని సదానందం, నాయకులు దుర్గం బానేష్ ,శ్రీనివాస్, యాదగిరి, సందీప్, పవన్, రాజ్ కుమార్, చిలుక రమేష్, మాటూరి వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


# విద్య వ్యవస్థ దోపిడీని అరికట్టాలి

- బీసీ ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్
- విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎంఈవోకు వినతి



**జమ్మికుంట, జూన్ 25 (నినాదం న్యూస్) :** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, కార్పొ రేట్ సంస్థలలో దోపిడీని అరికట్టేందుకు ప్రభు త్వం చొరవ తీసుకోవాలని ఎంఈవో కు బీసీ ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ వినతి పత్రం సమర్పించారు, ఈ సంద ర్భంగా పంజాల రేవంత్ మాట్లాడుతూ బీసీ ఆజా ది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజ య్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఎంఈఓలకు వినతి పత్రాలు సమర్పిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన ప్రతి ప్రైవేట్ కళాశాలలో విజిలెన్స్ కమిటీలను ఏర్పాటు చేయాలి . ప్రతి జిల్లాలో ఫీజు రెగ్యులేటరీ కమిటీ ఏర్పాటు చేయాలి. అన్ని మండలాలకు రెగ్యులర్ యం. ఈ. ఓ లను నియమించాలి. ఫీజు నియం త్రణ చట్టం అమలు చేయాలి. కార్పొరేట్ సంస్థల లో పేద విద్యార్థులకు 25% ఉచితంగా కోటాను అమలు చేయాలి. హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంతోష్, శివకుమార్, అరవింద్,అవినాష్,తిరుపతి పాల్గొన్నారు

# నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలి



**పెద్దపల్లిరూరల్, జూన్25(నినాదం) :** మండలంలోని రాఘవాపూర్ రైతు వేదికలో బుధవారం పెద్దపల్లి మండలం వైద్య సిబ్బంది మరియు పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ సిబ్బంది తో వచ్చే వర్షాకాలం లో దోమలు, ఈగల ద్వారా ప్రభలే డెంగీ జ్వరాలు, విరోచనాలు సంక్రామించకుండా గ్రామ స్థాయిలో నీటి గుంతలు లేకుండా చర్యలు తీస్కోవడం, దోమలు పెరగకుండ నీటి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయడం, మురికి కాల్వలలో నీరు నిల్వ ఉండకుండా మురికి కాల్వలలో ఉన్న సిల్ట్ ఎప్పటికి అప్పుడు తీపించి నీరు నిల్వ ఉండకుండా చర్యలు చెప్పట్టాలి. ప్రతి మంగళవారం శుక్రవారం విధిగా డ్రైడే ఆక్టివిటీ చేయుట గురించి అధికారులు సూచనలు చేశారు. జిల్లా పంచాయతీ అధికారి, ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి, రాఘవాపూర్, రాగినేడు వైద్యాధికారులు, పెద్దపల్లి ఎం.పి.డి.ఓ, ఎం.పి.ఓ. వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే నగరం పరిశుభ్రం..

**పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల**





**ఖమ్మం, జూన్ 25 (నినాదం న్యూస్) :** పరిశుభ్రమైన ఖమ్మం నగరం తయారు చేసేందుకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 11వ డివిజన్ వరదయ్య నగర్‌లో నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వానలు రాక ముందే కార్పోరేషన్ అధికారులు ప్రత్యేక చొరవతో కాల్వలో మురుగు నీరు నిల్వ ఉండకుండా, ఎక్కడా చెత్త పేరుకొని పోకుండా, దుర్గంధం రాకుండా 100 రోజుల ప్రణాళిక సిద్ధం చేసుకుని గత 20 రోజులుగా ప్రతి డివిజన్ లో ప్రజల సహకారంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రతి ఇంటి నుంచి చెత్తను రోజూ సేకరిస్తున్నట్లు, రోడ్లు, డ్రైయిన్ లలో చెత్త వేయవద్దని అన్నారు. పరిశుభ్రమైన ఖమ్మం తయారు చేసేందుకు కార్పొరేషన్ చేసే కృషికి ప్రజలు సహకరించాలని మంత్రి కోరారు. మన నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు, మన పిల్లలకు మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రతి డివిజన్ లో ఉన్న డ్రైయిన్లను శుభ్రం చేయడం, పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, పిచ్చి మొక్కల తొలగింపు వంటి కార్యక్రమాలను చేపట్టామని అన్నారు. నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 11వ డివిజన్ లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టామని, రోడ్లను, డ్రైయిన్‌లను శుభ్రం చేస్తున్నట్లు తెలిపారు. 20 రోజుల క్రితం వర్షాకాలంలో పారిశుద్ధ్య నిర్వహణకు వంద రోజుల స్పెషల్ డ్రైవ్ చేపట్టామని అన్నారు. అంతకుముందు మంత్రివర్యులు వరదయ్య నగర్ లో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, పబ్లిక్ హెల్త్ ఇఇ వి.రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ద్వారా ట్రాఫిక్ పర్యవేక్షణ

**ఈ నెల 27నుంచి అందుబాటులోకి రానున్న సీసీ కెమెరాలు**
**సీపీ గౌష్ ఆలం ఐపీఎస్**



**కరీంనగర్, జూన్ 25 (నినాదం న్యూస్) :** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపిఎస్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన సిసిటివి కెమెరాలు, కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో వాటి కనెక్టివిటీ వాటి పనితీరును ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పోలీస్ కమిషనర్ కరీంనగర్ పట్టణ ప్రజలకు ఒక ముఖ్యమైన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు జూన్ 27 నుండి పూర్తిగా అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు. ఈ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను పర్యవేక్షిస్తామని, తదనుగుణంగా చలాన్లు జారీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ చర్యల యొక్క ప్రధాన లక్ష్యం పౌరుల భద్రతను పెంచడం,రోడ్డు ప్రమాదాలను నివారించడం. నగరంలో ట్రాఫిక్‌ను నియంత్రించడం అని కమిషనర్ పేర్కొన్నారు. సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణలో గుర్తించబడిన ముఖ్యమైన ట్రాఫిక్ ఉల్లంఘనలు.. ట్రాఫిక్ సిగ్నల్ దాటి ముందుకు వెళ్లడం. ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించకపోవడం. సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్: కారు నడుపుతున్నప్పుడు సీట్ బెల్ట్ ధరించకపోవడం. రాంగ్-సైడ్ డ్రైవింగ్: వ్యతిరేక దిశలో డ్రైవింగ్. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించడం: వాహనం నడుపుతున్నప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించడం. ట్రిపుల్ రైడింగ్: ఒకే ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించడం. అతివేగం ర్యాష్ డ్రైవింగ్: చాలా వేగంగా లేదా ప్రమాదకరమైన వేగంతో వాహనాన్ని నడపడం. పైన పేర్కొన్న ట్రాఫిక్ నిబంధనలలో దేనినైనా ఉల్లంఘించినందుకు వాహనదారులకు ట్రాఫిక్ చలాన్లు జారీ చేయబడతాయని కమిషనర్ హెచ్చరించారు. అందువల్ల, కరీంనగర్ నగర పౌరులు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని పోలీసులకు సహకరించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్‌స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్, ఖరీముల్లా ఖాన్, రమేష్, వెంకటేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు...

**ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్యాయత్నం**

**దాతలు ఆదుకోవాలంటు వేడుకోలు**




**మహాముత్తారం, జూన్ 25 (నినాదం న్యూస్) :** ఎవుసం మీద ఉన్న మక్కువతో సాగుచేసిన పంట ఆశించిన దిగుబడి రాక చేసిన అప్పులే మిగలడంతో మనస్థాపంతో ఆత్మహత్యయత్నా నికి పాల్పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నాడో రైతు. వివరాల్లోకి వెళ్తే... జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం దొబ్బలపాడు కు చెందిన అజ్మీరా జయరాజు అనే గిరిజన రైతు ఆర్థిక ఇబ్బందులతో గడ్డి మందు తాగి ఆత్మహత్యయత్నానికి ఒడిగట్టాడు. గమనించిన కుటుంబసభ్యులు హన్మకొండలోని చక్రవర్తి హస్పటల్‌లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. అయితే ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్న జయరాజుకు వైద్యం చేయించుకునే స్థోమత లేకపోవడంతో దాతల కోసం ఎదురుచూస్తున్నాడు. జయరాజు వ్యవసాయం చేసుకుంటూనే సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. గత ఏడాది పంట దిగుబడి సరిగ్గా రాకపోవడంతో చేసిన అప్పులే మిగిలాయి. దీంతో మానసికంగా కృంగిపోయిన జయరాజు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అయితే జయరాజుకు వైద్యం చేయించేందుకు ఇప్పటికే రూ.5లక్షల మేర ఖర్చు అయిందని, వ్యవసాయం చేసుకునే తమకు మెరుగైన వైద్యం అందించే స్థోమత లేదని ప్రభుత్వం, దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని జయరాజు కుటుంబసభ్యులు వేడుకుంటున్నారు. వ్యవసాయం మీద ఉన్న మక్కువతో సాగుచేసిన పంట ఆశించిన దిగుబడి రాకపోవడంతో జయరాజు ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతున్నారు. దాతలు ముందుకు వచ్చి సాయం అందిస్తే జయరాజుకు మెరుగైన వైద్యం అందించగల్గుతామని కుటుంబసభ్యులు తెలిపారు. దాతలు ఎవరైన సాయం అందించాలంటే.. కింద ఇచ్చిన ఫోన్ పే గానీ, గూగుల్ పే నెంబర్ 9014337404కు సాయం అందించాలని కోరారు.

# నల్గొండ ప్రభుత్వ ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

**60 సంవత్సరాల మహిళ కడుపులో 6 కిలోల కణితి తొలగింపు**





**నల్లగొండ ప్రతినిధి, జూన్ 25 (నినాదం న్యూస్) :** నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ల బృందం బుధవారం మరో అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించారు. నల్గొండ జిల్లా పర్వేదుల గ్రామానికి చెందిన 60 సంవత్సరాల మహిళ గత రెండు సంవత్సరాలుగా కడుపు నొప్పితో బాధపడుతు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధానాస్పత్రికి వైద్యం నిమిత్తం వచ్చింది. ఆస్పత్రిలోని వైద్యులు ఆ మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆమె కడుపులో కణతి ఉన్నట్లు గుర్తించారు. మహిళ కుటుంబ సభ్యుల సమ్మతితో బుధవారం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఆ మహిళకుఆపరేషన్ చేసి సుమారు 6 కిలోల బరువున్న 30ఐ30 సెంటిమీటర్లు కలిగిన కణతిని తొలగించారు. ఈ అరుదైన శాస్త్ర చికిత్సలో సర్జన్ల బృందం డాక్టర్ శ్రీకాంత్ వర్మ, డాక్టర్ నిఖిత ,డాక్టర్ వంశీ, డాక్టర్ దివ్య, అనస్తీషియా బృందం డాక్టర్ బద్రి నారాయణ, డాక్టర్ నవీన్, డాక్టర్ సుధా, డాక్టర్ గిరి, డాక్టర్ శ్వేతలు సుమారు నాలుగైదు గంటల పాటు శ్రమించి ఈ కణతిని తొలగించారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యంత అదునాతన వైద్య పరికరాలు, వైద్య సదుపాయాలు, డాక్టర్లు ఉన్నందున ఇలాంటి ఆపరేషన్లు నిర్వహించగలుగుతున్నామని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అరుణకుమారి తెలిపారు. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఇలాంటి అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా చేసిన డాక్టర్ల బృందాన్ని ఆమె అభినందించారు.


# సమన్వయంతో నగర అభివృద్ధి

**పారిశుధ్యానికి ప్రథమ ప్రాధాన్యత**
**ఫైళ్ళ కదలికలో వేగం పెంచాలి**
**అధికారుల్లో జవాబుదారీతనం ఉండాలి : కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, జూన్ 25 (నినాదం న్యూస్) :** నగర పాలక సంస్థ లోని అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తూ నగర సమగ్ర అభివృద్ధి కోసం పనిచేయాలని కరీంనగర్ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి పమేలా సత్పతి మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. నాళాల్లో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించి వరద నీరు ఎప్పటికప్పుడు వెళ్లిపోయేలా చూడాలని అన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేసే వారిపై నిఘా ఉంచి జరిమానా విధించాలని సూచించారు. అవసరమైన చోట పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, వాటి నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూడళ్ళలో అభివృద్ధి పనులు, డివైడర్ల నిర్మాణం, మొక్కల పెంపకం, వాటి నిర్వహణ వాటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. నగరంలోని పార్కులు, వాకింగ్ ట్రాక్స్ సమగ్ర నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రజలు నడిచేందుకు ఏర్పాటుచేసిన ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు లేకుండా చూడాలని తెలిపారు. కాంట్రాక్టర్లకు షెడ్యూల్ ప్రకారం పారదర్శకంగా చెల్లింపులు జరగాలని అన్నారు. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల నుండి హెల్ప్ లైన్ నంబర్లకు వచ్చే సమస్యలను వెను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి విభాగంలో ఫైళ్ల కదలికలో వేగం పెంచాలని, అధికారులు జవాబుదారి తనంతో విధులు నిర్వహించాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, కాల పరిమితి ముగిసిన పలు నిర్వహణ పనులకు టెండర్ల ప్రక్రియ మొదలు పెట్టాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం మున్సిపల్ కార్యకలాపాలు కొనసాగించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్సులు పొందని వారు సుమారు 9500 మంది ఉన్నట్లుగా సమాచారం ఉందని, వీరంతా ట్రేడ్ లైసెన్స్ పొందే విధంగా చూడాలని అన్నారు. నగరంలో ఎక్కడా అనధికార హోర్డింగ్ ఉండకూడదని అన్నారు. భవనాల నిర్మాణ సమయంలో మెటీరియల్ రోడ్లపైన వేయకుండా చూడాలని తెలిపారు. అనుమతి లేకుండా రోడ్లను కటింగ్ చేస్తే జరిమానా విధించాలని అన్నారు. నివాసయోగ్యమైన భవనాలకు అనుమతి పొంది వాణిజ్య పరమైన అవసరాలకు ఉపయోగిస్తే వాటిని కమర్షియల్‌గా మార్చాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు వేణుమాధవ్, ఖాదర్ మోహినుద్దీన్, అసిస్టెంట్ కమిషనర్ సువార్త, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు యాదగిరి, సంజీవ్ పాల్గొన్నారు.

NINADAM CINEMA



# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న మంచు విష్ణు

ప్రముఖ సినీ నటుడు, నిర్మాత మంచు విష్ణు 12 జ్యోతిర్లింగాల దర్శన యాత్రను పూర్తి చేశారు. ఈ యాత్రలో భాగంగా 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం మల్లికార్జున స్వామిని బుధవారం దర్శించుకున్నారు. ఈ విషయాన్ని మంచు విష్ణు తన సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కన్నప్ప. మంచు ఫ్యామిలీ ప్రెస్టీజియస్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు నటుడు మంచు విష్ణు. భక్తిరస చిత్రంగా రాబోతున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. మంచు విష్ణు గత కొంతకాలంగా దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న జ్యోతిర్లింగాలను సందర్శిస్తూ వస్తున్నారు. ఈ యాత్రలో భాగంగా ఆయన కేదార్‌నాథ్, రామేశ్వరం, సోమనాథ్ వంటి పుణ్యక్షేత్రాలను సందర్శించారు. ఇక 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకోవడంతో ఆయన 12 జ్యోతిర్లింగాల యాత్ర పూర్తయింది. తాజాగా ఈ విషయాన్ని మంచు విష్ణు వెల్లడించారు. శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయంలో దర్శనం పూర్తవడంతో, పన్నెండు జ్యోతిర్లింగాలను దర్శించుకోవాలన్న తన కోరిక నెరవేరిందని విష్ణు ఆనందం వ్యక్తం చేశారు. "నా మనసు నిండిపోయింది. నా ఆత్మ ఆశీర్వదించబడినట్లు అనిపిస్తుంది. జీవితం ప్రస్తుతం సానుకూలత, కృతజ్ఞత మరియు శాంతితో నిండి ఉంది" అని ఆయన ట్వీట్ చేశారు. జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న 'కన్నప్ప' చిత్రం తన హృదయానికి చాలా దగ్గరైనదని, ఈ సినిమా కథ తాను ప్రస్తుతం అనుభవిస్తున్న స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. హర్ హర్ మహాదేవ్! అంటూ ఆయన తన ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు.

# ఆ స్టార్ హీరోయిన్ బాత్రూమ్‌లో నా ఫొటో ఉండేది : సల్మాన్‌ఖాన్

బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. రీసెంట్ డేస్ లో సల్మాన్ ఖాన్ నటించిన సినిమాలు వందకోట్ల మార్క్ ను దాటేశాయి. కాగా హిట్స్, ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేసి మెప్పిస్తున్నారు. ఇటీవలే మురగదాస్ తో కలిసి సికిందర్ అనే సినిమా చేశాడు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఊహించని విధంగా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్ గా నటించింది. అలాగే కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో నటించింది. ఇప్పుడు సల్మాన్ తన సినిమా పనుల్లో బిజీగా ఉన్నాడు. 50 వయసు దాటినా కూడా సల్మాన్ ఖాన్ పెళ్లి చేసుకోకుండా బ్యాచిలర్ గా ఉన్నాడు. అంతే కాదు ఈమధ్య సల్మాన్ ఖాన్ ను చంపేస్తామని ఓ గ్యాంగ్ బెదిరిస్తున్న విషయం తెలిసిందే.. ఇదిలా ఉంటే తాజాగా సల్మాన్ ఖాన్ కపిల్ శర్మ షోకు గెస్ట్ గా హాజరయ్యాడు. ఈ షోలో ఆయన ఆసక్తికర కామెంట్స్ చేశాడు. ఈ షోలో సల్మాన్ ఖాన్ ఫొటోలను ఫ్లక్సీల్లో, రోడ్డుపక్కన, సెలూన్ షాప్స్ లో ఎలా వాడుకుంటారో ఫోటోలు వేసి చూపించా రు. ఈ ఫోటోలకు స్లామం పడిపడి నవ్వుకున్నాడు. అలాగే ఆయన మాట్లాడుతూ హీరోయిన్ కరీనా కపూర్ బాత్రూమ్‌లో కూడా నా పోస్టర్ ఉందని విన్నాను. నేను ఒకసారి వల్ల ఇంటికి కూడా వెళ్లి చూశా.. అప్పుడు ఆమె వయసు 8 ఏళ్ళు ఉంటాయి. ఆతర్వాత ఆమెకు 15 ఏళ్ళు వచ్చాకా నా పోస్టర్ తీసేసి రాహుల్ రాయ్ పోస్టర్ పెట్టుకుంది అని చెప్పుకొచ్చాడు.



# పాండ్యతో డేటింగ్‌పై స్పందించిన నటి ఇషా





టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యతో బాలీవుడ్ నటి ఇషా గుప్తా డేటింగ్‌లో ఉన్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ వార్తలపై ఎట్టకేలకు స్పందించింది నటి ఇషా గుప్తా. తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఇషా గుప్తా మాట్లాడుతూ.. అవును, మేమిద్దరం కొంతకాలం మాట్లాడుకున్నాం. కానీ మేము డేటింగ్ చేశామని నేను అనుకోవడం లేదు. కొన్ని నెలల పాటు మా మధ్య సంభాషణలు జరిగాయి. బహుశా ఇది జరగవచ్చేమో, లేదా జరగకపోవచ్చేమో అన్న దశలో ఉండేవాళ్లం. మేం డేటింగ్ దశకు చేరుకోకముందే అది ముగిసిపోయింది. కాబట్టి దాన్ని డేటింగ్ అని చెప్పలేం అని వివరించారు. తమ మధ్య ఎలాంటి గొడవలు లేవని, మనస్పర్థలు కూడా రాలేదని.. అయితే మేము కలవడం అనేది రాసిపెట్టిలేదని తెలిపారు. మేమిద్దరూ చాలా భిన్నమైన వ్యక్తులమని, అందుకే విషయాలు ముందుకు సాగలేదని ఇషా చెప్పుకోచ్చారు.



# భారీ సినిమా నుంచి శ్రీలీల అవుట్

ప్రస్తుతం టాలీవుడ్‌లో క్రేజీ బ్యూటీగా దూసుకుపోతుంది అందాల భామ శ్రీలీల. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసి మెప్పిస్తుంది. పెళ్లి సందడి సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కు పరిచయమైంది శ్రీలీల. తొలి సినిమానే దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో చేసింది ఈ చిన్నది. ఆతర్వాత మాస్ మహారాజ రవితేజ హీరోగా నటించిన ధమాకా సినిమాలో హీరోయిన్ గా చేసింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. కానీ ఆ తర్వాత శ్రీలీల చేసిన సినిమాలేవీ బాక్సాఫిస్ దగ్గర విజయాన్ని సాధించలేకపోయాయి. స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ లు అందుకున్నప్పటికీ ఈ అమ్మడి అనుకున్నంత సక్సెస్ మాత్రం రాలేదు. భగవంత్ కేసరి సినిమా హిట్ అయినప్పటికీ ఆ హిట్ బాలయ్య ఖాతాలోకి వెళ్ళిపోయింది. మహేష్ బాబు గుంటూరు కారం సినిమాలో నటించినా కూడా ఆ సినిమా కూడా నిరాశపరిచింది. చివరగా నితిన్ తో రాబిన్ హుడ్ సినిమా చేసింది. కానీ ఈ సినిమా కూడా నిరాశపరిచింది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో నటిస్తుంది ఈ అమ్మడు. అలాగే అక్కినేని అఖిల్ హీరోగా నటిస్తున్న లెనిన్ అనే సినిమాలోనూ హీరోయిన్ గా నటిస్తుంది. మొన్నామధ్య ఈ సినిమా నుంచి పోస్టర్ ను కూడా విడుదల చేశారు. అయితే ఇప్పుడు అఖిల్ సినిమా నుంచి శ్రీలీల తప్పుకుందని తెలుస్తుంది.

# సుమంత్ సినిమాను మెచ్చుకున్న మహేశ్

మహేష్ బాబు ఎంత పెద్ద స్టార్ హీరోనో అంతే మంచి మనిషి.. సాయంలోనే కాదు తన సినిమాలతో పాటు పక్కవారి సినిమాలను కూడా ఎంతో సపోర్ట్ చేస్తూ ఉంటారు. చిన్న సినిమా పెద్ద సినిమా అని తేడా లేకుండా తన సపోర్ట్ అందిస్తూ ఉంటారు. ఇప్పటికే మహేష్ బాబు ఎన్నో సినిమాల టైటిల్స్, టీజర్లు, సాంగ్స్ ను రిలీజ్ చేశారు. అలాగే తాను చూసిన సినిమా ఏదైనా మంచిగా అనిపిస్తే వెంటనే సోషల్ మీడియా వేదికగా ఆ సినిమా టీమ్ కు అభినందనలు తెలుపుతారు మహేష్. ఈ క్రమంలోనే ఇప్పుడు ఆయన ఓ ఎమోషనల్ డ్రామా పై ప్రశంసలు కురిపించారు. ఇటీవలే కుబేర సినిమా పై ప్రశంసలు కురిపించిన మహేష్ తాజాగా మరో సినిమాను అభినందిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ సినిమా ఏ దంటే.. ఇటీవల విడుదలై మంచి రెస్పాన్స్ సొంతం చేసుకున్న సినిమాల్లో అనగనగ సినిమా ఒకటి. సుమంత్, కాజల్ చౌదరి జంటగా నటించిన ఈ సినిమా ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కింది. ఈ సినిమాలో సుమంత్ తన నటనతో ఆకట్టుకున్నాడు. ఈ సినిమా డైరెక్ట్ గా ఓటీటీలో విడుదలైంది. తండ్రి కొడుకు మధ్య ఉండే ఎమోషనల్ బాండ్ ను చక్కగా చూపించారు. ఈ సినిమా చూసిన ప్రేక్షకులు తమ అభిప్రాయాన్ని ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా తెలిపారు. తాజాగా మహేష్ బాబు కూడా ఈ సినిమా పై ప్రశంసలు కురిపించాడు.



# టాలీవుడ్‌లో కనిపించని బేబమ్మ

ఉప్పెన సినిమాతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే ఇండస్ట్రీలో సంచలనం సృష్టించింది ఈ వయ్యారి. బ్యాక్ టూ బ్యాక్ హిట్ సినిమాలతో ఆకట్టుకుంది. ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలతో హ్యాట్రిక్ హిట్స్ ఖాతాలో వేసుకుంది ఈ వయ్యారి. తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సంపాదించుకుంది. అయితే వరుసగా మూడు హిట్స్ ఖాతాలో వేసుకున్న ఈ వయ్యారి.. ఆ తర్వాత ఆమె కెరీర్ ఊహించని విధంగా మారిపోయింది. వరుసగా హ్యాట్రిక్స్ హిట్స్ అందుకున్న మాచర్ల నియోజకవర్గం, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, మనమే వంటి సినిమాలు వరుస ప్లాపులు పడ్డాయి. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గిపోయాయి. ప్రస్తుతం జస్ట్ ఫర్ ఛేంజ్ చిత్రంతో మలయాళంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాతో అక్కడ బేబమ్మకు మంచి క్రేజ్ వచ్చేసింది. ఇక ఇప్పుడు తమిళంలోనూ అవకాశాలు అందుకుంటుంది. కార్తీ సరసన వా వాతియార్ సినిమాలో నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ విడుదల కావాల్సి ఉండగా అనుహ్యంగా వాయిదా పడింది. అలాగే తమిళంలో లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ చిత్రంలో నటిస్తుంది. ఈ మూవీ సెప్టెంబర్ 18న అడియన్స్ ముందుకు రానుంది. వీటితోపాటు జీని అనే తమిళంలో చిత్రంలో నటిస్తుంది. ఇవే కాకుండా బేబమ్మకు తమిళంతోపాటు మలయాళంలో నూ మరిన్ని ఆఫర్స్ వస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా మరో క్రేజ్ ఛాన్స్ కొట్టేసింది. పృథ్వీరాజ్ సుకుమార్ రూపొందిస్తున్న ఖలీఫా చిత్రంలో ఈ అమ్మడు కనిపించే ఛాన్స్ ఉన్నట్లు టాక్. 2022లోనే ఈ మూవీ ప్రకటన వచ్చినప్పటికీ .. పృథ్వీరాజ్ వరుస సినిమాలతో బిజీగా ఉండడంతో సినిమా ఆలస్యమయ్యింది. ఇక ఇప్పుడు జూలై నుంచి ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ కానున్నట్లు తెలుస్తోంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741